ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
మంగళవారం 08, సెప్టెంబర్ 2026 16 పేజీలు





# సైబర్ క్రైమ్ కేసుల్లో.. కొత్త కోణం

16వ పేజీలో...

## బాధితులే.. నిందితులా?

సైబర్ క్రైమ్ కేసుల్లో అసలు సూత్రధారులు ఎవరు?
అంతిమంగా లబ్ది దారులు ఎవరు..?
చైనా, కంబోడియా బెట్టింగ్ గ్యాంబ్లింగ్ తో కీలక సంబంధాలు ఉన్నాయా.?
కేసులో సంచలన ప్రశ్నలు!
రూ.280 కోట్లకు పైగా లావాదేవీలు జరిగిన ఖాతా,మరో ఖాతాలో రూ.90 కోట్లకు పైగా ట్రాన్సాక్షన్స్
అయినా ఆ ఖాతాల వెనక ఉన్న అసలు వ్యక్తులపై దర్యాప్తు ఎందుకు సాగడం లేదు.?

ఖమ్మం క్రైమ్, ప్రభాత వార్త : దేశంలోనే సంచలనం సృష్టించే స్థాయిలో భారీగా జరిగినట్లు చెబుతున్న ఒక సైబర్ క్రైమ్ కేసు ఇప్పుడు అనేక అనుమానాలకు, ప్రశ్నలకు కేంద్రంగా మారింది. కేసులో అరెస్టయిన కొంతమంది వ్యక్తులు తాము అసలు నేరస్థులు కాదని, మోసపోయి తమ బ్యాంక్ ఖాతాలు వినియోగించుకున్న బాధితులమని ఆరోపిస్తున్న నేపథ్యంలో.. అసలు సూత్రధారులు ఎవరు? అనే ప్రశ్న తీవ్రంగా వినిపిస్తోంది. ఈ కేసులో అత్యంత కీలకమైన అంశంగా చెబుతు న్నది భారీ స్థాయిలో జరిగిన బ్యాంకింగ్ లావాదేవీలు. ఒక వ్యక్తికి సంబంధించిన ఖాతాలో రూ.280 కోట్లకు పైగా, అతని తండ్రికి సంబంధించిన ఖాతాలో రూ.90 కోట్లకు పైగా లావాదేవీలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నా యి. ఈ లావాదేవీలు నిజంగా కేసు దర్యాప్తులో భాగమై తే, వాటి మూలం ఏమిటి? ఎక్కడి నుంచి డబ్బు వచ్చిం ది? ఎక్కడికి వెళ్లింది? ఎవరి ఆదేశాలతో ఖాతాలు వినియోగించబడ్డాయి? ఆ డబ్బు వెనుక ఉన్న అసలు లబ్ధిదారులు ఎవరు? అనే దర్యాప్తులో అత్యంత కీలకమైన ప్రశ్నలు. కానీ ఆరోపణల ప్రకారం, ఈ కీలకమైన ఖాతాలు, లావాదేవీల పూర్తి వివరాలు మీడి యాకు వెల్లడించబడలేదని, కేసు దర్యాప్తులో కూడా వాటి పాత్రపై తగిన స్థాయిలో చర్యలు కనిపించలేదని కొందరు ప్రశ్నిస్తున్నారు.



11వ పేజీలో...

# ఉద్యోగాల పేరుతో.. రూ.8 కోట్ల మోసం!

54 మంది నిరుద్యోగులకు టోకరా
బీటీపీఎస్, ఐటీసీలో ఉద్యోగాలంటూ వసూళ్ళు
బెట్టింగ్‌లో సొమ్మంతా హాంఫట్
రెవెన్యూ ఉద్యోగి అరెస్ట్..
రిమాండ్‌కు తరలింపు
భద్రాచలం పోలీసుల విచారణలో సంచలన విషయాలు

భద్రాచలం, సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త) ఉద్యోగాలిప్పిస్తానంటూ నిరుద్యోగులను నమ్మించి కోట్లాది రూపాయలు వసూలు చేసి మోసానికి పాల్పడిన వ్యక్తిని భద్రాచలం టౌన్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల వివరాల ప్రకారం.. మణుగూరు మం డలం సమితిసింగారం గ్రామానికి చెందిన కోర్ల కళ్యాణ్ రెవెన్యూ శాఖలో సీనియర్ అసిస్టెం ట్‌గా పనిచేస్తున్నాడు. గత కొంతకాలంగా భద్రా చలం, మణుగూరు, పాల్వంచ, ఇల్లందు, చర్ల, దుమ్ము గూడెం, వాజేడు, బూర్గంపాడు తదితర ప్రాంతా ల్లోని

## రైతుల కోరిక మేరకు సాగర్ ఆయకట్టుకు గోదావరి జలాలు విడుదల

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

పంటలు ఎండిపోకుండా రైతులను ఆదుకునేందుకు తక్షణ చర్యలు
ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో చర్చించి నీరు విడుదలయ్యేలా కృషి చేసిన మంత్రి తుమ్మల

2లో...



సీఎస్‌లో...

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయానికి ముందడుగు

ప్రతిపాదిత స్థలాలను పరిశీలించిన ఏఏఐ మల్టీ డిసిప్లినరీ సాంకేతిక బృందం
రన్‌వే, విమానాల అప్రోచ్ ఫన్నెల్, నైట్ ల్యాండింగ్‌పై సాంకేతిక అధ్యయనం
రైల్వే లైన్ వల్ల కలిగే సాంకేతిక అంశాలపై ప్రత్యేక పరిశీలన
సాంకేతిక సాధ్యాసాధ్యాల నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు

కొత్తగూడెం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :

# ర్యాలీలతో వేడెక్కిన ఉమ్మడి ఖమ్మం.. రాజకీయం




అరెస్టులకు బీఆర్ఎస్ నిరసన
స్పీకర్‌పై వ్యాఖ్యలకు కాంగ్రెస్ ఆందోళన
తాత మధు వ్యాఖ్యలపై రాజకీయ దుమారం
తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నానని వెల్లడించిన తాత మధు

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల అరెస్టులను నిరసిస్తూ ఆ పార్టీ ఆధ్వర్యం లో జిల్లాలోని పలు ప్రాంతాల్లో ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు నిర్వహించగా.. మరోవైపు శాసనసభ స్పీకర్‌పై బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షుడు, శాసనమండలి సభ్యుడుతాతా మధుసూదన్ చేసిన వ్యాఖ్యలను నిరసి స్తూ కాంగ్రెస్ శ్రేణులు ఖమ్మంలో ర్యాలీ చేపట్టాయి. వరుసగా చోటుచేసుకున్న ఈ పరిణామాలతో జిల్లాలో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య రాజకీయ పోరు మరోసారి బహిర్గతమైంది.

### అరెస్టులపై బీఆర్ఎస్ ఆగ్రహం

తమ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లను అరెస్టు చేయడాన్ని బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే హక్కు ప్రతి రాజకీయ పార్టీకి ఉందని, అరెస్టులతో గొంతు నొక్కే ప్రయత్నం చేయడం సరికాదని ఆ పార్టీ నేతలు పేర్కొన్నారు. అరెస్టులకు నిరసనగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పలు చోట్ల ర్యాలీలు నిర్వహించి ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఖమ్మం నియోజకవర్గంలో జరిగిన నిరసన ర్యాలీలో బి ఆర్ఎస్ మాజీ ఖమ్మం నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు ,గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కమ్మర్, మాజీ కార్పొరేటర్ కర్నాటి కృష్ణ ,సూడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, బి రెడ్డి నాగచంద్రారెడ్డిలు ప్రసంగించారు.

2వ పేజీలో...

# ర్యాలీలతో వేడెక్కిన ఉమ్మడి ఖమ్మం రాజకీయం

### మొదటి పేజీ తరువాయి..





ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి 420 హామీలు,ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చారని దుయ్యబట్టారు .ప్రతిపక్ష శాసనసభ్యులు ప్రజల తరఫున ప్రశ్నలు అడిగితే సమాధానం చెప్పాల్సి న బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు .ప్రజలను మోసగించిన ప్రభుత్వంపై పోరాడాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి, మాజీ కార్పొరేటర్ షేక్ మక్బూల్, నాగండ్లకోటి, కూరాకుల వల్లరాజు ,పల్లా రోస్లిన, జ్యోతి రెడ్డి, కనకం భద్రయ్య తదితరులు పాల్గొన్నారు. వైరా పట్టణంలో జరిగిన నిరసన ర్యాలీలో మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి పాల్గొన్నారు. ముదిగొండలో ఖమ్మం కోదాడ ప్రధాన రహదారిపై టిఆర్ఎస్ కార్యకర్తలు రాస్తారోకో నిర్వహించారు ఈ కార్యక్రమంలో పార్టీ మాజీ మండల అధ్యక్షులు నాయకులు వాచపల్లి లక్ష్మారెడ్డి గడ్డం వెంకటగౌడ్ సీనియర్ నాయకులు బంక మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లిలో మాజీ ఎమ్మెల్యే చంద్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో నల్ల కండువాలు నల్లజెండాలతో జీవి మాల్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు వారి ర్యాలీ నిర్వహించారు పెద్ద సంఖ్యలో మహిళలు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు ఈ సందర్భంగా వెంకట వీరయ్య మాట్లాడారు. మరోవైపు ఖమ్మం తెలంగాణ భవన్లో టిఆర్ఎస్ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వ తీరును ఎండగట్టారు ప్రభుత్వం తన పేరు తీరును మార్చుకోకపోతే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు ఈ విలేకరుల సమావేశంలో ఆ పార్టీ సీనియర్ నాయకుడు బొమ్మ రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై ప్రశ్నించే ప్రతిపక్ష నాయకులపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని, అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.....

### తాతా మధు వ్యాఖ్యలపై కాంగ్రెస్ నిరసన

మరోవైపు శాసనసభ స్పీకర్‌పై తాతా మధుసూదన్ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఖమ్మంలో ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ ఖమ్మం నగర అధ్యక్షుడు నాగన్న దీపక్ చౌదరి ఆధ్వర్యంలో ఈ నిరసన ర్యాలీని చేపట్టారు ఈ సందర్భంగా దీపక్ చౌదరి మాట్లాడారు. మరోవైపు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ తాత మధు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. దళిత స్పీకర్ పట్ల తాత మధు వ్యవహరించిన తీరు సభ్య సమాజం తలదించుకునేలా ఉందని దియబట్టారు దళితుడిని సీఎం చేస్తానని చెప్పి అవమానించిన ఆ పార్టీ అధినేత కేసిఆర్ బాటలోనే ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ నడుచుకుంటున్నాడని ధ్వజమెత్తారు. తాత మస్తు దానిపై స్పీకర్ వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మరోవైపు సుడా చైర్మన్ పువ్వాల దుర్గాప్రసాద్ తాత మధు వివరించిన తీరును తీవ్రంగా వ్యతిరేకించారు. ఆయన వ్యాఖ్యలను ఖండిస్తున్నా మన్నారు. రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తి పట్ల అనుసరించి తీరు ఇదేనా అని ప్రశ్నించారుస్పీకర్ పదవికి రాజ్యాంగబద్ధమైన గౌరవం ఉందని, ఆ పదవిలో ఉన్న వ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. తాతా మధుసూదన్ తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ రాజ్యాంగబద్ధ పదవుల గౌరవాన్ని కాపాడాల్సి న బాధ్యత అన్ని పార్టీలపైనా ఉందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. వ్యక్తిగత విమర్శలకు బదులుగా ప్రజా సమస్యలపై రాజకీయ పార్టీలు దృష్టి సారించాలని సూచించారు.

### పోటాపోటీ ఆందోళనలతో ఉత్కంఠ

ఒకవైపు అరెస్టులకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ ఆందోళనలు, మరోవైపు స్పీకర్‌పై వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ ర్యాలీ నిర్వహించడంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రాజకీయ చర్చకు తెరలేచింది. రెండు ప్రధాన పార్టీలూ తమ కార్యక్ర మాలను రాజకీయంగా బలప్ర దర్శనగా మలిచే ప్రయత్నం చేశాయి. అరెస్టుల వ్యవహారం, స్పీకర్‌పై వ్యాఖ్యల వివాదం నేపథ్యంలో అధికార–ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం మరింత ముదిరే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే ప్రజా సమస్యలను పక్కనపెట్టి పరస్పర ఆరోపణలు, నిరసనలకే పరిమితం కాకుండా రాజకీయ పార్టీలు సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

### అనని మాటలను నాకు ఆపాదిస్తున్నారు వ్యాఖ్యలను స్పీకర్‌ను ఉద్దేశించినవిగా భావిస్తే వెనక్కి తీసుకుంటా: తాతా మధు

తాను అనని మాటలను తనకు ఆపాదిస్తున్నారని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ఒక ప్రకటనలో అన్నారు. తమ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై పోలీసులు దాడి చేశారని ఆరోపించారు. తనపై పోలీసులు పిడిగుద్దులు గుద్దారని, ఆ పరిస్థితుల్లోనూ తాను ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదన్నారు. అసహనంతో తాను అనని మాటలను స్పీకర్‌కు ఆపాదించారని పేర్కొన్నారు. తాను మాట్లాడిన వ్యాఖ్యలు స్పీకర్‌ను ఉద్దేశించినవిగా భావిస్తే వాటిని వెనక్కి తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు. ప్రజలచే ఎన్నికైన ఎమ్మెల్యేలపై, మహిళా శాసనసభ్యులపై జరిగిన దాడికి హోంశాఖ మంత్రి రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మిగిలిన అంశాలను శాసనమండలిలో మాట్లాడతానని తెలిపారు.

# రైతుల కోరిక మేరకు సాగర్ ఆయకట్టుకు గోదావరి జలాలు విడుదల

ఖమ్మం బ్యూరో,ప్రభాతవార్త

సాగర్ ఆయకట్టు పరిధిలో సాగు చేస్తున్న రైతుల పంటలకు నీటి కొరత ఏర్పడకుండా, పంటలు ఎండిపోయి రైతులు నష్టపోకుండా ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు తీసుకుంటోందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రైతుల విజ్ఞప్తి మేరకు వైరా, లంకసాగర్ రిజర్వాయర్ల పరిధిలోని సాగర్ ఆయకట్టు కింద సాగవుతున్న పంటలకు నీటిని అందించేందుకు గోదావరి జలాలను విడుదల చేయించినట్లు మంత్రి వెల్లడించారు.

### రైతుల సమస్యను గుర్తించిన మంత్రి...

నిన్న తల్లాడ మండలంలో మంత్రి తుమ్మల పర్యటించిన సందర్భంగా సాగర్ ఆయకట్టు పరిధిలోని పలువురు రైతులు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. సాగు చేసిన పంటలకు ప్రస్తుతం నీరు అత్యవసరంగా ఉందని, సకాలంలో నీరు అందకపోతే పంటలు ఎండిపోయే పరిస్థితి ఉందని రైతులు మంత్రికి వివరించారు. పంటలు చేతికొచ్చే సమయంలో నీటి కొరత ఏర్పడితే తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సమస్యను ప్రత్యక్షంగా తెలుసుకున్న మంత్రి, పరిస్థితిని తీవ్రతను గుర్తించి వెంటనే స్పందించారు.

### నిన్ననే కలెక్టర్, ఇరిగేషన్ అధికారులతో మంత్రి చర్చలు...

రైతులు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యపై మంత్రి తుమ్మల నిన్ననే జిల్లా కలెక్టర్‌తో పాటు ఇరిగేషన్ శాఖ అధికారులతో మాట్లాడారు. సాగర్ ఆయకట్టు పరిధిలో పంటల పరిస్థితిని పరిశీలించి, నీటి అవసరాలను అంచనా వేయాలని అధికారులను ఆదేశించారు. పంటలు ఎండిపోయి రైతులు నష్టపోకుండా అవసరమైన నీటిని అందించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని, సంబంధిత అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని మంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

### ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో అసెంబ్లీలో బేటీ...

రైతుల సమస్యను అంతటితో వదిలిపెట్టకుండా, నేడు అసెంబ్లీలో ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేకంగా బేటీ అయ్యి చర్చించారు. ఈ సందర్భంగా సాగర్ ఆయకట్టు పరిధిలో నెలకొన్న పరిస్థితులను ఇరిగేషన్ మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. వైరా, లంకసాగర్ రిజర్వాయర్ల పరిధిలో సాగర్ ఆయకట్టు కింద సాగవుతున్న పంటలకు నీరు అందించాల్సి న అత్యవసర పరిస్థితిని వివరించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని గోదావరి జలాలను ఆయకట్టుకు తక్షణమే నీటిని విడుదల చేయాలని కోరారు.

### మోటార్లు ఆన్ చేసి గోదావరి జలాల విడుదల...

మంత్రి తుమ్మల విజ్ఞప్తికి స్పందించిన ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. దీంతో సాగర్ ఆయకట్టు పరిధిలోని పంటలకు నీటిని అందించేందుకు ఈ రోజు మోటార్లను ఆన్ చేసి గోదావరి జలాలను విడుదల చేశారు. దీంతో సాగర్ ఆయకట్టు పరిధిలో నీటి కోసం ఎదురుచూస్తున్న రైతులకు ఉపశమనం లభించింది. పంటలు ఎండిపోకుండా, సాగు చేసిన పంటలకు అవసరమైన నీరు అందేలా చర్యలు కొనసాగుతున్నాయి. రైతుల పంటలను కాపాడటమే ప్రభుత్వ లక్ష్యం...రైతుల పంటలను కాపాడటం, సాగుకు అవసరమైన నీటిని అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సాగర్ ఆయకట్టు పరిధిలో పంటలకు నీటి కొరత ఏర్పడకుండా ఇరిగేషన్ అధికారులు నిరంతరం పరిస్థితిని పర్యవేక్షి ంచాలని మంత్రి సూచించారు. నీటి సరఫరాలో ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలని ఆదేశించారు.

### నీటిని పొదుపుగా, జాగ్రత్తగా వినియోగించాలి...

ప్రస్తుతం ఉన్న ఎల్.ని.నో. పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అందుబాటులో ఉన్న నీటిని రైతులు పొదుపుగా, జాగ్రత్తగా వినియోగించుకోవాలని రైతులకు మంత్రి తుమ్మల సూచించారు. కాలువల ద్వారా వచ్చే నీటిని వృథా చేయకుండా అవసరమైన మేరకు మాత్రమే వినియోగించుకోవాలని, నీరు ప్రతి ఎకరాకు అందేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో నీటిని వృథా చేయకుండా సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఎక్కువ విస్తీర్ణంలో పంటలను కాపాడుకునే అవకాశం ఉంటుందని మంత్రి తెలిపారు.

### రైతులు ఆందోళన చెందాల్సి న అవసరం లేదు...

సాగర్ ఆయకట్టు పరిధిలోని రైతులు ఆందోళన చెందాల్సి న అవసరం లేదని మంత్రి తుమ్మల భరోసా ఇచ్చారు. పంటలు ఎండిపోకుండా అవసరమైన మేరకు నీటి సరఫరా జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రైతుల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని తక్షణమే స్పందించి గోదావరి జలాలను సాగర్ ఆయకట్టుకు విడుదల చేయించడం ద్వారా పంటలను కాపాడేందుకు చర్యలు తీసుకున్నామని మంత్రి పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాల విషయంలో ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడదని స్పష్టం చేశారు.

### ప్రభుత్వ స్పందనపై రైతుల హర్షం...

పంటలు ఎండిపోయే పరిస్థితిని గుర్తించి, రైతుల విజ్ఞప్తి మేరకు వెంటనే స్పందించి గోదావరి జలాలను సాగర్ ఆయకట్టుకు విడుదల చేయించడంపై ఆయకట్టు పరిధిలోని రైతులు హర్షం వ్యక్తం చేశారు. నీటి కొరత సమయంలో ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టడం పట్ల రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

# సోషల్ మీడియాలో తల్వార్‌తో విన్యాసాలు

**కేసులు నమోదు**

**పుట్టినరోజు వేడుకల పేరుతో ఆయుధాల ప్రదర్శన చేస్తే కఠిన చర్యలు**

**ఖమ్మం టూ టౌన్ ఎస్సై రమేష్**

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త



పుట్టినరోజు వేడుకల సందర్భంగా తల్వార్‌లు, కత్తులు వంటి ఆయుధాలతో విన్యాసాలు చేస్తూ వాటిని వీడియోలుగా చిత్రీకరించి సోషల్ మీడియా వేదికల్లో పోస్టు చేస్తున్న ఘటన పై ముగ్గురిపై ఇన్స్పెక్టర్ బాలకృష్ణ ఆదేశాల మేరకు ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదు చేసినట్లు ఎస్సై రమేష్ తెలిపారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఇటువంటి వీడియోలను పోలీసు సోషల్ మీడియా బృందం పరిశీలించి, ఘటనకు సంబంధించిన నగరానికి చెందిన షేక్ ఖాదర్, సయ్యద్ సమీర్, ఖమ్మం రూరల్ మండలం కు చెందిన షేక్ సమీర్ అనే ముగ్గురు వ్యక్తులను గుర్తించి చట్టప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో ఆయుధాల ప్రదర్శన చేయడం, ప్రమాదకరంగా విన్యాసాలు చేయడం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించడం ఏమాత్రం సహించబోమని ఎస్సై హెచ్చరించారు. పుట్టినరోజు వేడుకలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని, ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా రోడ్లపై వేడుకలు నిర్వహించడం, ఆయుధాలతో విన్యాసాలు చేయడం, వాటిని వీడియోలుగా చిత్రీకరించి సోషల్ మీడియాలో ప్రచారం చేయడం వంటి చర్యలకు పాల్పడవద్దని సూచించారు. సోషల్ మీడియాలో వైరల్ అయిన వీడియోల ఆధారంగా కూడా పోలీసుల దృష్టికి వచ్చిన ఘటనలపై విచారణ చేపట్టి, నిబంధనల ప్రకారం బాధ్యులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# అసెంబ్లీ ఎదుట పోలీసులు ప్రవర్తించిన తీరు వెనుక సీఎం రేవంత్ రెడ్డి

**మహిళా ఎమ్మెల్యేలను అవమానపరిచినందుకు క్షమాపణ చెప్పాలి**

**శాసన సభను దుశ్శాసన సభగా మార్చారు**

**మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్**

కామేపల్లి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:

అసెంబ్లీ ఎదుట పోలీసులు ప్రవర్తించిన తీరు వెనుక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని ఇల్లందు



మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ,బిఆర్ఎస్ మండల నాయకులు అంతోటి అచ్చయ్య, మల్లెంపాటి శ్రీనివాసరావు, సామ మోహన్ రెడ్డి,



మూడు కృష్ణ ప్రసాద్ నాయక్, కాట్రాల రాంబాబు సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ, అజ్మీర రాజు నాయక్,చిప్పలపల్లి శ్రీని వాసరావు,ఆదూరి ప్రసాద్, బి.మంగు నాయక్ అన్నారు.అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై పోలీసులు జరిపిన దాడికి నిరసనగా మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయకులతో కలిసి సోమవారం కామేపల్లిలో నల్ల బ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన చేశారు.ఈ సందర్భంగా హరిప్రియ నాయక్ మాట్లాడుతూ మహిళా ప్రజాప్రతినిధుల పట్ల అనాగరికంగా వ్యవహరించినందుకు సీఎం రేవంత్ రెడ్డి మహిళా సమాజానికి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.శాసన సభను కాంగ్రెస్ సభ్యులు దుశ్శాసన సభగా మార్చారని ఆరోపించారు. ఈ నిరసన ప్రదర్శనలో బిఆర్ఎస్ నాయకులు ఎలమద్ది అప్పారావు, కన్నమాల రాంబాబు, అజ్మీర బన్సీలాల్, కొనకంచి శంకర్ రావు, చిప్పలపల్లి పుల్లయ్య, మంచాల వెంకన్న, గడ్డం వెంకటేశ్వర్లు, జరుపల రాజేష్, జరపల రామోజీ , అజ్మీర కుమార్, పుచ్చకాయల బాబు,ఉదయ్,



బత్తుల వెంకటస్వామి, జల్లి రాములు, ముత్యం రామకృష్ణ, ముప్పాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## మణుగూరులో బీఆర్ఎస్ పార్టీ నాయకుల నిరసన



మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 07:

బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పిలుపు మేరకు మణుగూరు మండల పరిషత్‌లో జరుగుతున్న ప్రజా పాలన కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు సోమవారం మెమోరాండం సమర్పించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భవిష్యత్‌లో ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

అలాగే, హామీల అమల్లో వైఫల్యాన్ని నిరసిస్తూ నల్ల దుస్తులతో అసెంబ్లీకి బయలుదేరిన కేటీఆర్, హరీష్‌రావుతో పాటు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ మణుగూరు అంబేడ్కర్ సెంటర్‌లో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మాజీ మండలాధ్యక్షుడు కుర్రి నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు కుంట లక్ష్మణ్, మాజీ జడ్పీటీసీ పోశం నరసింహారావు, ముఖ్య నాయకులు పట్టణ రాంబాబు, ముత్యం బాబు, ఎడ్ల శ్రీనివాస్, అడపా అప్పారావు, తడికమళ్ల ప్రభుదాస్, ముద్దంగుల కృష్ణ, ఎస్కే మోలానా, వేర్పుల సురేష్, జావిద్ పాషా, మేకల రవి, సకిని బాబురావు, ఆవుల నరసింహారావు, బుద్ధుల ప్రసాద్, రాంబాబు, కాటబోయిన సుజాత తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ నాయకులు నిరసన




తల్లాడ సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తి కావస్తున్న ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ టిఆర్ఎస్ నాయకులు నిరసన ర్యాలీ చేపట్టి ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని పింఛన్లను 2000 నుండి 4 వేలకు నాలుగు వేల పింఛన్ 6000 కు పెంచాలని నాయకులు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు రెడ్డి మోహన్ రెడ్డి మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు డి వెంకట్ లాల్ దగ్గుల శ్రీనివాసరెడ్డి జి.వి.ఆర్ షేక్ ఈ సూప్ కోదూరు వీర కృష్ణ ఇంజం కృష్ణార్జునరావ్ షేక్ కమల్ తదితరులు పాల్గొన్నారు

## ఆటో డ్రైవర్లు నియమాలు పాటించాలి

మణుగూరు, ప్రభాతవార్త,




ఆటో డ్రైవర్లు క్రమశిక్షణ, విధేయత కలిగి ఉంటూ తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని మణుగూరు సబ్ డివిజన్ డీఎస్పీ రవీంద్రారెడ్డి అన్నారు. సోమవారం ప్రయాణికుల పట్ల సహనంతో వ్యవహరించాల్సిన బాధ్యత ఆటో డ్రైవర్లపై ఉందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపినా, ఘర్షణలకు పాల్పడి శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా, రోడ్డు భద్రతా నిబంధనలు ఉల్లంఘించినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నిబంధనలు దాటితే ఆటోలను సీజ్ చేయడంతో పాటు లైసెన్సులు రద్దు చేసి,కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రయాణికుల భద్రతకే మొదటి ప్రాధాన్యం ఇస్తూ బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ నాగబాబు, ఈ బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, అశ్వాపురం సీఐ ఎల్లయ్య, ఎస్సైలు సురేష్, వి.ఎన్.రావు, రాజేష్ పాల్గొన్నారు.

### ఏన్కూరు ఆర్ అండ్ బి రహదారిలో మరమ్మతు పనులు చేయండి

కామేపల్లి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :

ముచ్చర్ల క్రాస్ రోడ్ నుండి ఏన్కూర్ వెళ్లే ఆర్ అండ్ బి ప్రధాన రహదారి భారీగా దెబ్బతిని ప్రమాద భరితంగా ఉందని సిపిఎం నాయకులు సోమవారం ప్రజావాణిలో అధికారులకుఫిర్యాదు చేశారు. ఐదు సంవత్సరాల నుండి గుంతలు ఏర్పడి అనేక మంది ప్రయాణికులు రోడ్డు ప్రమాదాల బారిన పడి ఆస్పత్రుల పాలయ్యారని తెలిపారు. అనేక మార్లు రాస్తారోకోలు, వంట వార్పు వంటి నిరసన, నిరాహార దీక్షల వంటి కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. అధికారులకు, ప్రజా ప్రతినిధులకు దరఖాస్తులు ఇచ్చినా కనీసం పట్టించుకునే నాధుడే లేదని వాపోయారు.ఇప్పటికైనా రహదారిలో మరమ్మతులు నిర్వహించి ప్రయాణికు ల నిండు ప్రాణాలను కాపాడాలని ఫిర్యాదు చేశారు.

## గంజాయితో పట్టుబడ్డ వ్యక్తి. 380 గ్రామంలో స్వాధీనం.

ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త.

గంజాయి కలిగి ఉన్న వ్యక్తిని ఖమ్మం టూ టౌన్ పోలీస్ లు సోమవారం అదుపులోకి తీసుకున్నారు. ఖమ్మం టూ టౌన్ ఎస్సై రమేష్ నెహ్రు నగర్ సంకల్ప ఆసుపత్రి ఏరియాలో పెట్రోలింగ్ చేస్తుండగా, ఆసుపత్రి ఎదురుగా గల ఖాళీ స్థలంలో గోళ్ళ శరత్ జాహర్ పుర, ఖమ్మం అను వ్యక్తి 380 గ్రాముల గంజాయి తో ఉండి, పోలీసు వాహనాన్ని చూసి పారిపోవడానికి ప్రయత్నించగా అతనిని పట్టుకొని విచారించి,పంచనామా ద్వారా అతని వద్ద నుండి సుమారు 19 వేల రూపాయల విలువైన గంజాయిని, ఒక సెల్ ఫోన్ ను స్వాధీనపరుచుకున్నారు. నిందితుడు పై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు టూ టౌన్ పోలీసులు తెలిపారు.

## కోతులు కుక్కల పై చర్యలు తీసుకోండి

**ప్రజావాణిలో పాఠశాల విద్యార్థులు ఆవేదన**




తల్లాడ సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

తల్లాడ పట్టణంలో కోతులు కుక్కల వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రోడ్ల వెంట తిరిగే పరిస్థితి లేదని తక్షణమే వాటి నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని బాల భారతి విద్యాలయం కు చెందిన విద్యార్థిని విద్యార్థులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు ఇటీవల కాలంలో తరచూ కుక్కలు కోతులు దాడి చేసి గాయపరుస్తున్నాయని ఒకరిద్దరు రోడ్ల పై నడవాలంటే ఇబ్బందులు ఎదురవుతున్నాయని రోడ్లపై యదేచ్చగా సంచరిస్తున్న కుక్కలు కోతులను అడవులకు తరలించాలని దాదాపు 80 మంది విద్యార్థిని విద్యార్థులు సంతకాలు పెట్టి ఎంపీడీవో తాసిల్దార్ కు ప్రజావాణిలో ఆర్జీ పెట్టుకున్నారు దీనిపై వారు చర్యలకు అటవీ శాఖ అధికారులకు దీనిపై ఎలాంటి చర్యలు

## సీసీ రోడ్డు నిర్మాణానికి సర్పంచ్ శంకుస్థాపన

తల్లాడ సెప్టెంబర్ 7 ప్రభాతవార్త



మండల పరిధి లోని వల్లవరం గ్రామంలో స్మశాన వాటిక వద్ద నిర్మించే సీసీ రోడ్డు నిర్మాణానికి సర్పంచ్ కటి కిరణ్ కుమార్ శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోడ్డు నిర్మాణం ద్వారా స్మశాన వాటిక కువెళ్లే రహదారికి సీసీ నిర్మించడం ద్వారా ఇబ్బందులు తొలగనున్నాయని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ యశోద ఎర్రి నరసింహారావు అయినాల రామలింగేశ్వ రావు బెల్లంకొండ అంజయ్య దాసరి వెంకటేశ్వరరావు బలరాం మేడి సీతారాములు మురళి భూక్య అంజయ్య ఎర్రి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు

## బూర్గంపహాడ్ లో భారీ గంజాయి పట్టివేత ఇద్దరు కర్ణాటక వాసులు అరెస్ట్



బూర్గంపహడ్, ప్రభాత వార్త:

బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ ముందు సోమవారం పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల్లో 18.30 కిలోల గంజాయిని పట్టుకున్నారు. ఎస్సై మెడ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం అదనపు ఎస్ఐ నాగభిక్షం ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ద్విచక్ర వాహనంపై అనుమానాస్పదంగా వెళ్తున్న ఇద్దరిని ఆపి తనిఖీ చేయగా గంజాయి బయటపడింది.నిందితులను కర్ణాటక రాష్ట్రానికి చెందిన నవీన్ కుమార్ (శాహపూర్ గ్రామం), విజయ్ కుమార్ (మధుగిరి తాలూకా) గా గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారి నుండి 18.30 కిలోల గంజాయి, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రోడ్డు ప్రమాదం లో వ్యక్తి మృతి

పెనుబల్లి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదం లో వ్యక్తి మృతిచెందిన సంఘటన పెనుబల్లి మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వైరా మండలం బ్రాహ్మనపల్లి గ్రామానికి చెందిన కడారి రాజేష్ (25) కల్లూరు వైపు నుంచి తిరువూరు వైపు బైక్ పై వెళుతుండగా వెనుక నుండి లారీ ఢీకొట్టడంతో అక్కడిక్కడే దుర్మరణం చెందాడు. ఘటన స్థలానికి చేరుకున్న వీ యం బంజర్ పోలీసులు పరిశీలించి మృతదేహాన్ని పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. వీఎం బంజర ఎస్సై షేక్ షాకీర్ దర్యాప్తు చేపట్టారు.




# ప్రతిపక్ష ఎమ్మెల్యేలను అసెంబ్లీకి రాకుండా అడ్డుకోవడం దుర్మార్గం

**ఇచ్చిన హామీలు అమలు చేయమంటే ఎమ్మెల్యేలపై దాడులా?**

**కాంగ్రెస్ ప్రభుత్వంపై రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ ఆగ్రహం**

భద్రాచలం, ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్రంలో సోమవారం ప్రజాస్వామ్యానికి చీకటి రోజని బీఆర్ఎస్ భద్రాచలం నియోజకవర్గం ఇంచార్జి రావులపల్లి రాంప్రసాద్, సీనియర్ నాయకులు మానే రామకృష్ణ తీవ్రంగా విమర్శించారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలను అసెంబ్లీకి రాకుండా అడ్డుకోవడం అత్యంత దుర్మార్గమైన చర్య అని వారు మండిపడ్డారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష ఎమ్మెల్యేలపై పోలీసులతో దాడులు చేయించడం అప్రజాస్వామికమని ఆరోపించారు. ప్రజల తరఫున ప్రశ్నించే గొంతులను అణచివేయాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు.ఇచ్చిన హామీలు అమలు చేయమని అడిగితే భౌతిక దాడులకు పాల్పడటం ఏంటి? అని వారు ప్రశ్నించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ప్రశ్నించే ప్రతిపక్షాలపై దాడులు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ దుర్మార్గపు వైఖరికి నిదర్శనమని అన్నారు.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నల్ల చొక్కా ధరించి పార్లమెంట్‌కు వెళ్లవచ్చని, అదే ప్రజాస్వామ్య హక్కును వినియోగిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నల్ల చొక్కాలు ధరించి అసెంబ్లీకి రావడాన్ని ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలపై దాడులకు పాల్పడిన పోలీసు అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రతిపక్షాల గొంతు నొక్కడం, ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడం మానుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి హితవు పలికారు. రాజ్యాంగాన్ని పరిరక్షించాలి.. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి.. ప్రజల హక్కుల కోసం, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని వారు స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా"కాంగ్రెస్ ప్రభుత్వ దుర్మార్గపు వైఖరి నశించాలి.. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి.. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి" అంటూ నినాదాలు చేశారు.

## గ్యారంటీ హామీలను వెంటనే అమలు చేయాలి

**ప్రజావాణిలో బీఆర్ఎస్ నేతల వినతి**

బూర్గంపహాడ్ , ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలతో పాటు ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు సూచనలతో చేపట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల ప్రజావాణి కేంద్రంలో వినతిపత్రం అందజేశారు.మహిళలకు నెలకు రూ.2,500, వృద్ధులు, బీడీ కార్మికులకు రూ.4,000, దివ్యాంగులకు రూ.6,000 పెన్షన్, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్‌కు తులం బంగారం, విద్యార్థులకు స్కూటీలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ తదితర హామీలను అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళా, యువజన నాయకులు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోల్డ్ మెడల్ విజేతకు ఘన సన్మానం

**గోల్డ్ మెడల్ విజేత నాగ పున్నారెడ్డికి ఘన సన్మానం**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:



జిల్లా స్థాయి బెంచ్‌ప్రెస్ పోటీల్లో ప్రతిభ చాటిన లక్ష్మీపురం గ్రామానికి చెందిన యారం నాగ పున్నారెడ్డిని గ్రామ యువత, మిత్రులు, శ్రేయోభిలాషులు ఘనంగా సన్మానించారు. పాల్వంచలోని ఇంజనీరింగ్ అసోసియేషన్ హాల్లో నిర్వహించిన పోటీల్లో జూనియర్ మెన్స్ 120 కేజీల విభాగంలో ప్రథమ స్థానం సాధించి నాగ పున్నారెడ్డి గోల్డ్ మెడల్ కైవసం చేసుకున్నారు. ఈ మేరకు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయనను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ విజయం గ్రామ యువతకు స్ఫూర్తిదాయకమని, భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ యారం పున్నారెడ్డి, యువత, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

దుమ్ముగూడెం :ప్రభాతవార్త (సెప్టెంబర్ 7)

అసెంబ్లీకి బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యేలను వెళ్లకుండా అడ్డుకొని మహిళా ప్రజా ప్రతినిధులు మీద దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అంటూ దుమ్ముగూడెం మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు సోమవారం ధర్నా నిర్వహించారు దుమ్ముగూడెం మండలం కన్వీనర్ రాముడు ,కో కన్వీనర్ జానీ పాషా లు మాట్లాడుతూఈరోజు ప్రారంభం అయిన అసెంబ్లీ సమావేశాలకు వెళ్తున్న బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను ఎమ్మెల్సీలను అసెంబ్లీ వద్ద అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తూ ప్రజాసమస్యలపై గళం విప్పుతున్న పార్టీ నాయకులకు సమాధానం చెప్పలేక ఇలా అడ్డుకోవడం సమంజసం కాదని మహిళా ఎమ్మెల్యే లు అని చూడకుండా చీరలు లాగడం జుట్టుపట్టుకొని ఈడ్చుకుంటూ వెళ్ళడం అత్యంత దారుణం అని ప్రజా పాలన పేరుతో ఇటువంటి దాడులు చెయ్యడం సిగ్గు చేటు అని వారు విమర్శించారు ఇలా దాడులు చేసుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం కాలం వెల్లదీస్తుందని దుయ్యబట్టారు100 రోజుల్లో అమలు చేస్తాము అని చెప్పి 1000 రోజులు అవుతున్న 6 గ్యారంటీలు 420 హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నందుకు సీఎం రాజీనామా చేయాలి అని డిమాండ్ చేస్తు రోడ్డు పైన బైఠాయిస్తూ ధర్నా నిర్వహించారుఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తులు పాల్గొన్నారు

## అర్హత కలిగిన నాన్ టీచింగ్ సిబ్బందికి పదోన్నతులు



భద్రాచలం, సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త): గిరిజన సంక్షేమ గురుకుల విద్యాసంస్థలు, ఖమ్మం రీజియన్ పరిధిలో పనిచేస్తున్న అర్హత కలిగిన నాన్ టీచింగ్ సిబ్బందికి పదోన్నతులు కల్పించి, పదోన్నతి ఉత్తర్వుల పత్రాలను అందజేసినట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ తెలిపారు. సోమవారం తన ఛాంబర్‌లో పదోన్నతి పొందిన ఉద్యోగులకు ఉత్తర్వుల పత్రాలను అందజేశారు. రికార్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న వి.పృథ్వీరాజుకు జూనియర్ అసిస్టెంట్‌గా, ఆఫీస్ సబార్డినెంట్‌గా పనిచేస్తున్న బి.కిరణ్‌కు జూనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి కల్పించారు. అలాగే ఎస్.సత్యం, వి.సంతోష్ కుమార్‌లకు ల్యాబ్ అసిస్టెంట్లుగా, కె/హెచ్‌గా పనిచేస్తున్న పి.రామదాస్‌కు ల్యాబ్ అసిస్టెంట్‌గా, ఆఫీస్ సబార్డినేట్‌గా పనిచేస్తున్న బి.నాగరాజుకు రికార్డ్ అసిస్టెంట్‌గా పదోన్నతులు కల్పించి ఆయా గిరిజన సంక్షేమ గురుకుల విద్యాసంస్థల్లో నియమించినట్లు పేర్కొన్నారు.పదోన్నతులు పొందిన ఉద్యోగులు తమకు కేటాయించిన సంస్థల్లో వెంటనే విధుల్లో చేరాలని పీఓ బి.రాహుల్ సూచించారు. ఉద్యోగుల అర్హత, సేవలను గుర్తించి పదోన్నతులు కల్పించడం ద్వారా సిబ్బందిలో మరింత బాధ్యత, ఉత్సాహం పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. గురుకులం ఆర్సీఓ అరుణకుమారి, గురుకులం ఏఓ నరేందర్, పదోన్నతి పొందిన నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలు అమలు చేయాలి

**తహసిల్దార్ ఎండిఓ కార్యాలయాల వద్ద బిఆర్ఎస్ నిరసన**

దుమ్ముగూడెం :ప్రభాతవార్త (సెప్టెంబర్ 7)



ప్రజలకు ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దుమ్ముగూడెం మండల బీఆర్ఎస్ నాయకులు తాశిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి తహసీల్దార్ కి ఒక వినతి పత్రాన్ని సమర్పించారు అనంతరం ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీవో కు వినతిపత్రం సమర్పించారు ఈసందర్భంగా ఆ పార్టీ మండల కన్వీనర్ కణితి రాముడు మాట్లాడుతూ ఎన్నికల్లో అధికారంలోకి రావాటానికి కాంగ్రెస్ పార్టీ అడ్డగోలు హామీలు ఇచ్చి ప్రజలను తప్పుదోవ పట్టించి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ప్రజలకు హామీలు ఇచ్చి ఇప్పుడు అమలు చేయలేక గత ప్రభుత్వం పై బురదజల్లే పనిలో ఉన్నారని ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. పార్టీ కో కన్వీనర్ జానిపాషా నాయకులు అపక వీర్రాజు రావులపల్లి పృధ్వి తంత్రపల్లి వెంకటేశ్వరావు గోసంగి కిరణ్ వాగే ఖాదర్ బాబు రమేష్ దామెర్ల శ్రీవివాసరావు యూత్ కమిటి నాయకులు లంక శివ వాగే కృష్ణ .పాయం బాలకృష్ణ కుమ్మరికుంట సూర్య, కణితి సమీర్ పాండ్రు రాంబాబు,ఇరకం విష్ణు, తెల్లం సంజూ, మట్ట సోమయ్య పూనం దాసు,తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలి

**6 గ్యారంటీలు, 420 హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం**

**హామీలు అమలు చేసేంతవరకు పోరాటం కొనసాగిస్తాం:**

**ఆకోజు సునీల్ కుమార్**

భద్రాచలం, ప్రభాతవార్త:



ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ అధికారి భగవాన్ రెడ్డి కు బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం సమర్పించారు.బీఆర్ఎస్ మండల నాయకుడు ఆకోజు సునీల్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.హామీలను నెరవేర్చకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తూ ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు.ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.హామీలు అమలు చేసేంతవరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల దగా పాలనను అడుగడుగునా ఎండగడతామని తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ నిరంతరం ప్రజల పక్షాన నిలబడుతుందని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేసి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కోటగిరి ప్రమోద్ కుమార్, తుమ్మలపల్లి ధనేశ్వరరావు, రేపాక పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.కొండముక్కల సాయిబాబా, బద్ది బాబి, అయినాల రామకృష్ణ, తాండ్ర ప్రసాద్, పంజా సునీల్ కాంత్ హాజరయ్యారు.గోసుల వెంకట శ్రీనివాస్, రావూరి రవికిరణ్, కొల్లిపాక శివ, రోహిత్ పాషా, అందుర్తి వెంకటరావు పాల్గొన్నారు.బత్తుల నరసింహులు, దానియేలు ప్రదీప్, రుద్రరామరాజు, చిట్టిమళ్ళ అనిల్, బాసిపోయిన మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.మహిళా నాయకులు కనితి రాధా, ఏనిక శిరీష, ప్రియాంక, నాగమణి తదితరులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.




## కుంగ్ ఫూ మాస్టర్ రాజాకు సన్మానం

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:



కుంగ్ ఫు మార్షల్ ఆర్ట్స్ బ్లాక్ బెల్ట్ గ్రహీత సీనియర్ కుంగ్ ఫు మాస్టర్ వేలాదిమంది యువతీ యువకులకు మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ ఇచ్చి ప్రతిభవంతులుగా తీర్చిదిద్దిన పెనుబల్లిలో సెకండ్ గ్రేడ్ టీచర్ గా విధులు నిర్వహిస్తున్న మాలోత్ రాజా ఉపాధ్యాయ వృత్తిలో కూడా తన ప్రతిభ పాటవాలను చాటి జిల్లా విద్యాధికారుల మన్ననలు పొంది జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికై ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయి అవార్డు అందుకున్న సందర్భంగా మార్షల్స్ లో కూడా ప్రముఖుడైన మాలోత్ రాజాను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కుంగ్ ఫు మార్షల్ ఆర్ట్స్ మాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఈరోజు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కుంగ్ ఫు మార్షల్ ఆర్ట్స్ మాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఐ.ఆదినారాయణ పి. కాశీ హుస్సేన్, వై.సుబ్రహ్మణ్యం, ఇ.మొగిలి, యం.మల్లికార్జున రావు, కార్యనిర్వాహక కార్యదర్శి బి సాగర్ , సభ్యులు టీ.రాజు, పలువురు కోచ్ లు సీనియర్ క్రీడాకారులు తదితరులుపాల్గొన్నారు

## నేత్రదానం ద్వారా మరొకరికి చూపును ప్రసాదించవచ్చు

### డీఎంహెచ్ఓ డాక్టర్ తుకారామ్ రాథోడ్

కొత్తగూడెం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:

పోషకాహార వారోత్సవం సందర్భంగా ప్రజలకు సమతుల ఆహారం, పోషకాహారం మరియు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. తుకారామ్ రాథోడ్ వైద్య సిబ్బందికి సూచించారు.ఈ సందర్భంగా సోమవారం రామవరం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (యూపీహెచ్సీ)ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది హాజరు, ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవలు తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం వైద్య సిబ్బందితో మాట్లాడి, ప్రజలకు అందుతున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న పోషకాహార వారోత్సవం సందర్భంగా ప్రతి కుటుంబానికి సమతుల ఆహారం ప్రాముఖ్యతను తెలియజేయాలని సూచించారు. రోజువారీ ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, పాలు మరియు ఇతర పోషక పదార్థాలను తగిన మోతాదులో తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, కిశోర బాలికలు మరియు వృద్ధులు పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించేలా ఆరోగ్య సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.నేత్రదానంపై విస్తృత అవగాహన అనంతరం నేత్రదాన అవగాహన పక్షోత్సవం (ఆగస్టు 25 నుండి సెప్టెంబర్ 8 వరకు) లో భాగంగా నిర్వహించిన రేడియో టాక్ కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు నేత్రదానంపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో వైద్య అధికారులు, వైద్య సిబ్బంది, సంబంధిత ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# ఈవీఎంల గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్

### ఈవీఎంలు, వీవీప్యాట్ల భద్రతపై ప్రత్యేక దృష్టి
### గోడౌన్ భవనం, భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

కొత్తగూడెం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:



ఎన్నికల నిర్వహణలో అత్యంత కీలకమైన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈవీఎంలు), వీవీప్యాట్ల భద్రత విషయంలో అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. త్రైమాసిక తనిఖీలలో భాగంగా సోమవారం కొత్తగూడెం ఆర్డీఓ కార్యాలయం సమీపంలోని ఈవీఎం గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ముందుగా గోడౌన్‌కు ఉన్న సీల్‌ను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత ఎన్నికల అధికారుల సమక్షంలో గోడౌన్‌ను తెరిపించి లోపలికి వెళ్లి ఈవీఎంలు, వీవీప్యాట్లు భద్రపరిచిన గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. యంత్రాల భద్రత, గోడౌన్‌లో చేపడుతున్న భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం గోడౌన్‌ను తిరిగి సీల్ చేయించారు. గోడౌన్ భవనాన్ని కూడా జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. భవనంలో ఎక్కడైనా లీకేజీలు ఉన్నాయా, భవనం పరిస్థితి సక్రమంగా ఉందా అనే అంశాలను పరిశీలించారు. అలాగే అగ్నిప్రమాదాల నివారణ కోసం ఏర్పాటు చేసిన ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు అందుబాటులో ఉన్నాయా, అవి సక్రమంగా పనిచేస్తున్నాయా అనే విషయాలను పరిశీలించారు. అత్యవసర పరిస్థితుల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం గోడౌన్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల నియంత్రణ గదిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. సీసీ కెమెరాలు నిరంతరం పనిచేస్తున్నాయా, గోడౌన్ పరిసర ప్రాంతాల్లో పూర్తి స్థాయిలో నిఘా కొనసాగుతున్నదా అనే విషయాలను పరిశీలించారు. గోడౌన్ భద్రత విషయంలో ఎటువంటి నిర్లక్ష్యానికి తావులేకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. అనుమతి లేకుండా ఎవరూ గోడౌన్‌లోకి ప్రవేశించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, గోడౌన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ సూచించారు. ఈవీఎంలు, వీవీప్యాట్ల భద్రతకు సంబంధించి నిర్దేశిత నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, భద్రతా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా విధులు నిర్వహించాలని తెలిపారు. గోడౌన్ తనిఖీకి సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్ తనిఖీ రిజిస్టర్‌లో నమోదు చేసి సంతకం చేశారు. ఈ తనిఖీ లో కొత్తగూడెం ఆర్డీవో మధు,ఎన్నికల సూపరింటెండెంట్ రంగ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి లక్ష్మణ్ అగర్వాల్, ఆమ్ ఆద్మీ పార్టీ రాంబాబు, బి ఆర్ ఎస్ పార్టీ అనుదీప్, సి పి ఏం పార్టీ సలీం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల సిబ్బంది నవీన్, భద్రతా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హాజీ రంజాన్ ఖాన్‌కు ఘన సన్మానం

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:



ఇటీవల పవిత్ర హజ్ యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకుని స్వదేశానికి తిరిగి వచ్చిన ప్రముఖ వ్యాపారవేత్త హాజీ మహమ్మద్ రంజాన్ ఖాన్‌ను ఉర్దూఘర్ షాదీఖానాలో ముస్లిం మైనారిటీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, డాక్టర్ నయూమ్ ఖురేషి హాజరై హాజీ రంజాన్ ఖాన్‌ను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హజ్ అనేది కేవలం ఒక ప్రయాణం కాదని, ఆత్మను శుద్ధి చేసే పవిత్రమైన ఆధ్యాత్మిక మార్గమని అన్నారు. అనంతరం హాజీ రంజాన్ ఖాన్ హాజరైన వారికి విందు ఏర్పాటు చేసి, మక్కా నుంచి తీసుకొచ్చిన కానుకలను బహుమతులుగా అందజేశారు. కార్యక్రమంలో జాఫర్ ఖురేషి, మక్బూల్ ఖురేషి, అబిద్ హుస్సేన్, ఎండీ సిరాజుద్దీ న్, షమ్మీద్దీ న్, యూసుఫ్, నజీర్ ఖాన్, అమృద్దీన్ ఖీర్వల, జమాల్, బాబుజానీ ఖాన్, ఆదం ఖాన్‌తో పాటు మసీదు ఇమాములు, మత పెద్దలు, ముస్లిం మైనారిటీ నాయకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి

### ప్రజలకు చేరువగా ప్రజావాణి
### - మండలాల్లోనూ నిర్వహ
### ప్రజావాణి వినతులకు సత్వర పరిష్కారం చూపాలి :
### జిల్లా కలెక్టర్ అంకిత్

కొత్తగూడెం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:



ప్రజల నుంచి స్వీకరించే ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా అధికారులు బాధ్యతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విద్యాచందనతో కలిసి ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను స్వీకరించారు. భూ సంబంధిత సమస్యలు, రెవెన్యూ అంశాలు, సంక్షేమ పథకాలు, ఉపాధి, పింఛన్లు, గృహాలు, మౌలిక వసతులు, సామాజిక భద్రత తదితర సమస్యలను ప్రజలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రజావాణి కార్యక్రమం ముఖ్యమైన వేదిక అని తెలిపారు. ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి దరఖాస్తును అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం, జాప్యానికి తావివ్వరాదని స్పష్టం చేశారు. తక్షణమే పరిష్కరించగల సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని, క్లిష్టమైన సమస్యలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయంతో పనిచేస్తూ ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కార స్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంతో పాటు మండల స్థాయిలోని ఎంపీడీవో కార్యాలయాల్లో కూడా ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు తమకు సమీపంలోని ఎంపీడీవో కార్యాలయంలో వినతులు సమర్పించి, స్థానిక స్థాయిలోనే సమస్యలకు పరిష్కారం పొందాలని సూచించారు. వినతులతో పాటు సంబంధిత ఆధార పత్రాలను సమర్పిస్తే సమస్యల పరిష్కారం మరింత వేగంగా జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలి



## ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి : రోల్ అబ్జర్వర్ దేవసేన

**కొత్తగూడెం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా, అనర్హుల పేర్లు జాబితాలోకి రాకుండా ఎస్ఐఆర్ ప్రక్రియను నిబంధనల మేరకు పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని ఎస్ఐఆర్ రోల్ అబ్జర్వర్, కమిషనర్ ఆఫ్ కాలేజియేట్ అండ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ఏ. దేవసేన అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీలో జిల్లా కలెక్టర్ అంకిత్‌తో కలిసి ఎన్నికల అధికారులు, బీఎల్ఓలు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐఆర్ పురోగతిపై సమీక్ష నిర్వహిం చారు. నోటీసుల పంపిణీ, విచారణలు, పెండింగ్ కేసులు, ధ్రువపత్రాల పరిశీలనపై సమీక్షించారు. జిల్లాలో 2,40,438 నోటీసులు జారీ చేయాల్సి ఉండగా, 2,40,435 సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. వీటిలో 1,42,392 నోటీసులు పంపిణీ చేయగా, 98,043 ఇంకా అందజేయాల్సి ఉందన్నారు. మిగిలిన నోటీసులను త్వరితగతిన అందజేయాలని దేవసేన ఆదేశించారు. ఇప్పటివరకు 8,275 విచారణలు నిర్వహించగా, 1,725 కేసులు జిల్లా ఎన్నికల అధికారి పరిశీలనకు పెండింగ్‌లో ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఐదు రోజులకు పైగా పెండింగ్‌లో ఉన్న 309 కేసులను ప్రాధాన్యతగా పరిష్కరించాలని ఆమె సూచించారు. విచారణకు హాజరయ్యే ఓటర్లకు అవసరమైన ధ్రువపత్రాలపై ముందుగానే అవగాహన కల్పించాలని, బీఎల్ఓలు ప్రతి ఇంటినీ సందర్శించి సహకరించాలని ఆదేశించారు. అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోకుండా, అనర్హుల పేర్లు కొనసాగకుండా ప్రతి కేసును నిబంధనల ప్రకారం సమగ్రంగా పరిశీలించాలని స్పష్టం చేశారు. అక్టోబర్ 1, 2026 నాటికి 18 ఏళ్లు పూర్తి చేసుకునే అర్హులు ఫారం6 ద్వారా కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. తుది ఓటర్ల జాబితా అక్టోబర్ 19న ప్రచురించనున్నట్లు వెల్లడించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఐటీడీఏ పీఓ రాహుల్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకట్రావు, తహసీల్దార్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వినతులపై నిర్లక్ష్యం వద్దు



## గిరిజన సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

## అధికారులకు ఐటీడీఏ పీవో బి.రాహుల్ ఆదేశం

**భద్రాచలం, సెప్టెంబర్ 7(ప్రభాతవార్త):**

గిరిజన దర్బార్‌లో ఆదివాసీలు సమర్పించే ప్రతి వినతిని అత్యంత ప్రాధాన్యంతో పరిశీలించి సత్వర పరిష్కారం చూపాలని ఐటీడీఏ పీవో బి.రాహుల్ అధికారులను ఆదేశించారు.సోమవారం ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో వివిధ ఏజెన్సీ ప్రాంతాల నుంచి వచ్చిన గిరిజనుల సమస్యలను అధికారులు స్వీకరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఉపాధి, పెన్షన్లు, గృహాలు, మౌలిక వసతులు, సామాజిక భద్రత తదితర అంశాలపై గిరిజనులు వినతులు సమర్పించారు.ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యం, నిర్లక్ష్యానికి తావివ్వకూడదని పీవో స్పష్టం చేశారు.ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖలకు వెంటనే పంపించాలని సూచించారు.తక్షణమే పరిష్కరించగల సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని ఆదేశించారు. క్లిష్టమైన సమస్యలపై నిరంతరం పర్యవేక్షణ చేస్తూ బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.పోడు.. ఎల్‌టీఆర్ భూములపై వినతులుపోడు భూములు, ఎల్‌టీఆర్ భూముల సమస్యల పరిష్కారం కోరుతూ గిరిజనులు పెద్ద సంఖ్యలో అర్జీలు సమర్పించారు.గ్రామాలకు రోడ్డు సౌకర్యం, స్వయం ఉపాధికి ఆర్థిక సహాయం కల్పించాలని పలువురు కోరారు.పంట పొలాలకు విద్యుత్, బోరు, మోటార్లు మంజూరు చేయాలని రైతులు విజ్ఞప్తి చేశారు.రైతుబంధు రుణాలు, ఇతర ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలని కోరారు. వైద్యం.. ఉపాధికి ఆర్థిక సాయందీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సహాయం అందించాలని వినతులు వచ్చాయి. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉద్యోగ అవకాశాల కోసం శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని గిరిజనులు కోరారు.గిరిజన దర్బార్ ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేసే కీలక వేదికగా పీవో పేర్కొన్నారు.శాఖల మధ్య సమన్వయంతో వినతుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రతి వినతిపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించి పరిష్కార స్థితిని పరిశీలించాలని సూచించారు.గిరిజనుల విశ్వాసాన్ని నిలబెట్టేలా అధికారులు బాధ్యతాయుతంగా స్పందించాలని పీవో బి.రాహుల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్‌రాజ్, ఎస్‌డీసీ ఆనందకుమార్, ఆర్‌సీవో అరుణకుమారి, ఈఈ మధుకర్, ఏడీఎంహెచ్‌వో సైదులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయానికి.. ముందడుగు

**కొత్తగూడెం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :** జిల్లాలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటుకు సంబంధించి కీలకమైన ముందడుగు పడింది. విమానాశ్రయ ఏర్పాటుకు గుర్తించిన ప్రతిపాదిత స్థలాల సాంకేతిక సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) మల్టీ డిసిప్లినరీ సాంకేతిక బృందం రెండు రోజుల పర్యటనలో భాగంగా సోమవారం జిల్లాకు చేరుకుని మొదటి రోజు క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టింది. ఏఏఐ సభ్యులు భరత్ రెడ్డి, ఎండీ ఏవియేషన్ నేతృత్వంలోని సాంకేతిక బృందం ప్రతిపాదిత విమానాశ్రయ స్థలాలను పరిశీలిస్తూ భూమి లభ్యత, స్థల విస్తీర్ణం, భౌగోళిక పరిస్థితులు, రన్‌వే ఏర్పాటుకు అనుకూలత, విమానాల రాకపోకలకు అవసరమైన అప్రోచ్ ఫన్నెల్, నైట్ ల్యాండింగ్, భద్రతా ప్రమాణాలు తదితర అంశాలను అధ్యయనం చేసింది. జిల్లాలో ప్రతిపాదిత గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయ స్థలాలుగా సుజాతానగర్ మండలంలోని సీతంపేట, సుజాతానగర్, దుమ్ముగూడెం మండలంలోని దుమ్ముగూడెం, ములకలపల్లి మండలంలోని చాపరాలపల్లి, దమ్మపేట మండలంలోని పాల్వంచద్రమ్మపేట, చుంచుపల్లి మండలంలోని పెనగడప ప్రాంతాలను గుర్తించారు.

**ప్రతిపాదిత స్థలాలను పరిశీలించిన ఏఏఐ మల్టీ డిసిప్లినరీ సాంకేతిక బృందం**

**రన్‌వే, విమానాల అప్రోచ్ ఫన్నెల్, నైట్ ల్యాండింగ్‌పై సాంకేతిక అధ్యయనం**

**రైల్వే లైన్ వల్ల కలిగే సాంకేతిక అంశాలపై ప్రత్యేక పరిశీలన**

**సాంకేతిక సాధ్యాసాధ్యాల నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు**

రెండు రోజుల పర్యటనలో భాగంగా షెడ్యూల్ ప్రకారం ఆయా ప్రాంతాల్లో స్థల పరిశీలన, సర్వే మరియు సాంకేతిక అంశాల పరిశీలన కొనసాగుతోంది. ఈ సందర్భంగా సింగరేణి గెస్ట్‌హౌస్‌లో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి, జిల్లా కలెక్టర్ అంకిత్‌తో ఏఏఐ సాంకేతిక బృందం సమావేశమై ప్రతిపాదిత విమానాశ్రయ ఏర్పాటుకు సంబంధించిన అంశాలపై సమగ్రంగా చర్చించింది. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని విమానాశ్రయాన్ని అభివృద్ధి చేయడం, ఏటీఆర్72 తరహా విమానాలతో పాటు పెద్ద ఎయిర్‌బస్ ఏ320/ఏ321 విమానాల రాకపోకలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై చర్చ జరిగింది. పెద్ద విమానాల రాకపోకలకు అనుగుణంగా సుమారు 2,500 నుంచి 2,700 మీటర్ల రన్‌వే అవసరమయ్యే అవకాశాలను సాంకేతిక బృందం పరిశీలించింది. రన్‌వే ఏర్పాటుకు అవసరమైన భూమి, భవిష్యత్ విస్తరణకు అవకాశాలు, నైట్ ల్యాండింగ్‌కు అవసరమైన సదుపాయాలు, భద్రతా పరికరాలు తదితర అంశాలపై కూడా అధ్యయనం చేస్తున్నారు. ప్రతిపాదిత ప్రాంతానికి సమీపంలో ఉన్న విద్యుదీకరించిన బొగ్గు రవాణా రైల్వే లైన్ కూడా సాంకేతిక బృందం పరిశీలనలో ప్రధాన అంశంగా నిలిచింది. రైల్వే మార్గం విమానాల అప్రోచ్ ఫన్నెల్ పరిధిలోకి వచ్చే అవకాశాల నేపథ్యంలో దాని వల్ల ఏర్పడే సాంకేతిక ప్రభావాలను పరిశీలిస్తున్నారు. అవసరమైతే 'షీల్డింగ్' ప్రక్రియ ద్వారా సాంకేతిక అవరోధాన్ని అధిగమించే అవకాశాలను కూడా పరిశీలించడంతో పాటు, రైల్వే శాఖ నుంచి అవసరమైన ఎన్ఓసీ పొందే అంశంపై చర్యలు చేపట్టనున్నారు. పరిశీలనలో భాగంగా సంబంధిత అధికారులు సర్వే నంబర్లు, భూమి విస్తీర్ణం, రెవెన్యూ మ్యాపులు, భౌగోళిక కోఆర్డినేట్లు, స్థల హద్దులు, అప్రోచ్ రోడ్లు, రెవెన్యూ మరియు సాంకేతిక రికార్డులను సిద్ధంగా ఉంచి ఏఏఐ బృందానికి అందుబాటులో ఉంచారు. క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉన్న వివరాలను పరిశీలిస్తూ, రికార్డులతో సరిపోల్చి బృందం సాంకేతిక అధ్యయనం నిర్వహిస్తోంది. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి మాట్లాడుతూ... జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు. పారిశ్రామిక, వాణిజ్య, పర్యాటక రంగాల అభివృద్ధితో పాటు ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ... జిల్లాలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటుకు సంబంధించి ఏఏఐ సాంకేతిక బృందం నిర్వహిస్తున్న పరిశీలనకు జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తోందన్నారు. అవసరమైన రెవెన్యూ, సర్వే, సాంకేతిక సమాచారాన్ని సిద్ధంగా ఉంచి, బృందం క్షేత్రస్థాయి పరిశీలన సజావుగా జరిగేలా సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేస్తున్నట్లు తెలిపారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా ఈ రోజు మొదటి రోజు ప్రతిపాదిత ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించగా, రెండో రోజు కూడా షెడ్యూల్ ప్రకారం మిగిలిన ప్రాంతాలు, సాంకేతిక అంశాలను బృందం పరిశీలించనుంది. మొత్తం పరిశీలన అనంతరం టెక్నికల్ ఫీజిబిలిటీ స్టడీ నిర్వహించి, విమానాశ్రయ ఏర్పాటుకు సంబంధించిన సాంకేతిక సాధ్యాసాధ్యాలపై సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించనున్నారు. ఈ పర్యటనలో సంబంధిత రెవెన్యూ, సర్వే, ఇంజినీరింగ్, ఇతర శాఖల అధికారులు, ఏఏఐ సాంకేతిక ప్రతినిధులు పాల్గొన్నారు.



# గోదావరి పుష్కరాల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి



## దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్

## వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**

గోదావరి పుష్కరాల సందర్భంగా టైర్-1లో ప్రతిపాదించిన అన్ని అభివృద్ధి పనులు సకాలంలో అమలు అయ్యేలా పకడ్బందీ కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రతిపాదనలు, పరిపాలనా ప్రక్రియలకే పరిమితం కాకుండా పనులను వీలైనంత త్వరగా క్షేత్రస్థాయిలో ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. సోమవారం దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, కమిషనర్ హనుమంత రావుతో కలిసి సంబంధిత జిల్లా కలెక్టర్లతో గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అంకిత్ ఐడీఓసీలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ మాట్లాడుతూ... గోదావరి పుష్కరాల టైర్-1లో ప్రతిపాదించిన అభివృద్ధి పనులన్నీ సకాలంలో పూర్తయ్యేలా స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. పనులు త్వరగా ప్రారంభమయ్యేలా అన్ని ముందస్తు చర్యలు పూర్తి చేయాలని ఆదేశించారు. అభివృద్ధి పనులకు అవసరమైన భూసేకరణ ప్రతిపాదనలను వెంటనే ప్రభుత్వానికి పంపించి, ఆమోదాలు త్వరగా పొందేలా నిరంతరం ఫాలోఅప్ చేయాలని తెలిపారు. అభివృద్ధి పనులకు సంబంధించిన టెండర్ ప్రక్రియను కూడా వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రతి అంశాన్ని సూక్ష్మస్థాయిలో పర్యవేక్షిస్తూ, పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయడమే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని తెలిపారు. దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు మాట్లాడుతూ... గోదావరి పుష్కరాల అభివృద్ధి పనుల పర్యవేక్షణ కోసం ప్రతి జిల్లాకు ఒక నోడల్ అధికారిని నియమించినట్లు తెలిపారు. నోడల్ అధికారి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. గోదావరి పుష్కరాల అభివృద్ధి పనులకు అవసరమైన భూసేకరణ ప్రతిపాదనలను వెంటనే ప్రభుత్వానికి పంపించాలని కమిషనర్ ఆదేశించారు. భూసేకరణ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేసేలా సంబంధిత అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు. భూసేకరణ, టెండర్లు, ఇతర అనుమతుల ప్రక్రియల్లో ఎలాంటి జాప్యం లేకుండా పనులను వేగవంతం చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ... జిల్లాలో గోదావరి పుష్కరాల టైర్-1లో ప్రతిపాదించిన అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. భూసేకరణ, టెండర్ ప్రక్రియలను వేగవంతం చేసి పనులు త్వరగా ప్రారంభించేలా సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తున్నామని పేర్కొన్నారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేస్తామని తెలిపారు. జిల్లాలో గోదావరి పుష్కరాల ఏర్పాట్లకు సంబంధించి శాఖల వారీగా చేపట్టాల్సిన పనులను సమన్వయం చేసుకుంటూ, పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ఐఆర్‌లో నోటీసుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలి

## నో మ్యాపింగ్, అనామోలీస్ ఓటర్లకు త్వరితగతిన నోటీసులు జారీ చేయాలి

## నిర్ణీత గడువులోగా పరిశీలన, హియరింగ్ ప్రక్రియ పూర్తి చేయాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**కొత్తగూడెం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**

ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా నో మ్యాపింగ్, అనామోలీస్ జాబితాలో ఉన్న ఓటర్లకు నోటీసుల జారీ ప్రక్రియను వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు. సోమవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (ఈఆర్ఓలు), అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (ఏఈఆర్ఓలు)తో ఎస్ఐఆర్ ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ... ఎస్ఐఆర్‌లో భాగంగా నో మ్యాపింగ్, అనామోలీస్ జాబితాకు సంబంధించిన ఓటర్లకు నోటీసులు జారీ చేసే ప్రక్రియను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. నోటీసులు జారీ చేసిన అనంతరం భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన డాక్యుమెంట్ల ఆధారంగా ఓటర్ల వివరాలను పరిశీలించి, సంబంధిత ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. సంబంధిత ఈఆర్ఓలు నిర్దేశిత కార్యాచరణ ప్రకారం హియరింగ్‌లు నిర్వహించి, పరిశీలన అనంతరం సరైన మరియు సంబంధిత డాక్యుమెంట్లను మాత్రమే పోర్టల్‌లో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారులు తమ లాగిన్‌లలో పెండింగ్‌లో ఉన్న అంశాలను త్వరితగతిన పరిశీలించి క్లియర్ చేసేలా పర్యవేక్షించాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి జిల్లా స్థాయిలో, అలాగే ఈఆర్ఓ కార్యాలయాల్లో ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేయాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ఓటర్లకు నోటీసులు అందించిన వెంటనే, సమర్పించాల్సిన డాక్యుమెంట్లు, తదుపరి చేపట్టాల్సిన ప్రక్రియపై వారికి స్పష్టమైన అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ... జిల్లాలో ఇప్పటివరకు దాదాపు 60 శాతం నోటీసుల జారీ ప్రక్రియ పూర్తయిందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు. మిగిలిన నోటీసులను కూడా త్వరితగతిన జారీ చేసి ప్రక్రియను పూర్తి చేస్తామని తెలిపారు. హియరింగ్‌లను నిర్దేశిత కార్యాచరణ ప్రకారం నిర్వహిస్తున్నామని, ఓటర్లు సరైన డాక్యుమెంట్లను సమర్పించేలా వారికి అవసరమైన అవగాహన కల్పిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న నో మ్యాపింగ్, అనామోలీస్‌కు సంబంధించిన ప్రక్రియను సెప్టెంబర్ నెలాఖరులోగా పూర్తి చేసేలా సమన్వయంతో చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

# జనసేన పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేస్తాం

### 13న ఖమ్మంలో జనసేన శంఖారావం

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 07:**

జనసేన అధినేత, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో తెలంగాణలో పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేస్తామని రాష్ట్ర అధికార ప్రతినిధి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గడల శ్రీనివాస్ తెలిపారు. ఆయన సోమవారం మణుగూరు పర్యటనకు విచ్చేయడం తో పినపాక నియోజకవర్గం కోఆర్డినేటర్ కోసనా అంకబాబు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. తొ లుత హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం అంబేద్కర్ సెంటర్ మీదుగా డివి గ్రాండ్ ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన ముఖ్య



కార్యకర్తల సమావేశంలో గడల శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణను మూడో ప్రత్యామ్నాయంగా జనసేన ముందుకు తీసుకెళ్తుందని, నిధులు, నీళ్లు, నియామకాల కోసం సాధించుకున్న రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. రాబోయే స్థానిక సంస్థలు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పోటీ చేస్తామని, జనసేన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ నెల 13న ఖమ్మంలో నిర్వహించనున్న జనసేన శంఖారావం బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మిరియాల రామకృష్ణ, సత్తుపల్లి ఇన్చార్జి బండి నరేష్, జిల్లా నాయకులు రాము యాదవ్, అల్లాడి వెంకటేశ్వరరావు, మండల నాయకులు అమూల్ శీను, ప్రశాంత్, బడే రామ్మోహన్ రావు, గోవింద వెంకటేశ్వర్లు, పుట్టి శ్రీనివాసరావు, మంజాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే పాయంను విమర్శించే స్థాయి నీది కాదు



**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 07:**

పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుపై బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుర్రి నాగేశ్వరరావు చేసిన విమర్శలను మణుగూరు మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పీరినాకి నవీన్, కురం రవి తీవ్రంగా ఖండించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారు విలేకరుల తోమాట్లాడారు. ఎమ్మెల్యేపై కమిషన్ల ఆరోపణలు చేయడానికి సిగ్గుండాలని, కమిషన్లకు కక్కుర్తిపడింది ఎవరో మండల ప్రజలందరికీ తెలుసని మండిపడ్డారు. ప్రజల సమస్యల పరిష్కారం, నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. విమర్శలు చేసే ముందు పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మణుగూరుకు, పినపాక నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తోందన్నారు. అసెంబ్లీకి సక్రమంగా హాజరుకాని కేసీఆర్, ఆయన పార్టీ నాయకులు ప్రజా సమస్యలపై మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా వ్యక్తిగత విమర్శలు మానుకుని నిర్మాణాత్మకంగా మాట్లాడాలని, నిరాధార ఆరోపణలు చేస్తే తగిన రీతిలో బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

ఈ సమావేశంలో ఎస్సీ సెల్ టౌన్ అధ్యక్షుడు పొడుతూరి రవి, దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డి, కోర్లకుంట అప్పారావు, వాసం శెట్టి వెంకట్రావు, ఎన్ఎస్‌యూఐ ఈశ్వర్ నందు, తమ్మిశెట్టి శ్రీను, నానాజీ పాల్గొన్నారు.

## శ్రీనివాస్ రెడ్డి అరెస్ట్



**అశ్వాపురం, ప్రభాతవార్త సెప్టెంబర్ 07:**

విద్యార్థులకు చెల్లించ వలసిన 15000 వేల కోట్ల పీజు రియంబర్ మెంట్స్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం లో బాగంగా అసెంబ్లీ ముందు బైఠాయించి నిరసన తెలుపుతున్న బిజెపి మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ముస్కు శ్రీనివాస్ రెడ్డి తో పాటుబిజెపి నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి శాలిబండ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్బంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ న్యాయ బద్దంగా విద్యార్థులకు చెల్లించ వలసిన పీజు బకాయిలను విడుదల చేయాలని ప్రజాస్వామ్య పద్దతిలో సామరస్యంగా నిరసన తెలియజేస్తున్న నాయకులను అరెస్ట్ చేసి ఉద్యమాన్ని అణిచివేయలేరని తక్షణమే ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించవలసిన 15000వేల కోట్ల రూపాయల పీజు బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు

## స్పీకర్‌పై వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి



**మణుగూరు, ప్రభాతవార్త సెప్టెంబర్ 07:**

తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ మణుగూరు అంబేద్కర్ సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్, కురం రవిల నేతృత్వంలో ఈ నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవిని కించపరిచేలా మాట్లాడటం ప్రజాస్వామ్యాన్ని అవమానించడమేనని మండిపడ్డారు. తాతా మధు వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో ఆయనను ఎమ్మెల్సీ పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పోలమూరి రాజు, సర్పంచులు పాల్వంచ రాములు, మడకం కృష్ణ, నాయకులు గాండ్ల సురేష్, పొడుతూరి రవి, గణేష్ రెడ్డి, కూరపాటి సౌజన్య, ఈశ్వర్ రెడ్డి, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్‌పై మధు వ్యాఖ్యలు తగదు

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 07:**



తెలంగాణ అసెంబ్లీ స్పీకర్, దళిత నాయకుడు గడ్డం ప్రసాద్ కుమార్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత, అసభ్యకర వ్యాఖ్యలను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తీవ్రంగా ఖండించారు. ఆయన సోమ వారం ప్రత్యేకంగా ఫోన్‌లో ప్రభాత వార్తతో మాట్లాడారు. రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవికి, ప్రజాస్వామ్య విలువలకు ప్రతి ప్రజాప్రతినిధి గౌరవం ఇవ్వాలని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ హోదాలో ఉన్న వ్యక్తి అసెంబ్లీ ప్రాంగణంలో పోలీసులను దూషిస్తూ, స్పీకర్‌ను కించపరిచేలా మాట్లాడటం బాధాకరమన్నారు. దళిత సామాజిక వర్గానికి చెందిన స్పీకర్‌పై చేసిన ఈ వ్యాఖ్యలపై ప్రభుత్వం, అధికారులు తక్షణమే స్పందించి విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పందించి స్పీకర్‌కు, దళిత సమాజానికి స్పష్టమైన వివరణ ఇవ్వాలని కోరారు. రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ వ్యక్తిగత దూషణలు తగవని, రాజ్యాంగ వ్యవస్థల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆయన తెలిపారు.

## విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ.

**పినపాక, ప్రభాత వార్త, సెప్టెంబర్ 07.**

ఎంపీపీఎస్ గోపాలరావుపేట, ఎంపీపీఎస్ గోవిందాపురం పాఠశాలల్లో విద్యార్థులకు పాఠశాల యూనిఫాంలను సోమవారం పంపిణీ చేసినట్లు ఎంఈఓ కొమరం నాగయ్య తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి, ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు, యూనిఫాంలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సీఆర్టీ లు పాల్గొన్నారు

## పంచాయతీ కార్యాలయంలో అధికారిక సేవలు ప్రారంభం



**అశ్వాపురం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 07:**

మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ నిధులతో నూతనంగా నిర్మించిన చింతిర్యాల కాలనీ గ్రామ పంచాయతీ భవనంలో సోమవారం నుండి గ్రామ పంచాయతీ పరిపాలన అధికారిక కార్యక్రమాలు ప్రారంభించారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ కోర్సా అలివేలు, ఉపసర్పంచ్ వెన్న అశోక్ కుమార్ ఆధ్వర్యంలో నూతన కార్యాలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి అధికారిక కార్యకలాపాలు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గతంలో కార్యదర్శిగా పనిచేసి బదిలీ పై వెళ్లిన సవలం శాంతి ని, ప్రస్తుత కార్యదర్శి జ్యోతిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శెట్టి సౌభాగ్యం, కొండ్రు సాయమ్మ, కొండ్రు సురేష్, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీమంతం వేడుకలు



**అశ్వాపురం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 07;**

మొండికుంట గ్రామ పంచాయతీ బి.జి. కొత్తూరు అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు సాంప్రదాయబద్ధంగా శ్రీమంతం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ పంచాయతీ సర్పంచ్ మర్రి సంధ్య, అంగన్ వాడి సూపర్వైజర్ ధనలక్ష్మి లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గర్భిణీలకు పసుపు-కుంకుమ, గాజులు, పూలు, పండ్లు అందించి ఆశీర్వదించారు. గర్భిణీలు ఆరోగ్యంగా ఉండేందుకు పౌష్టికాహారం తీసుకోవడం, ఆరోగ్య జాగ్రత్తలు పాటించడం ఎంతో ముఖ్యమని కార్యక్రమంలో అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రం ద్వారా అందిస్తున్న పోషకాహారం, ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మర్రి సంధ్య మాట్లాడుతూ గర్భధారణ సమయంలో తల్లి ఆరోగ్యం, శిశువు ఎదుగుదలపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని సూచించారు. గర్భిణీలు ప్రతిరోజూ సమతుల్యమైన, పౌష్టికాహారాన్ని తీసుకోవడంతో పాటు వైద్యుల సూచనలు పాటించాలని తెలిపారు. గర్భధారణ సమయంలో తీసుకునే ఆహారం తల్లి ఆరోగ్యంతో పాటు గర్భంలోని శిశువు శారీరక, మానసిక ఎదుగుదలకు ఎంతో కీలకమని వివరించారు. గర్భిణీలు ఆకుకూరలు, పప్పుధాన్యాలు, పాలు, గుడ్లు, తాజా కూరగాయలు, పండ్లు తదితర పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. శరీరానికి అవసరమైన ఐరన్, కాల్షియం, ఇతర పోషకాలు అందేలా ఆహారపు అలవాట్లను పాటించాలని, అంగన్వాడీ కేంద్రం ద్వారా అందించే పోషకాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ఎం రోజా, అంగన్వాడీ టీచర్ ఆకిటి శైలజ, అంగన్వాడీ సిబ్బంది, ఆశాకార్యకర్తలు, గర్భిణీలు, వారి కుటుంబసభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉద్యోగాల పేరుతో రూ.8 కోట్ల మోసం!

**54 మంది నిరుద్యోగులకు టోకరా**

**బీటీపీఎస్, ఐటీసీలో ఉద్యోగాలంటూ వసూళ్ళు**

**బెట్టింగ్‌లో సొమ్మంతా హాంఫట్**

**రెవెన్యూ ఉద్యోగి అరెస్ట్..**

**రిమాండ్‌కు తరలింపు**

**భద్రాచలం పోలీసుల విచారణలో సంచలన విషయాలు**




**భద్రాచలం, సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త)**

ఉద్యోగాలిప్పిస్తానంటూ నిరుద్యోగులను నమ్మించి కోట్లాది రూపాయలు వసూలు చేసి మోసానికి పాల్పడిన వ్యక్తిని భద్రాచలం టౌన్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల వివరాల ప్రకారం.. మణుగూరు మండలం సమితిసింగారం గ్రామానికి చెందిన కోర్ల కళ్యాణ్ రెవెన్యూ శాఖలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నాడు. గత కొంతకాలంగా భద్రా చలం, మణుగూరు, పాల్వంచ, ఇల్లందు, చర్ల, దుమ్ము గూడెం, వాజేడు, బూర్గంపాడు తదితర ప్రాంతాల్లోని నిరుద్యోగులను లక్ష యంగా చేసుకున్నాడు.

**బీటీపీఎస్, ఐటీసీలో ఉద్యోగాలంటూ ఎర**

మణుగూరులోని బీటీపీఎస్ సారపాకలోని ఐటీసీ సంస్థల్లో ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి సుమారు 54 మంది నుంచి దాదాపు రూ.8 కోట్ల వరకు డబ్బులు వసూలు చేసినట్లు పోలీసులు తెలిపారు. అయితే ఎవరికీ ఉద్యోగాలు ఇప్పించకుండా మోసం చేయడంతో భద్రాచలానికి చెందిన రాయల శ్రీను పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో భద్రాచలం టౌన్ పోలీస్ స్టేషన్‌లో పది రోజుల క్రితం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బెట్టింగ్ వ్యసనమే కారణం!కళ్యాణ్ కోసం గాలిస్తున్న పోలీసులు సోమవారం సాయంత్రం భద్రాచలం లో అతడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చినట్లు పోలీసులు తెలిపారు. కొంతకాలంగా ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌కు అలవాటుపడి భారీగా డబ్బులు పోగొట్టుకున్నట్లు వెల్లడించారు. బెట్టింగ్ కోసం తనకు తెలిసిన వారి నుంచి ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి డబ్బులు వసూలు చేసి, ఆ మొత్తాన్ని ఆన్‌లైన్ బెట్టింగ్‌లో పోగొట్టుకున్నట్లు నిందితుడు అంగీకరించినట్లు పోలీసులు పేర్కొన్నారు.

**పలు ప్రాంతాల్లో కేసులు..**

కళ్యాణ్‌పై వివిధ ప్రాంతాల్లోనూ కేసులు నమోదై ఉన్నాయని, ఆయా కేసులు విచారణలో ఉన్నాయని పోలీసులు తెలిపారు. నిందితుడిని సోమవారం భద్రాచలం మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచగా.. న్యాయస్థానం ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించారు.

**బెట్టింగ్ యాప్‌లతో జాగ్రత్త: డీఎస్పీ**

ఈ సందర్భంగా భద్రాచలం డీఎస్పీ ఎం.అరుణ్‌కుమార్ మాట్లాడుతూ.. ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నిరుద్యోగులను నమ్మించి డబ్బులు వసూలు చేసే వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇలాంటి మోసాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్, బెట్టింగ్ యాప్‌లు, అక్రమ ఆన్‌లైన్ గేమింగ్ ప్లాట్‌ఫారమ్‌లకు దూరంగా ఉండాలని సూచించారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించవచ్చనే ఆశతో బెట్టింగ్‌కు ఆకర్షి తులై చాలామంది కష్టార్జితాన్ని కోల్పోతున్నారని హెచ్చరించారు. నష్టపోయిన డబ్బును తిరిగి సంపాదించాలనే ఉద్దేశంతో మరింత పెట్టుబడి పెట్టి ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉంద న్నారు. గుర్తుతెలియని వ్యక్తులు పంపే లింకులు, యాప్‌లు, సోషల్ మీడియా ప్రకటనలను నమ్మవద్దని, అనుమానాస్పద లింకుల ద్వారా డబ్బులు డిపాజిట్ చేయమని కోరితే వెంటనే పోలీసులకు సమాచారం

# ఎస్ఐఆర్ నోటీసుల జారీ ప్రక్రియ మరో 5 రోజుల్లో పూర్తి



**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**మ్యాపింగ్ లేని, అనామలీస్ ఉన్న ఓటర్లకు నోటీసులు జారీ**

**నోటీసు జారీ చేసిన 7 రోజుల అనంతరం నిబంధనల ప్రకారం విచారణ**

**హియరింగ్ అనంతరం డేటా ఎంట్రీలో ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్తలు**

**ఎస్ఐఆర్ పై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి నిర్వహించిన వీడియో సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**ఖమ్మం కలెక్టరేట్ సెప్టెంబర్07: (ప్రభాతవార్త)**

ఎస్ఐఆర్ నోటీసుల జారీ ప్రక్రియను మరో 5 రోజుల్లో పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ తెలిపారు. రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా నోటీసుల జనరేషన్, జారీ, విచారణలు, డేటా నమోదు తదితర అంశాలను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో సమీక్షి ంచారు. ఖమ్మం కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతి, జనరేట్ చేసిన నోటీసులు, ఓటర్లకు నోటీసుల జారీ, నిర్వహించిన విచారణల వివరాలను సమీక్షి ంచి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. మాట్లాడుతూ ఎస్ఐఆర్ నోటీసుల జారీ ప్రక్రియను మరో 5 రోజుల్లో పూర్తి చేస్తామని, జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా గుర్తించిన 1.75 లక్షల ఓటర్లకు సంబంధించి ఇప్పటివరకు 1.40 లక్షల నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. మిగిలిన నోటీసుల జనరేషన్, సంబంధిత ఓటర్లకు నోటీసుల జారీ ప్రక్రియను మరో ఐదు రోజుల్లో పూర్తి చేస్తామని, ఇప్పటి వరకు సుమారు 20 వేల విచారణలు పూర్తి చేసినట్లు తెలిపారు. ఎటువంటి మ్యాపింగ్ లేని ఓటర్లు, అనామలీస్ ఉన్న ఓటర్లకు సంబంధించి నోటీసులు తప్పనిసరిగా జనరేట్ చేసి, సంబంధిత ఓటర్లకు జారీ చేస్తున్నట్లు, ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం నోటీసు జారీ చేసిన అనంతరం కనీసం ఏడు రోజుల వ్యవధి ఉండేలా చూసి విచారణ నిర్వహిస్తున్నట్లు, విచారణ ప్రక్రియను నిబంధనల మేరకు పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, కలెక్టరేట్ ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ ఎం.ఏ. రాజు, డిటి అన్సారీ,

## పారిశ్రామిక, వాణిజ్య రంగాలు మరింత పురోగతి

**జిల్లా ప్రజల చిరకాల స్వప్నం సాకారం దిశగా అడుగులు**

**గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టుతో సమగ్ర ప్రగతి స్థలాల సమగ్ర పరిశీలన వేగవంతం శుభపరిణామం**

**కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**

గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటుతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధిస్తుందని, వాణిజ్య, పారిశ్రామిక, పర్యాటక రంగాలు కొత్త పుంతలు తొక్కుతాయని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా అన్నారు. కొత్తగూడెం పరిసర ప్రాంతాల్లో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి సంబంధించి ముందస్తు సాధ్యాసాధ్యాల అధ్యయనం కోసం ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) మల్టీ డిసిప్లినరీ బృందం సోమవారం జిల్లాకు చేరుకుంది. ఈ సందర్భంగా సుజాతనగర్, చుంచుపల్లి మండలాల్లోని పలు ప్రాంతాల్లో విమానాశ్రయ నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాలను అధికారుల బృందం క్షేత్రస్థాయిలో విస్తృతంగా పరిశీలించింది. ఏఏఐ బృందంతో కలిసి కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా ప్రతిపాదిత భూములు, సరిహద్దులు, రవాణా సౌకర్యాలను క్షుణ్ణంగా పరిశీలించారు, తొలుత పుష్పగుచ్ఛాన్ని అందించి స్వాగతం పలికారు. పరిశీలన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వ సహకారంతో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేసిన కృషి ఫలించిందని అందులోభాగంగానే జిల్లా ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు దిశగా కేంద్ర సాంకేతిక బృందం రాక కీలకమైన అడుగని పేర్కొన్నారు. విమానాశ్రయ రాకతో మారుమూల ఏజెన్సీ, పారిశ్రామిక ప్రాంతానికి మెరుగైన కనెక్టివిటీ లభించడమే కాకుండా స్థానిక యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. రెవెన్యూ, సర్వే అధికారులు సమగ్ర భూ వివరాలు, నివేదికలను ఏఏఐ బృందానికి పూర్తిస్థాయిలో అందించాలని కోరారు. ఎయిర్‌పోర్ట్ నిర్మాణం సాకారమయ్యేందుకు అవసరమైన అన్ని రకాల సాంకేతిక, పరిపాలనా అనుమతులను వేగవంతం చేయాలని ఆయన ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు బోయిన విజయ్ కుమార్, దుర్గయ్య, దాసరి శ్రీనివాస్, నాయకులు ఎండి యూసుఫ్, గడ్డం సతీష్కుమార్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ బిడ్డ శిరీష హత్యకు నిరసనగా హోరెత్తిన ఆటో ర్యాలీ.. శిరీష చట్టం తేవాలని డిమాండ్!

**కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆదివాసీలంటే చిన్న చూపా?**

**నిందితుడికి ఉరిశిక్ష విధించాలి**

**ములకలపల్లి సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**



హైదరాబాద్ తుక్కుగూడలో దారుణ హత్యకు గురైన నర్సు ఊకే శిరీషకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ములకలపల్లి మండలం చౌటిగూడెం ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆదివాసీ నాయకులు నిరసన జ్వాలలు ఎగిసిపడ్డాయి. చౌటిగూడెం గ్రామానికి చెందిన ఆటో యూనియన్ నాయకులు తమ సొంత ఖర్చులతో 24 ఆటోల వెనుక శిరీష ఫోటో స్టిక్కర్లు ఏర్పాటు చేసి, ములకలపల్లి నుండి చౌటిగూడెం వరకు భారీ ఆటో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ పొడవునా ప్రభుత్వం, నిందితుడి వైఖరికి వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అమాయక ఆదివాసీ బిడ్డ శిరీష దారుణంగా హత్యకు గురైతే కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు చిన్న చూపు చూస్తోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఏ ఇంటి ఆడ బిడ్డకు కూడా ఇలాంటి దుస్థితి రాకూడదంటే, మహిళల రక్షణ కోసం ప్రభుత్వం వెంటనే "శిరీష చట్టం" తీసుకురావాలని డిమాండ్ చేశారు. దారుణానికి ఒడిగట్టిన నిందితుడికి తక్షణమే ఉరిశిక్ష విధించాలని, బాధితు రాలి కుటుంబానికి పూర్తి న్యాయం జరిగే వరకు విశ్రమించేది లేదని స్పష్టం చేశారు. ఆదివాసీలందరూ ఐక్యంగా ఉద్యమిస్తేనే ఈ ప్రభుత్వం మెడలు వంచి న్యాయం సాధించగలమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్, ఆదివాసీ నాయకులు మిడియం మహేష్, కుర్సం వెంకటేష్, తాటి వినయ్, బొర్రా గణేష్, బైట ప్రశాంత్, సున్నం శేఖర్, గడ్డం శివ, సోయం కిరణ్, బొర్రా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఎమ్మెల్యేలపై పోలీసుల ప్రవర్తన దుశ్శాసన పర్వమే

**మాజీ ఎమ్మెల్యే చంద్రావతి ఆగ్రహం**

**ప్రజల పక్షాన మాట్లాడటమే పాపమా?**

వైరా టౌన్ సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త)



అసెంబ్లీ సాక్షిగా మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డిల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు తీవ్ర అవమానకరమని వైరా మాజీ ఎమ్మెల్యే బాణోత్ చంద్రావతి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనను ‘దుశ్శాసన పర్వం'గా భావిస్తున్నామని అన్నారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో పోలీసుల ప్రవర్తనను ఆమె తీవ్రంగా ఖండించారు. ప్రతిపక్ష మహిళా ఎమ్మెల్యేలు ప్రజల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించడం తప్పా? ప్రజల పక్షాన మాట్లాడటమే వారు చేసిన పాపమా? అని ప్రశ్నించారు. మహిళా ఎమ్మెల్యేలని కూడా చూడకుండా పోలీసులు జుట్టు పట్టుకుని లాగడం, తోసేయడం అత్యంత దారుణమని పేర్కొన్నారు. ఈ క్రమంలో వారు అసెంబ్లీ గ్రిల్స్ పై పడే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఈ ఘటన కేవలం ఇద్దరు మహిళా ఎమ్మెల్యేలకు జరిగిన అవమానం కాదని, రాష్ట్రంలోని మహిళలందరికీ జరిగిన అవమానంగా భావిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతిపక్షానికి ఉన్న హక్కులను కాలరాస్తూ, ప్రశ్నించే గొంతులను అణచివేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ వైఫల్యాలు, ప్రజా సమస్యలు బయటకు రాకుండా ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ప్రజల తరఫున ప్రశ్నించే వారిని అడ్డుకోవడం ద్వారా సమస్యలు పరిష్కారం కావని, ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని అన్నారు. సమయం వచ్చినప్పుడు ప్రజలే తగిన సమాధానం చెబుతారని ఆమె హెచ్చరించారు.




## ఎమ్మెల్సీ తాత మధు రాజీనామా చేయాలి:కట్ల

వైరా టౌన్ సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త)

శాసనసభాపతి పట్ల అవమానకరంగా మాట్లాడిన ఎమ్మెల్సీ తాత మధు తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని, క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. అంతేకాకుండా నైతిక బాధ్యత వహిస్తూ తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలని కోరారు. శాసనసభాపతిని అవమానించేలా మాట్లాడటం బీఆర్ఎస్ నేతల అహంకారానికి నిదర్శనమని వారు విమర్శించారు. అధికారం కోల్పోయిన అహంతోనే బీఆర్ఎస్ నాయకులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ నిరసన తెలిపే హక్కు ఉందని, అయితే శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించడం సరికాదని పేర్కొన్నారు. శాసనసభలో ప్రజా సమస్యలను ప్రస్తావించేందుకు అవకాశం ఉన్నప్పటికీ రోడ్లపై ధర్నాలు, ఆందోళనలు చేయడం కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమేనని విమర్శించారు. ప్రధాన ప్రతిపక్ష నేతతో పాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ప్రజా సమస్యలపై చర్చించాలనే చిత్తశుద్ధి లేదని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో శాసనసభాపతి పదవికి ఉన్న గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ప్రజాప్రతినిధిపై ఉందని కట్ల రంగారావు అన్నారు.

# వినాయక చవితి ఉత్సవాల్లో డీజేలకు అనుమతి లేదు

వైరా టౌన్ సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త)




వైరా మున్సిపాలిటీ మరియు మండల పరిధిలోని రానున్న వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు సోమవారం డీజే నిర్వాహకులతో స్థానిక పోలీస్ స్టేషన్ లో సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భముగా ఎస్సై మాట్లాడుతూ మండప నిర్వాహకుల మాటలు నమ్మి ఇతర మండలాల నుండి ఎవరైనా డీజే లు తెచ్చిన వాటిని సీజ్ చేసి నిర్వాహకులు, మరియు డీజే యజమానులపై కేసులు నమోదుచేస్తామని. ఈ సందర్భంగా డీజే యజమానులనీ స్థానిక తహసీల్దార్ ఎదుట 6 నెలల వరకు సత్ప్రవర్తన కొరకు బైండోవర్ చేస్తున్నట్లు తెలిపారు. వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసే మండపాలు, విగ్రహాల ఊరేగింపుల సమయంలో డీజే సౌండ్ సిస్టమ్స్ కు ఎలాంటి అనుమతి లేదని ఎస్సై స్పష్టం చేశారు. డీజేలు ఏర్పాటు చేసి అధిక శబ్దంతో ప్రజలకు ఇబ్బందులు కలిగించడం, శబ్ద కాలుష్యానికి కారణం కావడం, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించడం వంటి చర్యలను సహించబోమని తెలిపారు. వినాయక మండపాల నిర్వాహకులు పోలీసుల సూచనలు, ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అనుమతి లేకుండా డీజేలు ఏర్పాటు చేయడం లేదా నిబంధనలు ఉల్లంఘించడం జరిగితే సంబంధిత నిర్వాహకులు, డీజే యజమానులు మరియు నిర్వాహకులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే మండపాల వద్ద విద్యుత్ భద్రత, అగ్ని ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియంత్రణ, భక్తుల భద్రత తదితర అంశాల్లో నిర్వాహకులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలకు ప్రతీకగా నిలవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని వైరా ఎస్సై పుష్పాల రామారావు విజ్ఞప్తి చేశారు.

## ఇచ్చిన హామీలను నెరవేర్చలేని కాంగ్రెస్ ప్రభుత్వం :బిఆర్ఎస్

వైరా టౌన్ సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త)



ఇచ్చిన హామీలను నెరవేర్చలేని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని. ఈ ప్రభుత్వాన్ని ప్రజలు విస్మరించాలని మాజీ శాసనసభ్యులు బానోత్ చంద్రావతి అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో విజ్ఞాపన పత్రాన్ని బిఆర్ఎస్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా చంద్రావతి మాట్లాడుతూ కాంగ్రెస్ వెయ్యి రోజుల విఫల పాలనపై టిఆర్ఎస్ నిరసన కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల కేంద్రాల్లో కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీల అమలుపై వినతి పత్రాన్ని అందజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కట్ట కృష్ణార్జున రావు, బాణాల వెంకటేశ్వరరావు, షేక్ లాల్ మొహమ్మద్, కామినేని శ్రీనివాసరావు, వార్డు కౌన్సిలర్ చిలక చిన్న కోటయ్య, తిరుపతి శ్రీను, బానోత్ సక్కుబాయి, అప్పం సురేష్, గుజ్జర్లపూడి దేవరాజ్, వేముల శివకృష్ణ, అయినాల కనక రత్నం, షేక్ సైదా, ఏదులూరి శ్రీను, బట్ట భద్రయ్య, సత్యానందం పాల్గొన్నారు.

## ప్రతి ఇంట మొక్క, ప్రాణావాయువు



కారేపల్లి సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

గ్రామం లోప్రతి ఇంట్లో ఒక మొక్క నాటి గ్రామాన్ని హరితమయముగా చేయడం, లక్ష్యం గా పనిచేస్తామని భాగ్యనగర్ తండా సర్పంచ్ బానోత్ హీరాలాల్.. అన్నారు, సింగరేణి మండల పరిధిలోని భాగ్యనగర్ తండా పంచాయతీలో సోమవారం ప్రతి ఇంటికి మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ప్రజలు ప్రతి ఒక్కరు కూడా తమ ఇండ్లలో మొక్కలు పెంచడం ద్వారా ఆక్సీజన్ సృష్టించిన వారు అవుతారని, అన్నారు. అందరు బాధ్యత గామొక్కల్ని పెంచుకోవాలని, మొక్కలు అన్నివిధాలా ఉపయోగ పడాలనే ఉద్దేశం తో అన్ని విధాలుగా ప్రయోజనం చేకూర్చే జామ, నిమ్మ మొక్కలను మంచి హైబ్రిడ్ రకలను, తెప్పించి ఉచితంగా పంపిణి చేస్తునట్టు తెలిపారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్, వార్డ్ సభ్యులు గాంధీ, నాయకులు భూక్యా సక్రియ, బానోత్ మోతిలాల్, అశోక్, నరేష్, పంచాయతీ సిబ్బంది నంద, హేంచంద్, గణేష్, రాధా, రమేష్, రాకేష్, చరణ్, రాందాస్..తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ అవార్డు అధ్యాపకుడికి సన్మానం

కారేపల్లి, సెప్టెంబర్ 7: ప్రభాత వార్త

ప్రభత్వ జూనియర్ కళాశాల చరిత్ర అధ్యాపకుడు తమ్మిశెట్టి శ్రీనివాస్ రావ్ రాష్ట్ర స్థాయి ఉత్తమ అధ్యాపకుడిగా ఎన్నికై అవార్డు అందుకున్న సందర్భంగా కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ఆయనను సోమవారం ఘనంగా సన్మానించారు. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ఈ అవార్డు తనకు ఆనందాన్నిచ్చిందని, ఇకపై మరింత బాధ్యతగా పనిచేస్తానని కృతజ్ఞతలు తెలిపారు.

## మాజీ సీఎం కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం

కారేపల్లి: సెప్టెంబర్7 ప్రభాతవార్త

అసెంబ్లీ స్పీకర్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత, అవమానకర వ్యాఖ్యలను సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూరి రాంబాబు తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. మండల కేంద్రమైన కారేపల్లి లో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి బి ఆర్ఎస్ నేత కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రాంబాబు మాట్లాడుతూప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత గౌరవప్రదమైన పదవుల్లో ఒకటైన అసెంబ్లీ స్పీకర్ పదవిని కించపరిచే విధంగా మాట్లాడటం బీఆర్ఎస్ నాయకుల అహంకారానికి, బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగబద్ధమైన పదవుల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ప్రజాప్రతినిధిపై ఉందని స్పష్టం చేశారు. అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఘటనను తీవ్రంగా ఖండించి, ఎమ్మెల్సీ తాతా మధుపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ఆయనను వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధులు ప్రజాస్వామ్య విలువలకు అనుగుణంగా హుందాతనంతో వ్యవహరించాలని, భవిష్యత్తులో రాజ్యాంగబద్ధమైన పదవులపై ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు . అనంతరం కాంగ్రెస్ నేతలు స్థానిక పోలీస్ స్టేషన్కు వెళ్లి ఎమ్మెల్సీ తాత మధు పై కేసు నమోదు చేయడంతో పాటు చర్యలు తీసుకోవాలనికోరుతూ కారేపల్లి ఎస్ఐ వైరు గోపికి ఫిర్యాదు చేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ధారావత్ బద్రు నాయక్ సీనియర్ నాయకులు అడ్డగోడు ఐలయ్య గుడిపూడి తిరుమలరావు సురేందర్ మనీ ఆర్ తాజుద్దీన్ కారేపల్లి టౌన్ ప్రెసిడెంట్ పొలగాని శ్రీనివాస్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు భూక్య రంజిత్ కుమార్ భాగ్యనగర్ తండా సర్పంచ్ భానోత్ హిరాలాల్ రేకులగూడెం గ్రామ సర్పంచ్ మోతి వీరస్వామి అబ్బాయి గూడెం గ్రామ సర్పంచ్ దండు ప్రవీణ్ గేట్ కారేపల్లి గ్రామ సర్పంచ్ పూసం ఎల్లయ్య సూర్య తండ గ్రామ సర్పంచ్ భానోత్ రాందాస్ నాయక్ దారావత్ వినోద్ గుగులోతు భీముడు హర్ష నాయక్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



వైరా టౌన్ సెప్టెంబర్ 7 (ప్రభాత వార్త)

వైరా మున్సిపాలిటీ 15వ వార్డులోని అయ్యప్పగుడి నుంచి వేద పాఠశాల వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ, వార్డు కౌన్సిలర్ నల్లమోతు శైలజతో కలిసి శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ చంద్రకళ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించినట్లు తెలిపారు. దశలవారీగా అన్ని వార్డుల్లో రోడ్ల నిర్మాణ పనులు చేపట్టి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ శ్రీమణ్య, కాంట్రాక్టర్ జగన్మోహన్, స్థానికులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# స్పీకర్‌పై తాతా మధు అనుచిత వ్యాఖ్యలు ఖండించిన ఎమ్మెల్యే

**సత్తుపల్లి సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**

తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ తీవ్రంగా ఖండించారు.స్పీకర్ పదవి ఏ ఒక్క పార్టీకి, వ్యక్తికి సంబంధించినది కాదని,అది శాసనసభ గౌరవానికి, ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రతీక అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్నస్పీకర్‌ను కించపరిచేలా మాట్లాడటం ప్రజాస్వామ్య విలువలను అవమానించడమేనన్నారు.



రాజకీయంగా విభేదాలు ఉండొచ్చని, కానీ రాజ్యాంగబద్ధమైన పదవుల గౌరవాన్ని కించపరిచేలా వ్యక్తిగత దూషణలు, అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని స్పష్టం చేశారు.స్పీకర్‌ను అవమానించడం అంటే శాసనసభ గౌరవాన్ని, ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించడమే" అని ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ అన్నారు.తాతా మధు తన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని తెలంగాణ శాసనసభ స్పీకర్‌కు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.

## పామాయిల్ ఫ్యాక్టరీ పనులు పరిశీలించిన రాష్ట్ర ప్లాంట్స్ అండ్ ప్రాజెక్టు మేనేజర్

**సత్తుపల్లి సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**

సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని ఏంసూరు మండలం కల్లూరుగూడెం గ్రామంలో రూ 115 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో అధునాతన టెక్నాలజీతో నూతనంగా నిర్మిస్తున్న పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులను రాష్ట్ర ఆయిల్ పేడ్ ప్లాంట్స్ అండ్ ప్రాజెక్టు మేనేజర్ ఎన్ శ్రీకాంత్ రెడ్డి సోమవారం పరిశీలించారు. ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ లా సౌజన్యంతోరాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కృషి పట్టుదలతో మంజూరు చేయించిన ఈ పామాయిల్ ఫ్యాక్టరీ దాదాపు40 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న ఫ్యాక్టరీ తోలిత గంటకు 15 టన్నుల సామర్థంతో గానుగ ఆడటానికి అధికారులు డిజైన్ చేసి నిర్మిస్తున్నారు. ఫ్యాక్టరీ పూర్తిస్థాయిలో దసరా పండగ పర్వదినం నాటికి రైతులకు అందుబాటులోకి తీసుకో రావాలని పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఫ్యాక్టరీ ఇంచార్జ్ పవన్ కుమార్ కు, ప్లాంట్స్ ప్రాజెక్టు మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి సూచించారు. ఫ్యాక్టరీ ఆవరణలో ఇప్పటికే మెకానికల్, సివిల్ పనులు, 90 శాతం వరకు పూర్తి అయ్యాయని, ఫ్యాక్టరీ ఆవరణలో రోడ్స్ , డ్రైన్స్, సివిల్ పనులు 10!! మిగులు ఉన్నాయని వీటిని కూడా అతి త్వరలోనే పూర్తి చేస్తామని ఫ్యాక్టరీ ఇంచార్జ్ పవన్ కుమార్, మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి కి వివరించారు.



## మాజీ ఎమ్మెల్యే సండ్ర పరామర్శ

**పెనుబల్లి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త**



మండల పరిధిలోని ఎడ్ల బంజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ ఎడ్ల సుబ్బారావు ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు వెంకట వీరయ్య సోమవారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. సుబ్బారావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సండ్ర వెంట బీఆర్ఎస్ నాయకులు కనగాల వెంకటరావు, చెక్కిలాల లక్ష్మణరావు, చెక్కిలాల మోహన్ రావు ,పి.వి.రామారావు, చెలికానీ నీలాద్రిబాబు, వీయన్న బాబు, మందడపు అశోక్ కుమార్, చలపతిరావు, కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ విద్యుత్ కోత తో పాటు గృహ విద్యుత్ కు కూడా మొదలైన కోత

**పెనుబల్లి,సెప్టెంబర్7,ప్రభాతవార్త:** గత కొన్నాళ్లుగా వ్యవసాయ విద్యుత్తు సరఫరా కేవలం 8 నుండి 10 గంటలు మాత్రమే విద్యుత్ సరఫరా చేస్తుండగా సోమవారం గత పది సంవత్సరాలుగా గృహ విద్యుత్తులో నిరంతరాయంగా సరఫరా చేస్తున్నటువంటి విద్యుత్ సంస్థ సోమవారం తెలంగాణ ఆవిర్భావానికి ముందు ఉన్నటువంటి కరెంటు కోతలు గుర్తుచేసేలా సోమవారం సాయంత్రం 6గంటల50 నిమిషాల నుండి ఏడు గంటల యాభై నిమిషాల వరకు 1 గంటపాటు గృహ విద్యుత్ కు కోత పెట్టారు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత ప్రకృతి విపత్తులో వలన తప్ప కరెంటు కోతలు లేని తెలంగాణలో నేడు గంట పాటు గృహ విద్యుత్ కరెంటు కోత పెట్టడంతో మండల ప్రజలు అనేక రకాలుగా చర్చించుకుంటున్నారు.

# అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ నేతల అరెస్టుపై సత్తుపల్లిలో గులాబీ దండు నిరసన

### నిరసన ర్యాలీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సండ్ర

**సత్తుపల్లి సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**

తెలంగాణ అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల పట్ల పోలీసుల వ్యవహారశైలిని నిరసిస్తూ సత్తుపల్లిలో బీఆర్ఎస్ శ్రేణులు సోమవారం ఆందోళన చేపట్టాయి. మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సండ్ర వెంకట వీరయ్యఆధ్వర్యంలో నల్ల కండువాలు, నల్ల జెండాలతో జీవీ మాల్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు నిరసనర్యాలీ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలుచేశారు.అసెంబ్లీకి నల్ల టీషర్టులు ధరించి వెళ్లిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులను పోలీసులు అడ్డుకోవడం, పలువురు నేతలను అదుపులోకి తీసుకోవడాన్ని సండ్ర వెంకట వీరయ్య తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో ప్రజా సమస్యలను ప్రశ్నించడం ప్రతిపక్షం హక్కు అని, ప్రశ్నించే గొంతును అడ్డుకోవడం సరికాదని అన్నారు.మహిళా ఎమ్మెల్యేల పట్ల కూడా



పోలీసులు వ్యవహరించిన తీరుపై బీఆర్ఎస్ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కేటీఆర్, హరీశ్‌రావు తదితర నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్న ఘటనపై బీఆర్ఎస్ రాష్ట్ర వ్యాప్తంగానిరసనలకు పిలుపునిచ్చింది. పార్లమెంట్‌లో నల్ల దుస్తులతో నిరసన తెలిపే హక్కు ఉంటే.. తెలంగాణ అసెంబ్లీలో బీఆర్ఎస్ప్రజాప్రతినిధులకు అదే హక్కు ఎందుకు ఉండకూడదు?" అని సండ్ర ప్రశ్నించారు. ప్రజా సమస్యలను అసెంబ్లీ వేదికగా లేవనెత్తడం ప్రతిపక్ష బాధ్యత అని, ప్రతిపక్ష నేతలను అడ్డుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 13 డిక్లరేషన్లు, 420 హామీల అమలుపై ప్రజల్లో అనేక ప్రశ్నలు ఉన్నాయని సండ్ర వెంకట వీరయ్యఅన్నారు.మహిళలకు నెలకు రూ.2,500, యువతకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, మెగా డీఎస్సీ, జాబ్ క్యాలెండర్, విద్యార్థులకు స్కూటర్లు, కల్యాణలక్ష్మి షాదీ ముబారక్‌లో తులం బంగారం, అర్హులైన పేదలకు ఇళ్లు తదితర హామీలను ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పోరాటం ఆగదని సండ్ర వెంకట వీరయ్య స్పష్టం చేశారు. అసెంబ్లీ నుంచి గ్రామస్థాయి వరకు ప్రజల గొంతుకగా గులాబీ జెండా నిరంతరం పోరాడుతుందని అన్నారు.అనంతరం ప్రజల నుంచి సేకరించిన వివిధ సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను ప్రజావాణిలో అధికారులకు సండ్ర వెంకట వీరయ్య సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరుఉమామహేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపుడి మహేష్, బిఆర్ఎస్ నాయకులు ఎస్ హరి కృష్ణారెడ్డి, వల్లభనేని పవన్, మల్లూరు అంకంరాజు, ఎస్.కె రఫీ, వీరపనేని రాధికా బాబి, అద్దంకిఅనిలు, రఘు, తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరైన వారిలో ఉన్నారు.




## ఎమ్మెల్సీ తాత మధు పై పోలీస్ స్టేషన్ లో కాంగ్రెస్ శ్రేణులు ఫిర్యాదు

**సత్తుపల్లి సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**



అసెంబ్లీ సమావేశంతొలి రోజున సభ వెలుపల బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రవర్తించిన తీరు అత్యంత బాధ్యతారాహిత్యంగా, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా ఉందని అంతేకాకుండా దళిత సభాపతి గడ్డం ప్రసాద్ పై అనుచితమైన, దుర్భాషలతో వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండించిన సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సత్తుపల్లి పోలీస్ స్టేషన్ లో తాత మధు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి సీఐ తుమ్మలపల్లి శ్రీహరి కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహానా కమల్ పాషా, పట్టణ శాఖ అధ్యక్షుడు గాదె చెన్నారావు ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు మహమ్మద్ కమల్ పాషా, దామెర రమేష్, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షుడు అరవపల్లి సందీప్ గౌడ్, తదితరులు కలిసి సిఐ కు ఫిర్యాదు చేశారు.

## స్పీకర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలి

**కల్లూరు, సెప్టెంబర్ 07, ప్రభాతవార్త**



తాత మధు స్పీకర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోట్రు అర్జున్ రావు అన్నారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో స్పీకర్ పదవికి ఎంతో గౌరవం, హుందాతనం ఉంటుంది. అలాంటి అత్యున్నత పదవిలో ఉన్న వ్యక్తిపై బాధ్యతారహితంగా, అవమానకరంగా వ్యాఖ్యలు చేయడం ఏమాత్రం సమర్థనీయం కాదు అన్నారు. రాజకీయ విమర్శలు చేయడం వేరు.. వ్యక్తిగతంగా కించపరిచేలా మాట్లాడటం వేరు. హద్దులు దాటి మాట్లాడితే ప్రజలు చూస్తూ ఊరుకోరు అన్నారు. స్పీకర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని, బహిరంగంగా క్షమాపణ చెప్పాలి అని ఆయన డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజాస్వామ్య పద్ధతిలో తాత మధు వ్యాఖ్యలకు తగిన సమాధానం చెప్పడానికి కాంగ్రెస్ శ్రేణులు సిద్ధంగా ఉన్నాయన్నారు.

## ప్రజావాణిలో వినతి పత్రాలు సమర్పించిన బి.ఆర్ఎస్ నాయకులు

**కల్లూరు, సెప్టెంబర్ 07, ప్రభాతవార్త**



బిఆర్ఎస్ పోరుబాట కార్యక్రమంలో బాగంగా కల్లూరు లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్ కి కల్లూరు మున్సిపాలిటీ మరియు మండలంలోని పలు గ్రామాలకు సంబంధించిన సమస్యలపై కల్లూరు మండల బి ఆర్ ఎస్ శ్రేణులు. వినతి పత్రాలు సమర్పించారు. పలువురు కౌన్సిలర్ లు, సర్పంచ్ లు, పట్టణ మరియు మండల బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మధును ఎమ్మెల్సీ పదవి నుండి సస్పెండ్ చేయాలి



**తిరుమలాయపాలెం ప్రభాతవార్త సెప్టెంబర్ 7.**

అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాత మధును వెంటనే ఎమ్మెల్సీ పదవి నుండి సస్పెండ్ చేయాలని తిరుమలయపాలెంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొప్పుల అశోక్ నాయకులు రహదారిపై బైఠాయించి ధర్నా నిర్వహించారు తాతా మధు దిష్టిబొమ్మను దహనం చేసి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అశోక్ మాట్లాడుతూ మధు ఎమ్మెల్సీ పదవిలో ఉండి స్పీకర్ గడ్డం ప్రసాద్ పై బూతు పురాణంతో మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు మూడు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో రేవంత్ రెడ్డి పాలన పేద ప్రజలకు అందిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేకనే కేటీఆర్ హరీష్ రావు ఎమ్మెల్సీ తాత మధు మతిస్థిమితం కోల్పోయి దిగజారి మాట్లాడుతున్నారని స్పీకర్ కి క్షమాపణలు చెప్పాలని లేనియెడల బిఆర్ఎస్ పార్టీ లీడర్లను తిరగనీయబోమని ఎమ్మెల్సీ ఇంటిని కూడా ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉన్నం రాజశేఖర్ , సామా శ్రీనివాసరెడ్డి మండల ఉపాధ్యక్షులు , పొట్ల కిరణ్ , పత్తి నాగేశ్వరరావు , షేక్ షకీల్ పాషా వీరదాసు వినోద , వీరెల్లి రమేష్ , చుంచు కోటయ్య, రామనబోయిన నరసయ్య షేక్ నాగులు మీరా గార్లపాటి వెంకన్న మద్ది వెంకటేశ్వర్లు ఏనుగంటి కృష్ణ గొళ్ళ లింగయ్య యాదవ్ నల్లబెల్లి లింగన్న బోడ చంద్రు దేవా బిక్షం మాగి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## ఆమ్ ఆద్మీ పార్టీనాయకుడు శ్రీనివాస్ అరెస్ట్

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలో హోమ్ మంత్రి పదవిని వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నుండి తొలగించి ప్రత్యేకంగా నియమించాలని ఆమ్ ఆద్మీ పార్టీ రా ష్ట్రనాయకుడు పసుమర్తి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. అమ్ ఆద్మీ పార్టీ పిలుపు మేరకు సోమవారం అసెంబ్లీ ముట్టడికి నేలకొండపల్లి నుండి పసుమర్తి శ్రీనివాస్ వెళుతుండగా స్థానిక పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ తరలించారు.

## ప్రజావాణి కి స్పందన కరువు



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :**

మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కి స్పందన కరువైంది. అధికార యంత్రాంగం అంతా ఉదయం నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు వేచి చూసిన ఆర్జీదారులు కానరావటం లేదు. నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో ఖాళీగా ఉన్న ఆధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కాంగ్రెస్ నాయకులు రాయపూడి నారాయణ రావు దరఖాస్తును అందించారు. చెరువుమాధారం గ్రామానికి చెందిన శ్రీనివాస్ అనే రైతు తన పొలం హద్దులు చూపాలని ఆర్జీ ని అందించారు. కేవలం ఈ రెండు దరఖాస్తులు మాత్రమే ప్రజావాణిలో అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యం.యర్రయ్య, తహశీల్దార్ పి.రాంప్రసాద్, మండల విద్యాశాఖాధికారి . బీ.చలపతిరావు, పంచాయతీ అధికారి యం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ మధుసూదన్ పై చర్యలు తీసుకోవాలి

**నేలకొండపల్లి సెప్టెంబర్ 7 ప్రభాతవా ర్త**

రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై ఎమ్మెల్సీ తాతా మధుసూధన్ అహంకారంతో చేసిన అనుచిత వ్యాఖ్యల వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్ బొడ్డు బొందయ్య డిమాండ్ చేశారు. సోమవారం నేలకొండపల్లి నందు స్థానిక విలేకరులతో బొడ్డు బొందయ్య మాట్లాడుతూ ఎమ్మెల్సీ తాత మధుసూదన్ దళిత జాతికి క్షమాపణ చెప్పాలన్నారు. స్పీకర్ పదవి ఏ ఒక్క పార్టీకి, వ్యక్తికి సంబంధించినది కాదని,.అది శాసనసభ గౌరవానికి, ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రతీక అని అని చెప్పారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న స్పీకర్‌ను కించపరిచేలా మాట్లాడటం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన చెప్పారు. ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ పై చర్యలు తీసుకొని పక్షంలో తాతా మధుసూదన్ ఇంటిని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో, ధర్నా



**నేలకొండపల్లి,సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:**

రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలన వైఫల్యాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ లోకి వెళ్తుండగా పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు సోమవారం నేలకొండపల్లి లోని పిఎస్ఆర్ సెంటర్ నందు రాస్తారోకో,ధర్నా ఆందోళన నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా వారు నినాదాలు చేశారు. పోలీసుల అక్రమ అరెస్టు చేసిన అరెస్టు వారు ఖండించారు. అక్రమంగా అరెస్టు చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, కోనాయిగూడెం గ్రామ సర్పంచ్ కోటి సైదారెడ్డి, తిరుమలాపురం గ్రామ సర్పంచ్ కమదన ప్రవీణ్, బిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, వెన్నబోయిన శీను, ఎండి వాజిద్, లింగం యలమంద, ఎస్.కే హుస్సేన్, కొండా కనకప్రసాద్, అనగాని నరసింహారావు, చాగంటి మధుసూదనరావు, కుండా శ్రీనివాసరావు, పగిడికత్తుల రాంబాబు, కుక్కల సామేల్, మాదాసు ఆదాం పాల్గొన్నారు.

## అక్రమంగా అరెస్టు చేసిన బిజెపి, బీజేవైఎం నాయకులను విడుదల చేయాలి



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:**

చలో అసెంబ్లీ కార్యక్రమం సందర్భంగా పోలీసులు అరెస్టు చేసిన బిజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలను ఎటువంటి షరతులు లేకుండా వెంటనే విడుదల చేయాలని నేలకొండపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ డిమాండ్ చేశారు. సోమవారం పైనంపల్లి గ్రామం నందు జరిగిన బిజెపి పార్టీ సమావేశంలో పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుందని విమర్శించారు. బిజెపి బిజెవైఎం నాయకులు ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతియుతంగా చేపట్టిన నిరసనలను అడ్డుకునేందుకు పోలీసులు హౌస్ అరెస్టులు, ముందస్తు నిర్బంధాలతో అణచివేయడం మంచి పద్ధతి కాదని ఆయన అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు, 22తి సహా ప్రజా సమస్యల పై ప్రశ్నించడం ప్రతిపక్ష పార్టీల బాధ్యతని అన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజెపి మండల ప్రధాన క కార్యదర్శులు మల్లెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, ఉపాధ్యక్షులు, పురాణం దివాకర్, కొండా హర్షవర్ధన్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు కందరబోయిన వెంకటరమణ, మండల కార్యదర్శి సురేపల్లి అనసూర్య, బిజెపి సోషల్ మీడియా ఇంచార్జి గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:**

శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై ఎమ్మెల్సీ తాతా మధుసూధన్ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సోమవారం ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ పై ఎమ్మెల్సీ తాత మధుసూదన్ చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని, చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ పై పోలీస్ స్టేషన్‌లో వారు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెన్నపూసల సీతారా ములు, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు బొడ్డు బొందయ్య, గోవిందరావు, బచ్చలకూరి నాగరాజు, వంగవీటి నాగేశ్వరరావు, రాయపూడి నవీన్, లక్కం ఏడుకొండలు, మైసా శంకర్, జెర్రిపోతుల సత్యనారాయణ, వల్లాల రాధాకృష్ణ, జెర్రిపోతుల అంజనీ, మామిడి వెంకన్న, కడియాల నరేష్, ఎడవల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




## కలెక్టర్ ఆదేశాలతో మట్టి అక్రమ తరలింపు పై మైనింగ్, రెవెన్యూ అధికారుల విచారణ

### మట్టి తీస్తే కేసులు నమోదు



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :**

ప్రభుత్వ భుములలో అక్రమంగా మట్టి తరలింపు పై ఎట్టకేలకు అధికార యంత్రాంగం కదిలింది. అప్పలనరసింహాపురం గ్రామం వద్ద గల ప్రభుత్వ భూము లలో ఉన్న మట్టి గుట్టల నుంచి అక్రమంగా మట్టి తరలింపు పై జిల్లా కలెక్టర్ సీరియస్ అయ్యారని సమాచారం. దీంతో స్పందించిన జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించారు. ఈ మేరకు మైనింగ్, ధైవిన్యూ అధికారులు సోమవారం అప్పలనరసింహాపురం గ్రామ వద్ద గల మట్టి తీసిన గుట్టలను పరిశీలించారు. సర్వే నెంబర్ 342 లో ఉన్న ప్రభుత్వ భూమిలో ఉన్న గుట్టలను ఎంత మేరకు తవ్వారు, ఎంత విస్తీరణం లో మట్టి ని తరలించారు అనే విషయాల పై కొలతలు తీసుకున్నారు. మట్టి ఎక్కడికి తరలించారు. అనే విషయాలను సానికులను అడిగి పంచనామా నిర్వహించారు. భారీ ఎత్తున మట్టి తరలింపును గుర్తించారు. ఈ మేరకు మైనింగ్ రాయల్టీ ఇన్సె పెక్టర్ నాగరాజు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆలస్యం మధుసూధనరావు లు గుట్టను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పలనరసింహాపురం లోని ప్రభుత్వ భూమిలో అక్రమంగా మట్టి ని తరలించిన విషయం పై కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణ చేపట్టామన్నారు. మట్టి తరలింపు ను గుర్తించినట్లు తెలిపారు. నివేదిక ను జిల్లా కలెక్టర్ కు అందించనున్నట్లు చెప్పారు. గుట్టపై మట్టి తవ్వకాలకు యంత్రాలు వస్తే వాటిని సీజ్ చేయటంతో పాటు, కేసులు నమోదు చేస్తామని వారు హెచ్చరించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాల పై బిఆర్ఎస్ నేతలు ఫిర్యాదు



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:**

రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల వైఫల్య పాలనలో ప్రజలకు ఇచ్చిన 420 హామీల మోసం పై సోమవారం నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయం నందు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు నేలకొండపల్లి ఎంపీడీవో యం. యర్రయ్య, డిప్యూటీ తహసీల్దార్ కనకం నరసింహారావుకు ఫిర్యాదు పత్రాన్ని అందచేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను, గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని, అర్హులైన పేద కుటుంబాలను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ 420 హామీలు, 13 డిక్లరేషన్లు, ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన నేటి వరకు అమలు చేయలేదని వారు చెప్పారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వారు నినాదాలు చేస్తూ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, కోనాయిగూడెం గ్రామ సర్పంచ్ కోటి సైదారెడ్డి, తిరుమలాపురం గ్రామ సర్పంచ్ కమదన ప్రవీణ్, బిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, వెన్నబోయిన శీను, ఎండి వాజిద్, లింగం యలమంద, ఎస్.కే హుస్సేన్, కొండా కనకప్రసాద్, కుండా శ్రీనివాసరావు, పగిడికత్తుల రాంబాబు, కుక్కల సామేల్, మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ కేసుల్లో.. కొత్త కోణం.!

**బాధితులే.. నిందితులా?**
**సైబర్ క్రైమ్ కేసుల్లో అసలు సూత్రధారులు ఎవరు?**
**అంతిమంగా లబ్ది దారులు ఎవరు..?**
**చైనా, కంబోడియా బెట్టింగ్ గ్యాంబ్లింగ్ తో కీలక సంబంధాలు ఉన్నాయా.?**
**కేసులో సంచలన ప్రశ్నలు!**
**రూ.280 కోట్లకు పైగా లావాదేవీలు జరిగిన ఖాతా,మరో ఖాతాలో రూ.90 కోట్లకు పైగా ట్రాన్సాక్షన్స్**
**అయినా ఆ ఖాతాల వెనుక ఉన్న అసలు వ్యక్తులపై దర్యాప్తు ఎందుకు సాగడం లేదు.?**

**ఖమ్మం క్రైమ్, ప్రభాత వార్త (శ్యామ్ నల్లి)**

దేశంలోనే సంచలనం సృష్టించే స్థాయిలో భారీగా జరిగినట్లు చెబుతున్న ఒక సైబర్ క్రైమ్ కేసు ఇప్పుడు అనేక అనుమానాలకు, ప్రశ్నలకు కేంద్రంగా మారింది. కేసులో అరెస్టయిన కొంతమంది వ్యక్తులు తాము అసలు నేరస్థులు కాదని, మోసపోయి తమ బ్యాంక్ ఖాతాలు వినియోగించుకున్న బాధితులమని ఆరోపిస్తున్న నేపథ్యంలో.. అసలు సూత్రధారులు ఎవరు? అనే ప్రశ్న తీవ్రంగా వినిపిస్తోంది.

ఈ కేసులో అత్యంత కీలకమైన అంశంగా చెబుతు న్నది భారీ స్థాయిలో జరిగిన బ్యాంకింగ్ లావాదేవీలు. ఒక వ్యక్తికి సంబంధించిన ఖాతాలో రూ.280 కోట్లకు పైగా, అతని తండ్రికి సంబంధించిన ఖాతాలో రూ.90 కోట్లకు పైగా లావాదేవీలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నా యి. ఈ లావాదేవీలు నిజంగా కేసు దర్యాప్తులో భాగమై తే, వాటి మూలం ఏమిటి? ఎక్కడి నుంచి డబ్బు వచ్చిం ది? ఎక్కడికి వెళ్లింది? ఎవరి ఆదేశాలతో ఖాతాలు వినియోగించబడ్డాయి? ఆ డబ్బు వెనుక ఉన్న అసలు లబ్ధిదారులు ఎవరు? అనే దర్యాప్తులో అత్యంత కీలకమైన ప్రశ్నలు. కానీ ఆరోపణల ప్రకారం, ఈ కీలకమైన ఖాతాలు, లావాదేవీల పూర్తి వివరాలు మీడి యాకు వెల్లడించబడలేదని, కేసు దర్యాప్తులో కూడా వాటి పాత్రపై తగిన స్థాయిలో చర్యలు కనిపించలేదని కొందరు ప్రశ్నిస్తున్నారు.

## రూ.280 కోట్ల ఖాతా.. అసలు దర్యాప్తు ఎక్కడ?

ఒక సైబర్ క్రైమ్ కేసులో వందల కోట్ల రూపాయల లావాదేవీలు బయటపడితే, సాధారణంగా దర్యాప్తు దృష్టి ఆ డబ్బు ప్రవాహం వెనుక ఉన్న వ్యక్తులు, సంస్థలు, మధ్యవర్తులు, ఖాతాదారులు, కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌పై ఉండాలి.అయితే ఈ కేసులో కేవలం కొన్ని ఖాతాలను ఉపయోగించిన వ్యక్తులను మాత్రమే నిందితులుగా చూపించి కేసును ముగించే ప్రయత్నం జరుగుతోందా? అనే అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. బాధితులుగా చెప్పుకుంటున్న కొందరు అరెస్టయిన వ్యక్తుల వాదన ప్రకారం, తమకు క్రిప్టో ట్రేడింగ్ లేదా ఇతర పెట్టుబడి అవకాశాల పేరుతో నమ్మ కం కల్పించి, తమ బ్యాంక్ ఖాతాలను ఉపయోగి ంచుకున్నారని చెబుతున్నారు.ఖాతాలు ఇచ్చిన వారినే నిందితులుగా చేయడం సరిపోతుందా? లేక ఆ ఖాతాల ను ఎవరు ఆపరేట్ చేశారు, డబ్బును ఎవరు నియం త్రించారు, అసలు లబ్ధిదారులు ఎవరు అనే దిశలో కూడా దర్యాప్తు జరగాల్సి న అవసరం ఉంది కదా.?

## ఖాతాల సేకరణ, నిర్వహణలో ఒక మహిళ పాత్రపై పలు అనుమానాలు.?

ఈ కేసులో మరో కీలకమైన ఆరోపణ ఒక మహిళ పాత్రకు సంబంధించినది. బాధితుల వాదన ప్రకారం, ఆమె అనేక మంది వ్యక్తులను సంప్రదించి వారి బ్యాంక్ ఖాతాలను సేకరించడం, వాటిని వినియోగించేందుకు ఒప్పించడం, ఖాతాల వివరాలను సంబంధిత వ్యక్తులకు చేరవేయడం, లావాదేవీల సమన్వయం చేయడం వంటి కార్యకలాపాల్లో కీలకంగా వ్యవహరించినట్లు ఆరోపణలు ఉన్నాయి.ఈ ఆరోపణలు నిజమని తేలితే, ఆమె పాత్ర కేవలం సాక్షి గా పరిమితం కాకుండా, ఖాతాల సేకరణ, వినియోగం, లావాదేవీల నిర్వహణలో మధ్యవర్తి లేదా సమన్వయకర్తగా ఉందా? అనే కోణంలో దర్యాప్తు చేయాల్సి ఉండగా కొందరు దర్యాప్తు అధికారులే ఆమెకు సహకరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.అయితే ఆరోపణల ప్రకారం, పోలీసులు ఆమె పాత్రను నిందితు రాలిగా కాకుండా కేవలం సాక్షి గా చూపించే ప్రయత్నం చేస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. ఆమె అనేక బాధితుల ఖాతాలను ఎలా సేకరిం చింది? ఎవరితో కలిసి పనిచేసింది? ఖాతాల వివరాలు ఎవరికి పంపింది? లావాదేవీలపై ఆమెకు ఎంత సమా చారం ఉంది? ఆమెకు ఆర్థిక ప్రయోజనం కలిగిందా? అనే ప్రశ్నలకు సమాధానాలు వెలుగులోకి రావాల్సి ఉంది. ఆమె పాత్రను ఉద్దేశపూర్వకంగా పక్కన పెడు తున్నా రా? లేక ప్రధాన నిందితులు చూపించిన దారినే పోలీ సులు అనుసరిస్తున్నారా?ఈ ప్రశ్నకు సమాధానం దర్యా ప్తు సంస్థల పారదర్శకతపైనే ఆధారపడి ఉంటుంది.

## క్రైమ్ సిండికేట్ ఫ్యామిలీ" ఎవరు?

ఈ కేసులో మరింత ఆసక్తికరంగా వినిపిస్తున్న మరో ఆరోపణ ఒక కుటుంబం చుట్టూ ఏర్పడిన క్రైమ్ సిండికేట్ గురించినది.కుటుంబ సభ్యుల ఖాతాల్లోనే వందల కోట్ల లావాదేవీలు జరిగాయని ఆరోపణలు ఉంటే, ఆ కుటుంబానికి చెందిన ప్రతి సభ్యుడి ఆర్థిక లావాదేవీలు, ఆస్తులు, కమ్యూనికేషన్లు, విదేశీ సంబంధాలు, వ్యాపార సంబంధాలు, డిజిటల్ ఫుట్‌ప్రింట్‌పై సమగ్ర దర్యాప్తు జరిగిందా? అన్నది ప్రజలకు తెలియాల్సి న అంశం.అదే సమయంలో, బాధి తుల ఖాతాలను సేకరించి వినియోగించడంలో ఆరోప ణలు ఎదుర్కొంటున్న మహిళ పాత్రను కూడా ఈ నెట్ వర్క్‌లో భాగంగా పరిశీలించారా? లేక ఆమెను కేవలం సాక్షి గా చూపించి దర్యాప్తు పరిధి నుంచి తప్పిస్తున్నారా?రూ.280 కోట్లకు పైగా లావాదేవీలు జరిగినట్లు చెబుతున్న ఖాతా.. రూ.90 కోట్లకు పైగా లావాదేవీలు జరిగినట్లు చెబుతున్న మరో ఖాతా.. అనేక ఖాతాల సేకరణలో కీలకంగా వ్యవహరించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఒక మహిళ.. అయినా అసలు నెట్‌వర్క్‌పై పూర్తి స్థాయి దర్యాప్తు ఎందుకు కనిపించడ ంలేదు?

## చైనా గ్యాంబ్లింగ్ నెట్‌వర్క్‌తో సంబంధాలున్నాయా?

ఈ కేసుకు చైనా ఆధారిత ఆన్‌లైన్ గ్యాంబ్లింగ్ నెట్‌వర్క్‌లతో సంబంధాలున్నాయనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.అంతేకాకుండా, కంబోడియాలో కార్యకలాపాలు నిర్వహించే ఒక గ్యాంబ్లింగ్ సంస్థలో సంబంధిత వ్యక్తులకు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వాటా ఉందనే పుకార్లు, అనుమానాలు కూడా ప్రచారంలో ఉన్నాయి.అయితే ఇవి కేవలం ఆరోపణలు లేదా ప్రచారంలో ఉన్న అనుమానాలే అయితే, వాటిని నిర్ధారించడానికి లేదా ఖండించడానికి దర్యాప్తు సంస్థలు సంబంధిత కంపెనీల యాజమాన్యం, షేర్‌హోల్డింగ్, మనీ ట్రయిల్, విదేశీ లావాదేవీలు, డిజిటల్ కమ్యూనికేషన్లను పరిశీలించాయా? బాధితుల ఖాతాలను సేకరించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న మహిళకు ఈ నెట్‌వర్క్‌లతో ఏమైనా సంబంధం ఉందా? ఆమె ఎవరితో కమ్యూనికేట్ చేసింది? ఖాతాల వివరాలు విదేశీ లేదా దేశీయ నెట్‌వర్క్‌లకు చేరాయా? అనే అంశాలపై డిజిటల్, ఆర్థిక దర్యాప్తు జరిగిందా?

## అసలు దర్యాప్తు అక్కడికి చేరిందా?

రాజకీయ సంబంధాలపై కూడా అనుమానాలు ?ఈ వ్యవహారంలో ఒక మాజీ ఆంధ్రప్రదేశ్ మంత్రి, తెలంగాణలోని అధికార పార్టీకి చెందిన ఒక కీలక రాజకీయ నాయకుడి పేర్లు కూడా గాసిప్, ప్రచారం, అనుమానాల రూపంలో వినిపిస్తున్నాయి.అయితే ఎటువంటి ఆధారాలు లేకుండా వ్యక్తులపై నేరారోపణలు చేయడం సముచితం కాదు. అందుకే ఈ అంశంలో అసలు ప్రశ్న రాజకీయ ఆరోపణలు కాదు.రాజకీయంగా ఎంత ప్రభావశీలులైనా, ఎంత పెద్ద వ్యక్తులైనా, వారి పేరు ఏదైనా వస్తే దర్యాప్తు సంస్థలు ఆధారాలను పరిశీలించడానికి సిద్ధంగా ఉన్నాయా?అదే సమయంలో ఆధారాలు లేకుండా ఎవరి ప్రతిష్ఠను దెబ్బతీయకుండా, వాస్తవాలను అధికారికంగా వెల్లడించాల్సి న బాధ్యత కూడా దర్యాప్తు సంస్థలపైనే ఉంటుంది.

## ఒకరి పేరే చెప్పాలి" అంటూ ఒత్తిడి చేశారా?

అరెస్టయిన కొందరు వ్యక్తులు చేస్తున్న మరో తీవ్రమై న ఆరోపణ ఏమిటంటే.?తమను తప్పుదారి పట్టించి క్రిప్టో ట్రేడింగ్ పేరుతో ఖాతాలు ఉపయోగించు కున్నా రని, ఇప్పుడు విచారణలో మాత్రం ఒక నిర్దిష్ట వ్యక్తి పేరును చెప్పాలని తమపై ఒత్తిడి చేస్తున్నారని వారు ఆరోపిస్తున్నట్లు తెలుస్తోంది.ఈ ఆరోపణలు నిజమైతే, ఇది అత్యంత తీవ్రమైన విషయం.ఎందుకంటే దర్యాప్తు అనేది ఒక నిర్దిష్ట వ్యక్తిని కేసులో ఇరికించడానికి కాకుం డా, వాస్తవ నేర శృంఖలిని వెలికితీయడానికి జరగాలి. అదే సమయంలో, ఖాతాల సేకరణలో కీలక పాత్ర పోషించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న మహిళను సాక్షి గా మాత్రమే చూపించి, ఆమెపై ఉన్న ఆరోపణలను పక్కన పెట్టడం కూడా దర్యాప్తు నిష్పాక్షి కతపై ప్రశ్నలు లేవనెత్తుతుంది.వివిఎం బంజార పీఎస్ లో నమోదైన కేసు సిట్ కి వెళ్లినా ప్రశ్నలు మాత్రం కొనసాగుతూనే ఉన్నాయివివిఎం బంజర పీఎస్ లోనమోదైన కేసు కు సంబంధించి సిట్ కి బదిలీ అయినప్పటికీ, అక్కడ కూడా కొందరు అధికారులు నిందితులు, సాక్షుల నుంచి తమకు కావాల్సి న విధంగా స్టేట్‌మెంట్లు ఇప్పిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## ఇవి నిజమా? లేక కేసులో ఇరుక్కున్న వ్యక్తులు తమను తాము రక్షి ంచుకునేందుకు చేస్తున్న ఆరోపణలా?

అదే సమయంలో, మహిళ పాత్రను సాక్షి గా మాత్రమే నమోదు చేయాలని లేదా ఆమెపై ఉన్న ఆరోపణలను దర్యాప్తు పరిధి నుంచి తొలగించాలని ఎవరైనా ప్రయత్నిస్తు న్నారా? ఆమెను అలా మినహాయించడం వల్ల అసలు మనీ ట్రయిల్ లేదా ఖాతాల సేకరణ నెట్‌వర్క్‌లోని కీలక లింకులు దాచబడుతున్నాయా?దీనికి సమాధానం చెప్పాల్సి ంది ఆరోపణలు చేస్తున్నవారు మాత్రమే కాదు!!సంబంధిత దర్యాప్తు సంస్థలు కూడా.

## పోలీసుల పాక్షి క వైఖరి ఎందుకు?

ఈ కేసులో ప్రధానంగా వినిపిస్తున్న ప్రశ్న ఒక్కటే:ఒక కేసులో నేరానికి ఉపయోగించబడిన ఖాతాలు మాత్రమే కనిపిస్తే, ఆ ఖాతాలను ఉపయోగించిన అసలు నెట్‌వర్క్‌ను ఎందుకు వెతకకూడదు?బాధితులు నిజంగానే నిందితులుగా మారారా?లేదా నిందితులుగా చూపిస్తున్న వారిలో కొందరు కేవలం మనీ మ్యూల్స్ గా ఉపయోగించబడిన వ్యక్తులా? ఖాతాలను సేకరించి, బాధితులను ఒప్పించి, వారి బ్యాంకింగ్ వివరాలను ఇతరులకు అందించి, లావాదేవీలను సమన్వయం చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న మహిళ పాత్రను ఎందుకు పూర్తిగా పరిశీలించకూడదు?

## ఆమెను సాక్షిగా మాత్రమే చూపించడం వెనుక కారణం ఏమిటి?

ప్రధాన నిందితులు చూపించిన దారినే పోలీసులు అనుసరిస్తున్నారా?రూ.280 కోట్లకు పైగా లావాదేవీలు జరిగినట్లు చెబుతున్న ఖాతా వెనుక అసలు కథ ఏమిటి?రూ.90 కోట్లకు పైగా లావాదేవీలు జరిగినట్లు చెబుతున్న మరో ఖాతా పాత్ర ఏమిటి?చైనాకంబోడియా గ్యాంబ్లింగ్ నెట్‌వర్క్‌లతో సంబంధాలున్నాయనే ఆరో పణల్లో వాస్తవం ఎం?కేసులోని కీలకమైన వ్యక్తులపై సమగ్ర దర్యాప్తు జరిగిందా?లేదా కొందరిని మాత్రమే లక్ష్యంగా చేసుకుని, మరికొందరి పాత్రను ఉద్దేశ పూర్వకంగా పక్కన పెట్టి కేసును ముగించాలనే ప్రయత్నం జరుగుతోందా?

## నిజం బయటకు రావాల్సిందే.!

ఈ కేసులో ఎవరు నేరస్థులు, ఎవరు బాధితులు అనేది కోర్టులు, ఆధారాలు, సమగ్ర దర్యాప్తే నిర్ణయించాలి.కానీ ప్రజల ముందున్న ప్రశ్నలను మాత్రం మూసివేయలేరు.వందల కోట్ల రూపాయల మనీ ట్రయిల్ ఉంటే దాని చివరి లబ్ధిదారు ఎవరు?భారీ లావాదేవీలున్న ఖాతాల అసలు యజమానులు, ఆపరేటర్లు ఎవరు?బాధితుల ఖాతాలను సేకరించి వినియోగించడంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న మహిళ అసలు పాత్ర ఏమిటి?ఆమెను సాక్షిగా మాత్రమే చూపించి, నిందితురాలిగా పరిశీలించకుండా పోలీసులు ఎందుకు వెనుకడుగు వేస్తున్నారు?ప్రధాన నిందితులు చూపించిన దారినే పోలీసులు అనుసరిస్తున్నారనే అనుమానాల్లో వాస్తవమెం?చైనా కంబోడియా గ్యాంబ్లింగ్ నెట్‌వర్క్‌తో సంబంధాలున్నాయనే ఆరోపణల్లో నిజమెం? బాధితులనే నిందితులుగా చూపిస్తున్నారనే ఆరోపణల్లో వాస్తవమెం?సిట్ దర్యాప్తులో స్టేట్‌మెంట్లపై ఒత్తిడి తెస్తున్నారనే ఆరోపణలు నిజమా?ఇవన్నీ తేలాలంటే ఎంపిక చేసిన వ్యక్తులపై మాత్రమే చర్యలు కాకుండా, మొత్తం మనీ ట్రయిల్‌ను చివరి వరకు వెంబడించే స్వతంత్ర, పారదర్శక దర్యాప్తు అవసరం. ఎవరైనా సరే!!రాజకీయ నాయకుడైనా, వ్యాపారవేత్తైనా, కుటుంబ సభ్యుడైనా, మధ్యవర్తైనా, ఖాతాలను సేకరించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తైనా,ఆధారాలు ఎవరిని చూపిస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి.ఎందుకంటే చివరికి ఈ కేసులో ప్రజలు తెలుసుకోవాలనుకునేది ఒక్కటే.? బాధితులే నిందితులా? లేక అసలు సూత్రధారులు ఇంకా తెర వెనుకే ఉన్నారా? ఖాతాల సేకరణలో కీలక పాత్ర పోషించిన మహిళను ఎందుకు పక్కన పెడుతున్నారు.? దర్యాప్తు సంస్థలు స్వతంత్రంగా వ్యవహరించి జిల్లాలోని సైబర్ క్రైమ్ కేసుల్లో అసలు నిందితులు ఎవరు.? అసలు లబ్ధిదారు ఎవరు..? అని తెల్చే దాకా వేచి చూడాల్సిందే.

---

**ఎద్దుల బండ్లతో అధిక బరువుల తరలింపుపై బీజేపీ ఫిర్యాదు**
**భద్రాచలం డీఎస్పీకి వినతిపత్రం అందజేత**

# మూగజీవాలపై క్రూరత్వాన్ని అరికట్టాలి

**భద్రాచలం, సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త)**

భద్రాచలం పరిసర ప్రాంతాల్లో ఎద్దులు, ఆవులతో ఇసుక బండ్లు లాగిస్తూ అధిక బరువులు మోయించడం, విశ్రాంతి లేకుండా పదేపదే తిప్పడం, అలసిపోయిన మూగజీవాలను కొట్టడం వంటి క్రూర చర్యలను అరికట్టాలని బీజేపీ భద్రాచలం బృందం కోరింది. ఈ మేరకు భద్రాచలం డీఎస్పీ, ఎస్‌డీపీఓ ఎం. అరుణ్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.గోదావరి ఇసుక ర్యాంపుల నుంచి భద్రాచలం పట్టణం వైపు ఎద్దుల బండ్ల ద్వారా ఇసుక తరలించే సమయంలో మూగజీవాలపై జరుగుతున్న క్రూరత్వంపై తక్షణమే విచారణ చేపట్టి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీజేపీ ప్రతినిధులు కోరారు.పశువులతో పని చేయించడం సంప్రదాయంలో భాగమే అయినప్పటికీ, వాటితో అధిక బరువులు మోయించడం, విశ్రాంతి




లేకుండా నడిపించడం, అలసిపోయిన సమయంలో కొట్టడం క్రూరత్వమేనని వారు పేర్కొన్నారు. మూగజీవాలపై జరుగుతున్న దోపిడీకి అడ్డుకట్ట వేసేందుకు సమగ్ర విచారణ జరిపి బాధ్యులను గుర్తించాలని డిమాండ్ చేశారు.భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామివారి పవిత్ర క్షేత్రమని, గోమాతను గౌరవించే భారతీయ సంస్కృతిలో మూగజీవాలపై క్రూరత్వానికి తావులేకుండా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా సంతోష్, బీజేపీ నాయకులు కుంజా ధర్మా, నిడదవోలు నాగబాబు, ముత్యాల చంద్రశేఖర్, గంగులకుర్తి రామాచారి తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి వేడుకలలో విద్యుత్ భద్రతే అత్యంత ప్రాధాన్యత.

## ఏన్కూరు మండల విద్యుత్ ఏఈ ఉమాకాంత్.

**ఏన్కూరు, సెప్టెంబర్ 07, ప్రభాత వార్త**

:గణేష్ మండపాలు..నిమజ్జన మార్గాలలో ప్రత్యేక తనిఖీలు..విద్యుత్ ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని మండల విద్యుత్తు ఏఈ ముడితే ఉమాకాంత్ స్పష్టం చేశారు.ఈనెల 14వ తేదీన వినాయక చవితి పండుగ సందర్భంగా..మండలంలో గణేష్ మండపాల ఏర్పాటు..విద్యుత్ అలంకరణలు..విగ్రహాల తరలిం పు..నిమజ్జనం సమయంలో ఎలాంటి విద్యుత్ ప్రమాదాలు చోటు చేసుకోకుండా ప్రజలు..భక్తులు..మండపాల ని ర్వాహకులు..విద్యుత్తు ఉద్యోగులు సమన్వయంతో పని చేయాలని ఆయన సూచించారు.పండుగ వేడుకలలో ఆ నందం ఎంత ముఖ్యమో..ప్రతి ఒక్కరి ప్రాణభద్రత..అంతకంటే ముఖ్యం.ఒక చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాంతకంగా మారే అవకాశం ఉన్నందున విద్యుత్ భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. నిమజ్జన మార్గాలలో విద్యుత్ సిబ్బందికి ప్రత్యేక సూచనలు.. విగ్రహాల ఎత్తు..ట్రక్కులు..ఎత్తును దృష్టిలో ఉంచుకొని నిమజ్జన మార్గాలను విద్యుత్ సిబ్బంది ముందుగానే క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని ఆయన అన్నారు.మార్గంలోని విద్యుత్ లైన్లు..స్తంభాలు..ట్రాన్స్ ఫార్మర్లు..ఇతర విద్యుత్ పరికరాలను తనిఖీ చేయాలి.ప్రమాదకరంగా లేదా తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్తు లైన్లను గుర్తించి అవసరమైన సాంకేతిక చర్యలు చేపట్టాలి.నిమజ్జన మార్గాలలో..మార్గాల పరిశీలన పూర్తి



చేసి..సంబంధిత అధికారుల ద్వారా ముందస్తుగా ధ్రువీకరించాలి.ఎత్తయిన విగ్రహాలు విద్యుత్తు లైన్లకు తగలకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రజలకు..మండపం విగ్రహాలకు పలు సూచనలు... విద్యుత్తు లైన్లకు దగ్గరగా గణేష్ విగ్రహాలు..ఇతర అలంకరణ సామాగ్రిని తీసుకు వెళ్లడం ప్రమాదకరమని..జాగ్రత్తగా..దూరంగా తీసుకువెళ్లాలని కోరుతున్నారు.

విద్యుత్ తీగను నేరుగా తాకకపోయినా..దగ్గరగా వెళ్లడం వలన వి ద్యుత్ ప్రసరణ / ఇండక్షన్ కారణంగా..ప్రమాదం సంభవించే అవకాశం ఉంది.కాబట్టి విద్యుత్తు లైన్లకు సురక్షిత దూ రం పాటించడం తప్పనిసరి.మండపాలు..నిమజ్జన మార్గాలు..ప్రధాన రహదారిలో ప్రజలు రాకపోకలు ఎక్కువగా ఉంటాయి.ఈ సమయములో ఎక్కడైనా తెగిపోయిన విద్యుత్తు తీగలు..లూజు లైన్లు..విద్యుత్ స్తంభాలు..ప్రమాద కర పరిస్థితులు కనిపిస్తే..ప్రజలు వాటిని తాకకూడదు.వెంటనే 1912 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం అందించాలని కోరుతున్నారు.

గణేష్ మండపాల నిర్వాహకులు విద్యుత్ అలంకరణలు ఏర్పాటు చేసినప్పుడు..తప్పనిసరిగా భద్ర త ప్రమాణాలు పాటించాలని తెలిపారు.విద్యుత్ కనెక్షన్ ను అధికారిక విద్యుత్ సిబ్బంది ద్వారానే పొందాలి.నా ణ్యమైన ఐ ఎస్ ఐ మార్క్ కలిగిన వైర్లు..పరికరాలను మాత్రమే ఉపయోగించాలి.సరియైన సామర్థ్యం కలిగిన ఎం.సీ.బీ./ రక్షణ పరికరాలను ఏర్పాటు చేసుకోవాలి.జాయింట్లు..దెబ్బతిన్న వైర్లు టేపుతో తాత్కాలికంగా చేసిన కనెక్ష న్లను ఉపయోగించరాదు. విద్యుత్ వైరింగ్ ను నీరు..తేమకు దూరంగా ఉండాలి. వర్షం పడినప్పుడు తడిసిన వైర్లు..స్విచ్ లు..విద్యుత్ పరికరాలను తాకరాదు.పిల్లలను విద్యుత్ స్తంభాలు..వైర్లు..విద్యుత్ పరికరాలకు దూరంగా ఉంచాలి.

మండపాల వద్ద మెటల్ నిర్మాణాలు..విద్యుత్ లైన్ లోకి దగ్గరగా ఉంచ కుండా జాగ్రత్త తీసుకోవాలి. కేబుల్ వైర్ల పై ప్రత్యేక దృష్టి : టీవీ..ఇంటర్నెట్ తదితర కేబుల్ వైర్లు..విద్యుత్ స్తంభాలపై చిందరవదరంగా లేదా తక్కువ ఎత్తులో.. వేలాడుతూ ఉండకుండా సంబంధిత కేబుల్ ఆపరేటర్లు..ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లతో సమన్వయం చేసుకొని అవసరమైన చ ర్యలు చేపట్టాలని అన్నారు.పండుగ రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలలో ఇలాంటి వైర్లను ప్రత్యేకంగా తనిఖీ చేసి ప్ర మాదకర పరిస్థితులను తొలగించాలని ఆయన సూచించారు.

విద్యుత్ భద్రత..ప్రతి ఒక్కరి బాధ్యత : విద్యుత్ భద్రత నియమాలు పాటిస్తూ టీజీ ఎన్పిడీసీఎల్ కు సహకరించి..వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధల తో..ఆనందంగా..ముఖ్యంగా ఎలాంటి విద్యుత్ ప్రమాదాలు లేకుండా సురక్షితంగా నిర్వహించుకోవాలని ప్రజలకు ఏఈ విజ్ఞప్తి చేశారు.

## స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాతా మధు సభ్యత్వం రద్దు చేయాలి

**కామేపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త :**

రాజ్యాంగ పదవిలో ఉన్న స్పీకర్‌ను అవమానించారని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు , కామేపల్లి సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల హనుమంతరావు, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి షేక్ పత్తే మహమ్మద్, జిల్లా నాయకులు తోటకూరి శివయ్య,ఆరెం రవి సోమవారం డిమాండ్ చేశారు.తెలంగాణ శాసనసభ స్పీకర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న శాసనసభ స్పీకర్‌ను కించపరిచేలా మాట్లాడటం మంచి పద్ధతి కాదు అన్నారు.స్పీకర్‌పై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం కేవలం ఒక వ్యక్తిని అవమానించడం కాదు.. రాజ్యాంగ వ్యవస్థను,శాసనసభ గౌరవాన్ని అవమానించడమే అన్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో స్పీకర్ పదవికి ఉన్న గౌరవాన్ని ప్రతి ఒక్కరూ కాపాడాల్సిన బాధ్యత ఉందని వారు పేర్కొన్నారు.స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాతా మధుపై తక్షణమే క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని, ఆయన ను వెంటనే సస్పెండ్ చేయడంతో పాటు సభ్యత్వాన్ని రద్దు చేసే దిశగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.తాతా మధు చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సమాధానం చెప్పాలని .తన పార్టీకి చెందిన ఎమ్మెల్సీ రాజ్యాంగ పదవిని అవమానించేలా మాట్లాడినా కేసీఆర్ ఎందుకు స్పందించడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు. శాసనసభ, స్పీకర్ పదవి పట్ల కనీస గౌరవం లేని విధంగా వ్యవహరించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని,ఇకనైనా బీఆర్ఎస్ నాయకులు బాధ్యతాయుతంగా వ్యవహరించి రాజ్యాంగ వ్యవస్థల గౌరవాన్ని కాపాడాలన్నారు.లేని యెడల తగిన బుద్ధి చెబుతామని అన్నారు.

# రాహుల్ గాంధీ పై ఎఫ్ఐఆర్‌ను వెంటనే రద్దు చేయాలి.

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ.

**ఖమ్మం టౌన్. సెప్టెంబర్ 7 (ప్రభాత వార్త)**

ప్రజల గొంతుకగా నిలిచిన రాహుల్ గాంధీ అణచివేయాలని చూస్తే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదు. ఏఐసీసీ అగ్రనేత,రాహుల్ గాంధీ ఉత్తరాఖండ్‌లో నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను తీవ్రంగా నిరసిస్తూ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, ఖమ్మం అర్బన్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాగాండ్ల దీపక్ చౌదరి ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి భవన్ నుంచి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు కాంగ్రెస్ శ్రేణులు భారీ ర్యాలీగా తరలివెళ్లి నిరసన



తెలిపారు. రాహుల్ గాంధీ పై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను మోదీ ప్రభుత్వం, బీజేపీ నాయకులు బేషరతుగా వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్, పువ్వాళ్ల దుర్గాప్రసాద్, బాలసాని లక్ష్మీనారాయణ, మాజీ ఎం ల్ సి ,కుమారి షాహెలా జావీద్, ఐ ఎన్ టి యు సి నగర అధ్యక్షులు నరేష్, మోహన్ నాయుడు నరాల, ఓ బి సి ఛైర్మెన్ బాణాల లక్ష్మణ్,ఖమ్మం అర్బన్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కోసూరి ప్రసాదు, షేక్. ముజీబ్, పాలకుర్తి నాగేశ్వర రావు , కోనేటి నారాయణ, ఫరీద్ ఖాద్రి , దీ. వెంకట్ రావు,గుడవర్తి శ్రీనివాస రావు, వలబోయిన వెంకటేశ్వర్లు, దేవర వెంకన్న, స్టాలిన్, బుర్లె లక్ష్మి నారాయణ, జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, తాజా మాజీ కార్పొరేటర్లు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ మరియు ఖమ్మం అర్బన్ జిల్లా కాంగ్రెస్ కమిటీల కార్యవర్గ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## విద్యార్థులకు దుస్తులు పంపిణీ



**కొణిజర్ల సెప్టెంబర్ 07 ప్రభాత వార్త;**

మండల పరిధిలోని తీగల బంజర ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు సోమవారం గ్రామ సర్పంచ్ నూనావత్ శ్రీను, పాఠశాల సిబ్బందితో కలిసి స్కూల్ యూనిఫామ్ ను పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఒకొక్క విద్యార్థికి రెండు జతల యూనిఫాంలను అందచేసింది. ఈ కార్య క్రమంలో ఉప సర్పంచ్ ముత్తనబోయిన లెనిన్ బాబు గ్రామ పంచాయతీ కార్యదర్శులు మూడు భద్రమ్మ ప్రధానోపాధ్యాయురాలు వెంకట నర్సమ్మ అంగన్ వాడీ టీచర్ వసంత, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీమంతం వేడుకలు



**కారేపల్లి, సెప్టెంబర్ 7 ప్రభాత వార్త**

కారేపల్లి బీసీ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో శ్రీమంత వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ టీచర్ రఘుపతి, ఉపాధ్యా యురాలు మాట్లాడుతూ. గర్భిణి స్త్రీనీ ఆశీర్వదించి,ఆరోగ్యకరమైన ప్రసవం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.సరైన సమయంలో బాలింతలకు అంగన్వాడి కేంద్రంలో లభ్యమయ్యే పౌష్టిక ఆహారం ద్వారానే పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యకరంగా ఉంటారని అన్నారు.సరైన సమయంలో బాలింతలకు క్రమం తప్పకుండా అందించే సమతుల్య ఆహారమే బిడ్డ ఎదుగుదలకు, మేధస్సుకు శ్రేయస్కరమన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ ఆయా శోభ,ఆశ కార్యకర్త కళ్యాణి, బాలింతలు పాల్గొన్నారు.

## రైతు నేస్తం కాన్ఫరెన్స్‌కు రండి కావాలి

**కామేపల్లి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:**

కామేపల్లి, పాత లింగాల రైతు వేదికలలో మంగళవారం ఉదయం 10 గంటల నుండి రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ను శాస్త్రవేత్తల ద్వారా ప్రత్యక్ష ప్రసారం రూపం లో నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి భూక్య తారా దేవి సోమవారం తెలిపారు. అత్యవసర పరిస్థితుల ప్రణాళిక, ప్రత్యామ్నాయ పంటలు, ఎరువులు, చీడపీడలు, తెగుళ్ల నివారణ,నిర్వహణ తదితర అంశాలపై రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వ సందేహాలను శాస్త్రవేత్తల ద్వారా నివృత్తి చేసుకో వచ్చునన్నారు. ఈ సదవకాశం ను రైతులు సద్వినియోగం చేసుకో వాలని కోరారు.ఈ మేరకు వ్యవసాయ శాఖ ద్వారా ప్రచారం కూడా నిర్వహించినట్లు తెలిపారు.

## కాంగ్రెస్ వెయ్యి రోజుల విఫల పాలనపై బిఆర్ఎస్ పోరు

**కల్లూరు, సెప్టెంబర్ 07, ప్రభాతవా ర**

కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల విఫల పాలనలో ఇచ్చిన దగా హామీలకు నిరసనగా మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య నాయకత్వంలో శాంతి నగర్ బి ఆర్ ఎస్ నాయకులు ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ బాకీ కార్డుల ను అందజేస్తూ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వంద రోజుల్లో అమలు చేస్తామని, వెయ్యి రోజులు గడిచినా అమలు చేయకపోవడం, ప్రజలను మోసం చేయడమే అవుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వ ద్వంద వైఖరికి 420 హామీల వైఫల్యమే నిదర్శనమని విమర్శించారు. ప్రజలు ఇప్పటికైనా కాంగ్రెస్, బి ఆర్ ఎస్ ప్రభుత్వాల మధ్య వ్యత్యాసాలను గ్రహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శాంతినగర్ బి ఆర్ ఎస్ నాయకులు ఖమ్మంపాటి పుల్లారావు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, కొరకొప్పు ప్రసాద్ , ఖమ్మంపాటి రమేష్, మాతిపోగు రాము, మోదుగు రమేష్, ఆదూరి కిరణ్, మాతిపోగు ముఖేష్, మాతిపోగు సతీష్, రమేష్, వెంకటేశ్వర్లు మరియు పలువురు మహిళలు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో కోతులు, కుక్కలు, పందుల సమస్యలపై ఫిర్యాదు

రుద్రంపూర్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:




ప్రజావాణి కార్యక్రమంలో గౌతమ్‌పూర్, ధన్‌బాద్ గ్రామ పంచాయతీలతో పాటు సంబంధిత పంచాయతీల పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఫిర్యాదు చేయడం జరిగింది. ముఖ్యంగా ఆయా గ్రామపంచాయతీల పరిధిలో కోతులు, వీధి కుక్కలు, పందుల బెడద తీవ్రంగా పెరిగిపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా గౌతమ్‌పూర్ మిలీనియం కాలనీతో పాటు పరిసర ప్రాంతాల్లో కోతుల బెడద రోజురోజుకూ ఎక్కువవుతోంది. ఇటీవల కాలంలో సుమారు 50 నుంచి 60 మంది ప్రజలను కోతులు కరవడం లేదా దాడి చేయడంతో, బాధితులు ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. చిన్నారులు, వృద్ధులు బయటకు వెళ్లేందుకు కూడా భయపడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గౌతమ్‌పూర్ మిలీనియం కాలనీకి చెందిన నూతికుర్తి నవీన్ కుమార్ ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు ఫిర్యాదు అందజేసి, సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరారు. కోతులు, వీధి కుక్కలు, పందులను నియంత్రించేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టి, ప్రజల భద్రతకు భరోసా కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## రఘురాంరెడ్డికి ఘనస్వాగతం పలికిన డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల

పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:



ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి, ఏఏఐ బృందంతో కొత్తగూడెం పర్యటనకు వచ్చిన సందర్భంగా డిసిఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు స్వాగతం పలికారు. సోమవారం సుజాతనగర్ మండలం లోని నాయకులగూడెం వద్ద జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న తో కలిసి కొత్వాల ఎంపీని శాలువాతో సత్కరించి, స్వాగతం పలికారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటుకై సుజాతనగర్ మండలం సీతంపేటలో పర్యటించిన ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) బృందం తో పాటు పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి.. పర్యటించగా కొత్వాల పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, ఫారెస్ట్, ఏఏఐ శాఖల అధికారులతో పాటు రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు కొండం వెంకన్న, బూసి శ్రీను, బొందిలి శేషగిరి తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్ కు వినతి

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:

టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి పిలుపుమేరకు ఎంపీ వద్దిరాజు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, బి ఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షుడు రేగ కాంతారావు సూచనల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ లక్ష్మి మ్రదేవిపల్లి మండలంలోని బిఆర్ఎస్ పార్టీ మాజీ, ప్రస్తుత ప్రజా ప్రతినిధులు, నాయకులు అందరూ కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందించడమైనది. తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ లో ఇచ్చిన హామీలను వెయ్యి రోజులు పూర్తి అయిన ఇప్పటివరకు ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని వెంటనే ఎలక్షన్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందించడమైనది. అలాగే లక్ష్మీ మ్రదేవి పల్లి మండలంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో గారికి ఎలక్షన్ లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని మండల నాయకులు బిఆర్ఎస్ నాయకులతో మాజీ తాజా ప్రజా ప్రతినిధులు కలిసి వినతి పత్రం అందించిన మాజీ ఎంపీపీ భూక్య సోనా , బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వరరావు. ఈ కార్యక్రమంలో గట్టుమల్ల గ్రామపంచాయతీ సర్పంచ్ కనకరాజు, బాలకిషన్, బి ఆర్ఎస్ మండల నాయకులు రవి, రామకోటి, గుగులోతు బద్రు, శివ, బాలు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## కేఎల్ఆర్ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ కు శిక్షా రత్న2026“ పురస్కారం

పాల్వంచ, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:



కేఎల్ఆర్ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ ఎ. నరసింహారావుకి అకడమిక్ ఎక్సలెన్స్ విభాగంలో ప్రతిష్ఠాత్మక ˇశిక్షా రత్న2026“ పురస్కారం లభించింది. విద్యారంగంలో ఆయన అందిస్తున్న సేవలు, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు చేస్తున్న కృషి, విద్యాసంస్థల అభివృద్ధిలో చూపుతున్న నాయకత్వాన్ని గుర్తిస్తూ ఈ పురస్కారాన్ని అందజేశారు. హరి విశ్వవిద్యాలయం, సూపర్ ఏఐ అకాడమీ, అదాబ్ హైదరాబాద్, సాక్షి ఎడ్యుకేషన్ మరియు స్టడీ9 మీడియా సంయుక్తంగా ఈ పురస్కార కార్యక్రమాన్ని నిర్వహించాయి. కార్యక్రమానికి తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ డా. వి. బాలకృష్ణ రెడ్డి, ఐసీఎఆర్ఏఐసీఆర్పీ డైరెక్టర్ డా. తారా సత్యవతి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ యాజమాన్యం, ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు ఎ. నరసింహారావు కి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ˇశిక్షా రత్న2026“ పురస్కారం ఆయన విద్యారంగ సేవలకు లభించిన గౌరవప్రదమైన గుర్తింపుగా నిలిచింది.

## సింగరేణి కార్పొరేట్ క్రికెట్ జట్టు కెప్టెన్‌గా సండా రాజేశ్వరరావు

### కొత్తగూడెం క్రీడాకారుడికి అరుదైన గౌరవం

కొత్తగూడెం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:



సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కార్పొరేట్ క్రికెట్ జట్టు కెప్టెన్‌గా కొత్తగూడెంకు చెందిన ప్రముఖ క్రికెటర్ సండా రాజేశ్వరరావు (రాజ్ రైడర్స్) ఎంపికయ్యారు. సింగరేణి యాజమాన్యం ఆయనను కార్పొరేట్ క్రికెట్ జట్టు సారథిగా నియమిస్తూ అధికారికంగా ప్రకటించింది. క్రికెట్‌పై మక్కువతో పాటు ఆటలో మంచి అనుభవం, క్రమశిక్షణ, జట్టును సమన్వయం చేసే నైపుణ్యం, నాయకత్వ లక్షణాలను పరిగణనలోకి తీసుకుని రాజేశ్వరరావుకు ఈ కీలక బాధ్యతలు అప్పగించినట్లు తెలుస్తోంది. జట్టులోని క్రీడాకారులను సమన్వయం చేస్తూ సమర్థవంతమైన నాయకత్వాన్ని అందించి సింగరేణి జట్టును విజయపథంలో నడిపిస్తారనే నమ్మకాన్ని యాజమాన్యం వ్యక్తం చేసింది. సింగరేణి కార్పొరేట్ జట్టు కెప్టెన్‌గా రాజేశ్వరరావు ఎంపిక కావడం పట్ల కొత్తగూడెం క్రీడా వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది. పలువురు సింగరేణి ఉద్యోగులు, క్రీడాకారులు, స్నేహితులు ఆయనకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ అవకాశం కొత్తగూడెం క్రీడా రంగానికి కూడా గర్వకారణమని పేర్కొన్నారు. కెప్టెన్‌గా తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సింగరేణి జట్టును మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని, పోటీల్లో అద్భుత ప్రదర్శనతో విజయాలు సాధించాలని క్రీడాభిమానులు ఆకాంక్షి స్తున్నారు.

## వనమా కాలనీలో 12 అడుగుల భారీ కొండచిలువ కలకలం

### వీధి దీపాల లేమి,భారీ వర్షంతో ఇళ్ల మధ్యకు వచ్చిన పాము

### భయాందోళనలో కాలనీవాసులు

పాల్వంచ, సెప్టెంబర్ 7,ప్రభాత వార్త:



పాల్వంచ పట్టణంలోని ఏడవ డివిజన్ వనమా కాలనీలో సోమవారం రాత్రి సుమారు 12 అడుగుల పొడవున్న భారీ కొండచిలువ ప్రత్యక్షమవడంతో కాలనీలో భయాందోళనలు నెలకొన్నాయి. భారీ వర్షం కురవడం,కాలనీలో తగినంత వీధి దీపాల వెలుతురు లేకపోవడంతో ఆ పాము ఇళ్ల మధ్యకు వచ్చినట్లు స్థానికులు తెలిపారు. పామును గమనించిన వెంటనే కాలనీవాసులు భయంతో ఇళ్ల నుంచి బయటకు రావడానికి సైతం వెనుకంజ వేశారు. సమాచారం అందుకున్న స్థానికులు అప్రమత్తమై పామును సురక్షి తంగా అక్కడి నుంచి తరలించేందుకు అటవీ శాఖ లేదా స్నేక్ క్యాచర్లకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. వనమా కాలనీలో వీధి దీపాల సమస్యను వెంటనే పరిష్కరించాలని, వర్షాకాలంలో అడవి ప్రాంతాల నుంచి విషసర్పాలు,కొండచిలువలు నివాస ప్రాంతాల్లోకి వచ్చే ప్రమాదం ఉన్నందున అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు. ప్రస్తుతం ఈ ఘటన స్థానికుల్లో తీవ్ర ఆందోళనకు కారణమైంది.

## కొత్తపల్లిలో మండల స్థాయి క్రీడా పోటీలు

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (సెప్టెంబర్ 7)

దుమ్ముగూడెం మండల స్థాయిలో పాఠశాలల విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు దుమ్ముగూడెం ఎంఈఓ సున్నం సమ్మయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు మండల పరిధిలోని కొత్తపల్లి ఆశ్రమ పాఠశాలలో ఈనెల 11వ తేదీ నుండి ఎస్ జి ఎఫ్ మండల స్థాయి క్రీడ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు క్రీడా పోటీల నిర్వహణపై మండ్నల లోని వివిధ ఆశ్రమ పాఠశాలకు చెందిన పిడీలు పీఈటీలతో ఆయన సమావేశం అయ్యారు



## కేఎల్ఆర్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్పర్సన్ కు శిక్షా రత్న2026“ పురస్కారం

పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:




విద్యారంగంలో విశేష సేవలు అందిస్తున్న కేఎల్ఆర్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్పర్సన్ కె. నాగమణి కి ప్రతిష్టాత్మకˇశిక్షా రత్న 2026“ పురస్కారం లభించింది. విద్యాసంస్థల అభివృద్ధి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం, ఆధునిక విద్యా విధానాలను ప్రోత్సహించడం వంటి సేవలను గుర్తిస్తూ ఈ పురస్కారాన్ని అందజేశారు. ఈ పురస్కార కార్యక్రమాన్ని హరి విశ్వవిద్యాలయం, సూపర్ ఏఐ అకాడమీ, అదాబ్ హైదరాబాద్, సాక్షి ఎడ్యుకేషన్ మరియు స్టడీ9 మీడియా సంయుక్తంగా నిర్వహించాయి. కార్యక్రమానికి తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ డా. వి. బాలకృష్ణ రెడ్డి , ఐసీఎఆర్ఏఐసీఆర్పీ డైరెక్టర్ డా. తారా సత్యవతి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. వారి సమక్షంలో ఆమె “శిక్షా రత్న2026“ పురస్కారాన్ని అందజేశారు.

# శిరీష హంతకులను కఠినంగా శిక్షించాలి

**కేసును నీరుగారిస్తే రాజధాని ముట్టడిస్తాం**

**ప్రభుత్వ కంటితుడుపు చర్యలు సరికాదు ఆసుపత్రి నిరక్ష్యంపై చర్యలేవి**

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త: నర్సు ఊకె శిరీష హంతకులను కఠినంగా శిక్షించాలని, కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తే రాజధానిని ముట్టడిస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా హెచ్చరించారు. ఊకె శిరీష హత్య ఘటనపై సోమవారం జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయం ఖిశేషగిరిభవన్‌ఖిలో రాజకీయ, సామాజిక, ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజాసేవలో ఉన్న గిరిజన యువతిపై ఇంతటి ఘాతుకానికి పాల్పడటం సభ్యసమాజం తలదించుకోవాల్సి న విషయమన్నారు. ఈ దారుణంపై రాష్ట్ర ప్రభుత్వం కేవలం కంటి తుడుపు చర్యలతో సరిపెట్టడం ఏమాత్రం సరికాదని మండిపడ్డారు. మేయర్ మూడ్ గణేష్ మాట్లాడుతూ బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. నిందితులకు కఠిన శిక్ష పడే వరకు ఉద్యమాన్ని



తీవ్రతరం చేస్తామని స్పష్టం చేశారు. మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య మాట్లాడుతూ.. గిరిజన బిడ్డ శిరీష హత్య సభ్యసమాజం తలదించుకోవాల్సి న ఘోరమని ఆవేదన వ్యక్తం చేశారు. కేసు విచారణకు ప్రత్యేకంగా ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి నిందితుడికి త్వరితగతిన శిక్ష పడేలా చూడాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కే బ్రహ్మాచారి మాట్లాడుతూ.. పని ప్రదేశాల్లో మహిళలకు రక్షణ కల్పించేలా సమగ్ర మార్గదర్శకాలు విడుదల చేయాలన్నారు. లైంగిక వేధింపుల నిరోధక చట్టాన్ని అమలు చేయడంతో పాటు బాధిత కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలని కోరారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు మంద హనుమంతు మాట్లాడుతూ.. శిరీష కుటుంబానికి జరిగిన అన్యాయంపై ప్రజాస్వామిక శక్తులన్నీ ఐక్యంగా అండగా ఉంటాయన్నారు. కేసు దర్యాప్తును వేగవంతం చేసి బాధిత కుటుంబంలో ఒకరికి వెంటనే ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ జిల్లా నాయకులు వీరన్న మాట్లాడుతూ.. అమాయక గిరిజన యువతిని పొట్టనబెట్టుకున్న నిందితులపై అధికారులు ఉక్కుపాదం మోపాలన్నారు. మహిళా రక్షణ చట్టాలను క్షేత్రస్థాయిలో అమలు చేస్తూ బాధిత కుటుంబానికి తగిన న్యాయం చేయాలని కోరారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హైదరాబాద్ నుంచి ఫోన్ ద్వారా మాట్లాడారు. నర్సు శిరీష హత్య తీవ్ర దిగ్భ్రాంతికరమని, బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం దక్కేలా బాధ్యత తీసుకుంటానని తెలిపారు. రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ఈ అంశాన్ని లేవనెత్తి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, బాధితులకు పరిహారంతో పాటు ప్రభుత్వ ఉద్యోగం అందేలా చూస్తామని స్పష్టం చేశారు. న్యూ డెమోక్రసీ నాయకులు గౌని నాగేశ్వరరావు, ఉక్లా, సామాజిక ప్రజాసంఘాల నాయకులు సలిగంటి శ్రీనివాస్, మున్నా లక్ష్మీకుమారి, ఎస్ కే ఫహీం, చంద్ర అరుణ, ఏం జ్యోతి, వాసం రామకృష్ణ, మద్దెల శివకుమార్, వర్క అజిత్, హరికృష్ణ, రాంబాబు, రమేష్, అసిఫ్ ఉద్దీన్, రత్నకుమారి, మేదిని లక్ష్మీ, బిక్షం, నాగకృష్ణ, తదితరులు మాట్లాడారు. సలిగంటి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాజకీయపక్షాలు, సంఘాల నాయకులు ఖయ్యూం, లక్ష్మీ, షాహిన్, కైసర్, విష్ణు, సాయి కుమార్, యాకుబ్ షావలి, జాటోత్ కృష్ణ, కల్లూరి కిషోర్, రవి ముసలం రామకృష్ణ, గోవిందు, అంకుష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు లేకున్నా... డాక్టర్ కావాలన్న పట్టుదలకు ఐటీడీఏ అండ

**పేద ఆదివాసీ విద్యార్థుల ఎంబీబీఎస్ చదువుకు రిలీఫ్ ఫండ్ నుంచి ఆర్థిక సహాయం**

**నక్క సంతోష్‌కు రూ.60 వేలు.. భూక్య వాసినికి రూ.50 వేలు**

భద్రాచలం, సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త): తల్లిదండ్రులు లేకపోయినా పట్టుదలతో చదివి నీట్‌లో మంచి మార్కులు సాధించి ఎంబీబీఎస్ సీట్లు పొందిన ఆదివాసీ విద్యార్థులకు ఐటీడీఏ అండగా నిలిచింది. ఆర్థిక ఇబ్బందులతో వైద్య విద్య కొనసాగించలేని పరిస్థితిలో ఉన్న ఇద్దరు విద్యార్థులకు ఐటీడీఏ రిలీఫ్ ఫండ్ నుంచి ఆర్థిక సహాయం అందించింది. ములకలపల్లి మండలం సీతాయిగూడెం గ్రామానికి చెందిన కోయ ఆదివాసీ విద్యార్థి ..నక్క సంతోష్.. తల్లిదండ్రులు లేకపోయినా కష్టపడి చదివి నీట్‌లో 424 మార్కులు సాధించి ఎంబీబీఎస్‌లో సీటు పొందాడు. అదేవిధంగా కోదాడ మండలం కొత్తగూడెం తండాకు చెందిన భూక్య వాసిని కడు పేదరికాన్ని అధిగమించి



చదువులో రాణిస్తూ నీట్‌లో 474 మార్కులు సాధించి ఎంబీబీఎస్ లో సీటు సంపాదించింది. సోమవారం ఐటీడీఏ పీఓ బి.రాహుల్ తన ఛాంబర్‌లో నక్క సంతోష్‌కు రూ.60 వేల చెక్కును, భూక్య వాసినికి రూ.50 వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ.. తల్లిదండ్రులు లేకపోయినా నక్క సంతోష్ పట్టుదలతో చదివి వైద్య విద్యలో సీటు సాధించడం అభినందనీయమన్నారు. అలాగే పేదరికాన్ని అధిగమించి భూక్య వాసిని ఎంబీబీఎస్‌లో సీటు పొందడం ఆదర్శనీయమన్నారు. నక్క సంతోష్ ఆర్థిక ఇబ్బందులతో ఎంబీబీఎస్ చదువు కొనసాగించలేకపోతున్న విషయాన్ని పత్రికా కథనాల ద్వారా తెలుసుకున్న వెంటనే స్పందించినట్లు రాహుల్ తెలిపారు. ఆదివాసీ సంఘాల ఐక్యవేదిక ప్రతినిధుల ద్వారా విద్యార్థి పరిస్థితిని తెలుసుకుని, వెంటనే ఐటీడీఏ రిలీఫ్ ఫండ్ నుంచి రూ.60 వేల ఆర్థిక సహాయం అందించినట్లు చెప్పారు. అదేవిధంగా కడు పేదరికంలోనూ చదువులో వెనుకడుగు వేయకుండా పట్టుదలతో ఎంబీబీఎస్ సీటు సాధించిన భూక్య వాసినికి కూడా వైద్య విద్య కోసం రూ.50 వేల ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. గిరిజన విద్యార్థులు ఉన్నత విద్యలో రాణించి డాక్టర్లుగా ఎదగాలన్న లక్ష్యంతో వారికి సాధ్యమైనంత సహకారం అందిస్తామని పేర్కొన్నారు. పీఓ స్పందించిన గంట వ్యవధిలోనే నక్క సంతోష్‌కు రూ.60 వేల చెక్కు అందించడం పట్ల ఆదివాసీ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. పేద గిరిజన విద్యార్థి వైద్య విద్యకు అండగా నిలిచిన ఐటీడీఏ పీఓ బి.రాహుల్‌ను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో భద్రాచలం కోయ కుల సంఘం పటేల్ తెల్లం రమణయ్య, ఆదివాసీ నాయకులు కుంజా ధర్మా, కుంజా సంతోష్, పూనెం వీరభద్రం, గుండు శరత్, పాయం రవివర్మ, ముర్ల రమేష్, పూనెం నాగేశ్వరరావు, కొండ్రు వీరస్వామి, కొండ్రు సుధారాణి, కణితి రాధ, మిడియం నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన నందు మెలోడీస్ కల్చరల్ ఈవెంట్

ఖమ్మం కల్చరల్ సెప్టెంబర్ 7, ప్రభాత వార్త: నందు మెలోడీస్ కల్చరల్ ఈవెంట్స్ పాటే నా ప్రాణం సీజన్ టు కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల నుండి అనేకమంది గాయని గాయకులు పాల్గొని సినిమా పాటలతో అలరించడం జరిగింది .ఖమ్మం జడ్పీ మీటింగ్ హాల్లో సోమవారం జరిగిఇంటర్నేషనల్ గోల్డ్ మెడల్ అవార్డు గ్రహీత నందు మెలోడీస్ ఆర్గనైజర్ మాట్లాడుతూ.. ఈ మధ్యకాలంలో కళాకారులకు భౌతికంగా దూరమైన స్వర సుధ అధ్యక్షులు ఇసనపల్లి నగేష్ ఆకస్మిక మరణాన్ని చింతిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. గాయని గాయకులు సినిమా పాటలతో ఉర్రూతలూగించారు ఈనాటి ప్రోగ్రాంలో సహకరించిన గాయని గాయకులందరికీ అభినందనలు తెలియజేస్తూ ఈనాటి ప్రోగ్రాంలో సీనియర్ నాయకులు ఉపాధ్యక్షులు కళ్యాణి లక్ష్మీనారాయణ చార్యులు స్వరూప మాలతి ,కుటుంబరావు ముత్యం యాంకర్ వెంకట్ లక్ష్మణ్ జనార్దన్ పుల్లారావు కాంగ్రెస్ సేన అధ్యక్షులు బీరెల్లి శృతి నాగ సాయిగాయని గాయకులు ,దొడ్డి కొమరయ్య సహనిర్మాత అబ్దుల్ రెహమాన్ సీనియర్ నాయకులు మునగాల వెంకటరత్నం, వందే భారత అవార్డు గ్రహీగోవింద గురవయ్య ప్రేక్షకులు పాల్గొన్నారు

# ప్రతి అర్హత కలిగిన పౌరుడి ఓటు హక్కును పరిరక్షించడమే ప్రధాన లక్ష్యం

ఖమ్మం కలెక్టరేట్ సెప్టెంబర్07: (ప్రభాతవార్త)

ప్రతి అర్హత కలిగిన పౌరుడి ఓటు హక్కును పరిరక్షించడమే ప్రధాన లక్ష్యమని జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ ఎ. దేవసేన తెలిపారు. ఖమ్మం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం ఎస్ఐఆర్ కార్యక్రమంపై జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ ఎ. దేవసేన, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ ఎ. దేవసేన మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి పౌరుడి ఓటు హక్కును పరిరక్షించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రాజ్యాంగ పరిరక్షణ ప్రతి అధికారికి అత్యున్నత ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి ఇప్పటివరకు ఎటువంటి ప్రధాన సమస్యలు గుర్తించలేదని తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రజలు, ఓటర్లు ఎదుర్కొంటున్న సమస్యలు, సందేహాలను రాజకీయ పార్టీల ప్రతినిధుల ద్వారా తెలుసుకోవడమే ఎన్నికల సంఘం ఉద్దేశ్యమని పేర్కొన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎప్పుడైనా తనను సంప్రదించి సమస్యలను తెలియజేయవచ్చని, చిన్న సమస్య అయినప్పటికీ ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హత లేని ఓటర్లను తొలగించడంతో పాటు, అర్హత కలిగిన ప్రతి పౌరుడికి ఓటు హక్కు ఉండేలా చూడటమే ఎస్ఐఆర్ ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన ధృవపత్రాల్లో అవసరమైన ధృవ పత్రాన్ని సమర్పించాల్సి ఉంటుందని, అధికారులు తమ స్థాయిలో ధృవ పత్రం సమర్పణ నుంచి మినహాయింపు ఇవ్వలేరని పేర్కొన్నారు. వివాహిత మహిళల విషయంలో పేర్ల మార్పులు, పేర్లలో అక్షర దోషాలు, ఇతర చిన్నపాటి క్లరికల్ తప్పిదాలను స్వీయ ప్రకటన ద్వారా సరిచేసుకునే అవకాశం ఉందని తెలిపారు. మిగిలిన అంశాల్లో ఎన్నికల సంఘం సూచించిన ధృవ పత్రాల్లో ఒకదాన్ని తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుందని వివరించారు. ఎస్ఐఆర్ నోటీసులు అందుకున్న ఓటర్లకు అవసరమైన ధృవ పత్రాలపై రాజకీయ పార్టీలు అవగాహన కల్పించి, విచారణకు హాజరయ్యే సమయానికి సంబంధిత పత్రాలను సిద్ధంగా ఉంచుకునేలా సహకరించాలని కోరారు. రాజకీయ అనుబంధంతో సంబంధం లేకుండా ప్రతి అర్హత కలిగిన ఓటరుకు ఓటు హక్కు కల్పించేందుకు ఎన్నికల సంఘం అందరితో సమన్వయంతో పనిచేస్తుందని తెలిపారు. జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో మొత్తం 12 లక్షల 43 వేల 781 మంది ఓటర్లు ఉన్నారని, ఇప్పటి వరకు ఒక లక్ష 75 వేల 858 మంది ఓటర్లకు నోటీసులు జెనరేట్ కాగా, ఒక లక్ష 36 వేల 787 నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 17 వేల 555 విచారణలు నిర్వహించామని తెలిపారు. ఎన్నికల సంఘం అనుమతించిన ధృవ పత్రాలపై ప్రతి ఓటరుకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అవసరమైన ధృవ పత్రాలు లేని ఓటర్లకు సంబంధిత ధృవ పత్రాలు పొందేందుకు అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారంలో వివరాలు ఉన్నప్పటికీ మ్యాపింగ్‌లో సమస్యలు ఉంటే విచారణ సమయంలో పరిశీలించి పరిష్కరిస్తామని పేర్కొన్నారు. పేర్లలో తప్పులు, ఇతర క్లరికల్ పొరపాట్లు, వివాహిత మహిళల విషయంలో పేర్ల మార్పులు వంటి అంశాలను బీఎల్ఓకు స్వీయ ప్రకటన సమర్పించడం ద్వారా సరిచేసుకునే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎక్కడైనా ఉద్దేశపూర్వకంగా అవకతవకలకు పాల్పడినట్లు గుర్తిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియకు అన్ని రాజకీయ పార్టీలు ఇప్పటివరకు సహకరిస్తున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల కోసం ఎస్ఐఆర్‌పై మరోసారి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎస్ఐఆర్ నోటీసులు అందుకున్న ప్రతి ఓటరు తప్పనిసరిగా విచారణకు హాజరు కావాలని, అవసరమైన ధృవ పత్రాలు లేని వారికి సంబంధిత ధృవ పత్రాలు పొందేందుకు వీలైనంత సహకారం అందిస్తామని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభం నుంచే జిల్లా కలెక్టర్ ప్రజలకు, రాజకీయ పార్టీలకు మంచి అవగాహన కల్పించారని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఎదురైన సమస్యలను పరిష్కరిస్తున్నారని పేర్కొన్నారు. ఓసీ వర్గానికి చెందిన కొంత మంది ఓటర్లు తమ ధృవ పత్రాలు సమర్పించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పెద్దగా సమస్యలు లేవని, పట్టణ ప్రాంతాల్లో మాత్రమే కొన్ని సమస్యలు ఉన్నాయని పేర్కొన్నారు. జన్మతేదీ ఆధారంగా తల్లిదండ్రుల ధృవ పత్రాలు సమర్పించాలని కోరుతున్న సందర్భాల్లో ఓటర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, కలెక్టరేట్ ఎలక్షన్ విభాగం పర్యవేక్షకులు రాజు, డీటీ అన్సారీ, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి బెల్లం వేణుగోపాల్, ఐఎన్ సి పార్టీ ప్రతినిధి అన్నెం గోపాల్ రావు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, సీపీఐ(ఎం) పార్టీ ప్రతినిధి ఆర్. ప్రకాష్, టిడిపి పార్టీ ప్రతినిధి సిహెచ్. రాజరాజేశ్వరి, బిజెపి పార్టీ ప్రతినిధి వి. రాజేష్, బీఆర్ఎస్ వి ప్రతినిధి ఎల్. సతీష్ బాబు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పువ్వాడ ఉదయ్ నగర్ సర్పంచ్, కార్యదర్శిలపై కలెక్టర్ కు ఫిర్యాదు

**ఇల్లు కూల్చిన ఘటనలో నిందితులపై చర్యలు తీసుకునేలా ఆదేశించాలని బాధిత మహిళల వినతి**



**రఘునాథపాలెం,ప్రభాతవార్త, సెప్టెంబర్ 7:**

మండల కేంద్రంలోని పువ్వాడ ఉదయ నగర్ గ్రామంలోఒంటరి మహిళ అయినా తనకు 2017వ సంవత్సరంలో ప్రభుత్వం తనకు 75 చదరపు గజముల స్థలాన్ని , పట్టా తో పాటు ఇంటి నెంబరు 1 85 ను మంజూరు చేయగా ఆనాటి నుండి తాను సదర్ ఇంటిలో ఇంటి పన్ను చెల్లిస్తూ కరెంటు మీటరు పంపు కనెక్షన్లు కూడా మంజూరు చేసుకొని ఈ మధ్యకాలంలో ఇందిరమ్మ ఇల్లును కూడా అనుమతులు తెచ్చుకొని ఇన్నాళ్లుగా రేకుల ఇంటిలో నివసించిన తనను కబ్జాదారు గా చిత్రీకరిస్తూ సోషల్ మీడియాలో తనపై కొందరు ఉద్దేశపూర్వకంగా అనుచిత వాక్యాలు చేస్తున్నారని ముఖ్యంగా పువ్వాడ ఉదయ్ నగర్ సర్పంచ్ సిద్దిక్, గ్రామ కార్యదర్శి మహేష్ లు తనపై కక్ష కట్టినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ భూక్య ఉపేంద్రబాయి అనే మహిళ సోమవారం గ్రీవెన్స్ సందర్భంగా ఖమ్మం జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసింది. తనకు ఏమాత్రం సంబంధంలేని 193 నెంబరు గల ప్లాటును తను ఆక్రమించి నట్లు సర్పంచ్ కార్యదర్శిలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్ స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎండిఓ కార్యాలయంలో సైతం ఫిర్యాదు చేసినట్లు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఇంతే కాకుండా తన వ్యక్తిత్వాన్ని తన పరువు ప్రతిష్టలకు భంగం కలిగిస్తూ తన భర్తగా బద్రు అనే వ్యక్తిని పేరు జోడించడం వల్ల తనకు మానసికంగా బాధ కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంతో పాటు ఎలాంటి విచారణ లేకుండా తనను కబ్జాదారు గా పేర్కొనడం పై సర్పంచ్ కార్యదర్శులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో భూక్య ఉపేంద్ర బాయి విజ్ఞప్తి చేసింది. గత ఆగస్టు మాసంలో 27వ తేదీ రాత్రి 11 సమయంలో పథకం ప్రకారం అన్యాయంగా అక్రమంగా తాను లేని సమయంలో తన ఇంటిని గ్రామ సర్పంచ్ సిద్దిక్ ప్రోత్సాహ ప్రోత్బలంతో కొందరు వ్యక్తులు తన ఇంటిని ధ్వంసం చేశారని ఫలితాలు రెండు లక్షల రూపాయల మేరకు తనకు నష్టం వాటిల్లిందని బాధిత మహిళ భూక్య నాగేంద్ర జిల్లా కలెక్టర్ కు సమర్పించిన వినతి పత్రంలో ఆరోపించారు. ఈ 193 నెంబర్ గల ప్లాటును 2019వ సంవత్సరంలోనే ఆర్సి ఫైల్ నెంబర్ విఆర్ఏఓ /152 / 2019 ఇచ్చి తనకు స్వాధీన పరిచినట్లు ఆనాటి నుండి తాను అక్కడ రేకులతో ఇల్లు నిర్మించుకొని ఆ ఇంటి పై ఇంటి నెంబరు ఓటర్ ఐడి కార్డు కరెంట్మీటర్ కూడా ఉందని తెలిపారు. ఇలా ప్లాట్లకు సంబంధించిన అనేక సర్వేల సందర్భంగా కూడా తాను ఇక్కడే నివసించినట్లు తెలిపారు. తన ఈ ప్లాటుకు ఉపేంద్ర బాయి అనే మహిళకు ఎటువంటి సంబంధం లేకుండా ఆమెను సోషల్ మీడియా ద్వారా వేధిస్తూ ఉన్న టువంటి వారిపై చర్యలు తీసుకోవాలని వారి కారణం గానే తనను టార్గెట్ చేశారని ఈ విషయంలో రఘునాథపాలెం సిఐ యాకూబ్ ఇస్మాయిల్ ఫిర్యాదు చేయాలని వారు ఆ సమయంలో అక్కడ లేరని చెప్పటం పది రోజులు దాటిన దీనిపై ఎఫ్ఐఆర్ చేయకపోవడం గురించి ప్రస్తావిస్తూ వీరందరి పాత్రపై ఇల్లు కూల్చిన ఘటనపై సమగ్ర విచారణ జరిపించి తనకు న్యాయం చేయాలని నిందితు లందరిపై ఎస్సీ ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని నష్టపరిహారం చెల్లించే విధంగా చూడాలని అదేవిధంగా వీరి నుండి తనకు రక్షణ కల్పించాలని ఆమె జిల్లా కలెక్టర్ కు సమర్పించిన వినతి పత్రంలో మనవి చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు గుంతెటి వీరభద్రం, దాసరి శ్రీను, లింగాల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

# మల్లెమడుగు విద్యార్థినీలకు కాంస్య పతకాలు

**పిడి కృష్ణయ్యకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు**

**ఖమ్మం అర్బన్, సెప్టెంబర్ 7(ప్రభాత వార్త )**



రాష్ట్రస్థాయి ఫుట్బాల్ లో మల్లెమడుగు విద్యార్థినీలకు కాంస్య పతకాలు సాధించారు. అదే విధంగా పిడి కృష్ణయ్యకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు.సెప్టెంబర్ 4 నుండి 6 వరకు నిజాంబాద్ లో జరిగిన జూనియర్స్ అండర్ 16 ఇయర్స్ బాలికల రాష్ట్రస్థాయి ఫుట్బాల్ ఛాంపియన్షిప్ పోటీల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా జట్టు లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్లెమడుగు విద్యార్థినిలు కె అనిత, టి నవ్య శ్రీ, ఏ వెన్నెల, ఎస్కే నసీమ, వి పల్లవి, కాంస్య పతకాలు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. సాంబమూర్తి, పిడి బియ్యని కృష్ణయ్య తెలియజేశారు. అదేవిధంగా సెప్టెంబర్ 6న ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును బియ్యని కృష్ణయ్య పిడి కి అందజేసినట్లు వారు తెలియజేశారు, కృష్ణయ్య పిడి క్రీడారంగంలో ఎందరో విద్యార్థులను జాతీయ రాష్ట్ర స్థాయిలలో విజయాలు సాధించుటలో కృషి చేస్తున్నందుకు గాను, జాతీయ స్థాయికి ఖోఖో లో చంద్రిక ఫుట్బాల్ లో యువ వర్షిని,రాష్ట్రస్థాయి ఫుట్బాల్లో రెండు బంగారు పథకాలు,11 కాంస్య పథకాలు,నాలుగు వెండి పథకాలు,సాధించినట్లు వారు తెలియజేశారు,రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు కె.అనిత,ఫుట్బాల్ లో రాష్ట్రస్థాయి సీఎం కప్ లో బంగారు పతకం, రాష్ట్రస్థాయి ఫుట్బాల్ సబ్ జూనియర్స్ లో ఒక వెండి పథకం, జూనియర్స్ లో రెండు కాంస్య పథకాలు, మరియు టీ నవ్య శ్రీ గత సంవత్సరం రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ ఫుట్బాల్ లో వెండి పతకం ఈ సంవత్సరంలో జూనియర్స్ ఫుట్బాల్ లో రాష్ట్రస్థాయిలో కాంస్య పథకం సాధించి పాఠశాలకు మంచి పేరు తెచ్చుతున్న విద్యార్థులను, పాఠశాల పిడి కృష్ణయ్యను, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబమూర్తి అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులు అలివేణి,గ్రామ పెద్దలు, మాజీ కార్పొరేటర్లు,పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు ప్రత్యేకంగా అభినందించారు.

# రాష్ట్రంలో కౌరవ పాలన సాగుతుంది

**-హామిల అమలులో కాంగ్రెస్ పార్టీ విఫలం**

**-జిల్లా కలెక్టర్‌కు వినతి అందజేసిన బీఆర్ఎస్ మాజీ ప్రతినిధులు**

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**



గత ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అనేక హామిలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక హామిలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని బీఆర్ఎస్ మాజీ మంత్రి సత్యవతిరాథోడ్, మాజీ ఎంపి మాలోతు కవిత,మాజీ ఎమ్మెల్యేలు బానోత్ శంకర్‌నాయక్, రెడ్యానాయక్‌లు ఆరోపించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో కలెక్టర్‌కు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు రుణమాఫి, రైతుభరోసా సకాలంలో అందలేదని, పంటలకు గిట్టుబాటు ధర, ధాన్యం కొనుగోళ్లలో తీవ్రం జాప్యం జరిగిందన్నారు. మహిళలకు రూ.2500హామిని అమలు చేయలేదన్నారు.ఆసరా పెన్షన్‌లను పెంచలేదని, నిరుద్యోగులకు ఇస్తామన్న నిరుద్యోగభృతి ఇవ్వలేదని, విద్యార్థుల పీజు రియంబర్స్‌మెంట్,స్కాలర్‌షిప్‌లు పెండింగ్‌లో ఉన్నాయని, పేదలకు ఇందిరమ్మ ఇళ్ల స్థలాల విషయంలో జాప్యం తదితర అనేక హామిలను విస్మరించారని మండిపడ్డారు. అదేవిధంగా అసెంబ్లీకి వెళ్తున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను అడ్డుకోవడం నీచమైన చర్య అని, రాష్ట్రంలో కౌరవ పాలన సాగుతుందని ఎద్దేవా చేశారు. ఇప్పుడు 40మంది ఎమ్మెల్యేను అడ్డుకుంటే రాష్ట్రంలోని నాలుగు కోట్ల మంది ప్రజలే కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు ఎమ్మెల్యే కోరం కనకయ్య జన్మదినం సందర్బంగా అన్నదానం

**బయ్యారం,ప్రభాతవార్త,సెప్టెంబర్7:**

ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య జన్మదిన వేడుకల సందర్భంగా కొత్తపేట సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించను న్నట్లు తెలిపారు. ఈ అన్నదాన కార్య క్రమాని కి అభిమానులు,నాయకులు,పార్టీ శ్రేణులు అధికసంఖ్యలో పాల్గొని ఈ అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ మండల ప్రజలను కోరారు.

# వెయ్యి రోజుల పాలన.. ప్రజలకు ఒరిగిందేమిటి?

**-హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం**

**-బీఆర్ఎస్ నాయకుల విమర్శ**

**మరిపెడ,సెప్టెంబర్7,ప్రభాతవార్త:**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయినప్పటికీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు.సోమవారం ఎంపిడివో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామిలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సంబందిత వినతిపత్రాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనులు, రైతులు, విద్య, వైద్యం తదితర అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.మరిపెడ మండలంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని, గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, డ్రైనేజీలు, తాగునీరు వంటి మోలిక సదుపాయాలను మెరుగుపరచాలని కోరారు. ప్రజా సమస్యలపై ప్రతిపక్షాలు, ప్రజలు ప్రశ్నించే హక్కును ప్రభుత్వం గౌరవించాలని, రాజకీయ కక్ష సాధింపు చర్యలకు స్వస్తి పలకాలని డిమాండ్ చేశారు.ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి, అభివృద్ధి, సంక్షేమంపై ప్రభుత్వం దృష్టి సారించాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు మండల బిఆర్ఎస్ నాయకులు,ప్రజా ప్రతినిధులు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల జ్ఞాపకార్థం గ్రామపంచాయతీ భవనానికి భూమి దానం

**మరిపెడ,సెప్టెంబర్7,ప్రభాతవార్త:**

మండలంలోని కోటియా తండా గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి సర్పంచ్ తేజావత్ బాలాజీ నాయక్ కుటుంబం భూమిని దానం చేసింది. సర్పంచ్ బాలాజీ నాయక్ తల్లి తేజావత్ పోరీ(మాజీ సర్పంచ్),తండ్రి జింత్ర నాయక్ జ్ఞాపకార్థం గ్రామపంచాయతీ భవన నిర్మాణం కోసం విలువైన భూమిని గ్రామపంచాయతీకి దాతగా అందించారు. దాతగా ఇచ్చిన స్థలంలో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి సర్పంచ్ తేజావత్ బాలాజీ నాయక్ ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ అభివృద్ధికి తమ కుటుంబం తరఫున భూమిని అందించడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్. ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్.**

**ఖమ్మం కలెక్టరేట్ సెప్టెంబర్ 07: (ప్రభాతవార్త)**

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లో లేకుండా వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.మధిర మండలం నిధానపురం గ్రామానికి చెందిన ఏ. నాగిరెడ్డి తమ పిల్లలకు షుగర్, కిడ్ని వ్యాధి సమస్యలు ఉన్నాయని, దీనికి అవసరమైన మందులు సమీప ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉండేలా చూడాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం, కూసుమంచి మండలానికి చెందిన రైతులు తమకు ఆన్ లైన్ విధానం రద్దు చేసి ఎరువులు సరఫరా చేయాలని, భక్త రామదాసు ఎత్తిపోతల పథకం ద్వారా చెరువులు నింపాలని, మార్క్ ఫెడ్ ద్వారా పెసర పంట కొనుగోలు నిమిత్తం కోనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, వ్యవసాయ శాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పి సిఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

